Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 74 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శనివారం 15-3-2025 పేజీలు : 12 వెల : 2/-



**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.


## రాజాసింగ్ వ్యాఖ్యలతో రేవంత్ రెడ్డి దొరికిపోయారు.. కేటీఆర్



తెలంగాణ బీజేపీ నేతలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రహస్యంగా సమావేశం కావడం సిగ్గుపడాల్సిన విషయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీలో బీజేపీ కోవర్టులు ఉన్నారని రంకెలు వేసే రాహుల్ గాంధీకి, బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలతో దొరికిపోయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకునే ధైర్యం ఉందా? అని ప్రశ్నించారు.తెలంగాణ బీజేపీకి చెందిన కొందరు నాయకులు రేవంత్ రెడ్డితో రహస్యంగా భేటీ అవుతున్నారని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన ఆరోపణలు చేసినట్టు వచ్చిన పత్రికా కథనాన్ని తన 'ఎక్స్' వేదికగా పంచుకున్న కేటీఆర్ విమర్శలు గుప్పించారు."బీజేపీ నేతలతో కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రహస్య సమావేశాలా.. సిగ్గు.. సిగ్గు..!" అని మండిపడ్డారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి అధికారిక సమావేశాలు నిర్వహించాలి కానీ ఈ చీకటి సమావేశాలు పెట్టడమేమిటని ప్రశ్నించారు. ఇలాంటి దిక్కుమాలిన చిల్లర రాజకీయాలు తెలంగాణ నేలపై ఇంత వరకు ఎప్పుడూ చూడలేదని పేర్కొన్నారు.ఒకవైపు బయటకు బీజేపీ నేతలతో కుస్తీపడుతున్నట్లు పోజులు కొట్టి,

మిగతా 2లో

## హార్ట్ ఎటాక్ రాకుండా టీకా.. చైనా శాస్త్రవేత్తల

2లో



2

# పగలు ఉక్కపోత.. రాత్రి చలి పంజా





**కొన్ని రోజులుగా విభిన్న వాతావరణం బయటికి వెళ్లాలంటేనే జంకుతున్న జనం.. నిర్మానుష్యంగా మారుతున్న రోడ్లు ఎండలతో ఉక్కిరిబిక్కిరి.. ఉష్ణోగ్రతలపై అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యనిపుణులు**

హైదరాబాద్ : ఎండాకాలం ఆరంభంలోనే ఎండలు భగ్గుమంటున్నాయి. ఉదయం 9 గంటలకే భానుడు సెగలు కక్కుతున్నాడు. బయటికి రావాలంటేనే జనం జంకుతున్నారు. మార్చిలోనే ఎండలు ఇలా ఉంటే మున్ముందు ఎలా ఉంటాయోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. రెండు, మూడు రోజులుగా 35 డిగ్రీలకుపైగానే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండలకు వడదెబ్బ బారినపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు పేర్కొంటున్నారు. బయటికి వెళ్లాల్సి వస్తే గొడుగు వెంట తీసుకెళ్లాలని, ఓఆర్ఎస్, కొబ్బరి బొండం, నిమ్మకాయ రసం, లస్సీ, పండ్ల రసాలు వంటి శీతలపానీయాలను తీసుకోవాలని సూచిస్తున్నారు.ఎండలు ముదురుతున్నాయి. రోజురోజుకూ పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి గత రెండు మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు 35 డిగ్రీలకు పైగా నమోదవుతున్నాయి. ఉదయం తొమ్మిది గంటలు దాటిందంటే భానుడు భగభగ మండుతుండటంతో రోడ్లన్నీ వెలవెలబోతున్నాయి. ఇప్పటికే ప్రజలు శీతల పానీయాలను ఆశ్రయిస్తుండగా ..అటు ఉక్కపోత నుం చి ఉపశమనం పొందేందుకు కూలర్లు, ఏసీలను వినియోగిస్తున్నారు. ప్రస్తుతం పగటి ఉష్ణోగ్రతలు 30-35 డిగ్రీల వరకు నమోదు కాగా, రాత్రి ఉష్ణోగ్రతలు 30 డిగ్రీలకు పైగా ఉంటున్నాయి.



## మెగాస్టార్‌కు మరో అరుదైన గౌరవం

గ్ర కథానాయకుడు మెగాస్టార్ డా. చిరంజీవి కొణిదలకి హౌస్ ఆఫ్ కామన్స్ %-% యు.కె పార్లమెంట్‌లో గౌరవ సత్కారం జరగనున్నది. నాలుగున్నర దశాబ్దాలుగా సినిమాల ద్వారా కళారంగానికి, సమాజానికి చేసిన సేవలకుగానూ, యుకె కి చెందిన అధికార లేబర్ పార్టీ పార్లమెంట్ సభ్యుడు నవేందు మిశ్రా చిరంజీవి ని మార్చి 19న సన్మానించనున్నారు. సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్‌మన్ సహా ఇతర పార్లమెంట్ సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. అదే వేదికపై బ్రిడ్జ్ ఇండియా సంస్థ సినిమా, ప్రజాసేవ.. దాతృత్వానికి చిరంజీవి చేసిన కృషిని గుర్తించి కల్చరల్ లీడర్‌షిప్ ద్వారా ప్రజాసేవలో ఎక్సలెన్స్ కోసం 'జీవిత సాఫల్య పురస్కారం' ప్రదానం చేయనున్నారు.ఇది ఆయన కీర్తి కిరీటంలో మరో కలికితురాయిగా నిలుస్తుంది. యు.కెకు చెందిన పార్లమెంట్ సభ్యులు, బ్రిడ్జ్ ఇండియా వంటి ప్రఖ్యాత సంస్థ అంతర్జాతీయ వేదికపై చిరంజీవిని సన్మానించటం, ఆయనకు లైఫ్‌టైమ్ ఆచీవ్‌మెంట్ అవార్డ్ ఇవ్వటం అనేది ప్రత్యేకమైన సందర్భం. 2024లో భారత ప్రభుత్వం నుంచి రెండో అత్యున్నత పౌర పురస్కారం పద్మ విభూషణ్‌ను చిరంజీవి అందుకున్నారు. అలాగే గత ఏడాది అత్యంత సమర్ధవంతమైన నటుడు, డ్యాన్సర్‌గా గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌తో సత్కరించబడ్డారు. ఎ.ఎన్.ఆర్ శత జయంతి సందర్భంగా, అక్కినేని ఇంటర్నేషనల్ ఫౌండేషన్ 2024లో చిరంజీవికి ప్రతిష్టాత్మక ఎ.ఎన్.ఆర్ జాతీయ అవార్డును ప్రదానం చేసింది.

## బిఆర్ఎస్‌కు అప్పుడు ప్రజాస్వామ్యం గుర్తుకురాలేదా:మంత్రి పొన్నం ప్రభాకర్



బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు శాసనమండలి చైర్మన్‌పై కాగితాలు పడేశారని తమ పార్టీకి చెందిన సభ్యులను సస్పెండ్ చేస్తే అప్పుడు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా అని బిఆర్ఎస్ నేతలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం వేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చట్ట సభల్లో ప్రజాస్వామ్యానికి నాయకుడు ముఖ్యమంత్రి అయితే, సభకు అధిపతి స్పీకర్ అని ఆయన పేర్కొన్నారు. అలాంటి అత్యున్నత పదవిలో ఉన్న స్పీకర్‌ను 'సభ మీ ఒక్కడిదే కాదు' అని ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి కామెంట్ చేయడం సభా హక్కును ఉల్లంఘించడమేనని ఆయన అన్నారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మాట్లాడింది తప్పని బిఆర్ఎస్ అధినాయకత్వం చెప్పకపోవడందురదృష్టకరమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాలరాసిన వాళ్లే జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ అప్రజాస్వామికం అంటూ అసెంబ్లీ అవరణలో నిరసనకు దిగడం హాస్యాస్పదమని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడే విషయంలో బిఆర్ఎస్ పార్టీకి కనీస జ్ఞానం రావాలని ఆయన సూచించారు. సభలో ఎలా ఉండాలో సభా వేదికపై ఎలా ప్రవర్తించాలో తెలిసి కూడా అలా చేస్తున్నారంటే వారిలో ఏదో దుర్బుద్ధి ఉందన్నది స్పష్టంగా అర్ధ మవుతోందన్న విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. ఉభయ సభలకు కొన్ని సంప్రదాయాలు, పద్ధతులు ఉంటాయని మంత్రి పొన్నం తెలిపారు. స్పీకర్ ఓ దళిత బిడ్డ కాబట్టే ఆయనపై ఇష్టానుసారంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్నారని మంత్రి పొన్నం ధ్వజమెత్తారు.




# పగలు ఉక్కపోత.. రాత్రి చలి పంజా

మొన్నటి వరకు చలితో సతమతమైన ప్రజలు ప్రస్తుతం ఎండలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. భానుడు మార్చి నెలలోనే భగ్గుమంటున్నాడు. దీంతో ఉష్ణోగ్రత లు క్రమంగా పెరుగుతున్నాయి. వారం రోజుల క్రితం తీవ్ర చలిగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా వేడెక్కడం తో ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. మధ్యాహ్నం పూట భానుడు తన ప్రతాపాన్ని చూపుతుండటంతో ప్రజలు బయటికి వెళ్లేందుకు జంకుతున్నారు. ఉదయం, రాత్రి వేళల్లో చలిప్రభావం ఉన్నప్పటికీ మధ్యాహ్నం సమయంలో ఎండ తీవ్రత పెరుగుతున్నది. రోడ్లు నిర్మాను ష్యంగా మారుతున్నాయి. పెండ్లిళ్ల సీజన్ కావడంతో ప్రజలు తలకు టవల్, టోపీలు, గొడుగులు ధరించి కనపడుతున్నారు. పనుల నిమిత్తం బయటికి వెళ్లాల్సి వస్తే ఉద యం, సాయంత్రం వేళలను ఎంచుకుంటున్నారు. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరిగి ఎండలు మండుతుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పుడే ఈ స్థాయిలో ఉంటే రానున్న ఏప్రిల్, మే నెలల్లో ఎం డల తీవ్రత ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా వ్యవసాయ పనులకు వెళ్లే రైతు లు, కూలీలు ఎండల కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు వేసవి తాపం నుంచి ఉపశమనం పొందేందుకు కొబ్బరి బొండాలు, నిమ్మకాయ పానీయాలు, లస్సీ, పండ్ల రసాలు తాగుతున్నారు.

**ఏప్రిల్, మే నెలల్లో..**

ఈ ఏడాది ఏప్రిల్, మే నెలలతోపాటు రోహిణి కార్తెలో ఎండలు ఎక్కువగా ఉండే అవకాశం కనిపిస్తున్నది. రాత్రి పూట చలి, మధ్యాహ్నం వేడిగా ఉంటుంది. ప్రతిరోజూ భిన్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో వైరల్ జ్వరాలు పెరిగాయి. జ్వరం, దగ్గు, ఒంటి నొప్పులు, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలతో చాలామంది ఇబ్బంది పడుతున్నారు. దినసరి కూలీలు ఉదయం సమయంలోనే పనులను పూర్తి చేసుకుని మధ్యాహ్నంలోగా ఇంటికి చేరుకోవాలని వైద్య నిపుణు లు సూచిస్తున్నారు. మధ్యాహ్నం సమయంలో బయటికి వెళ్లాల్సిన వారు తప్పకుండా గొడుగులు వెంటతీసుకెళ్లాలని చెబుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు చాలా జాగ్రత్తగా ఉండాలని.. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మె ట్ ధరించాలని సూచిస్తున్నారు. వడగాడ్పులు వీచే అవకాశం ఉన్న నేపథ్యంలో మధ్యాహ్నం బయటికి వెళ్లకపోవడమే ఉత్తమమని పేర్కొంటున్నారు. ఎండల తీవ్రత పెరుగుతున్నది. ప్రజలు మం డుటెండల్లో బయట తిరగొద్దు. వేడి గాలులతో వడదెబ్బ బారిన పడే ప్రమాదం ఉంది. పనులుంటే ఉదయం, సాయంత్రం సమయాల్లో పూర్తి చేసుకోవాలి. పగటి ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతుం డటంతో చిన్న పిల్లలు, వృద్ధులు తగిన జాగ్రత్తలు పాటించాలి. బయటకెళ్లే సమయంలో గొడు గును వెంట తీసుకెళ్లాలి.

**– డాక్టర్ దామోదర్, ఉప వైద్యాధికారి రంగారెడ్డి జిల్లా**

సమ్మర్ అప్పుడే హీటెక్కిస్తోంది. వేడి గాలులు ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ఎండ వేడిమికి జనాలు అల్లాడుతున్నారు. ఉదయం 10 దాటితే చాలు ఉక్కపోత చికాకు తెప్పిస్తోంది. వేసవికాలంలో ప్రారంభంలోనే ఎలా ఉంటే.. మునుముందు ఎలా ఉంటు-ందోనని జనం భయాందోళన చెందుతున్నారు. ఎండలు దంచికొడుతుండట ంతో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ముఖ్యంగా వేసవిలో మంచినీరే దివ్య ఔషధమని చెబుతున్నారు. ఎండ వేడిమితో శరీరం నుంచి చెమట రూపంలో నీరు ఎక్కువగా బయటకు వెళ్లిపోతుంది. కాబట్టి వడదెబ్బ తగలకుండా, ఎండల నుంచి ఉపశమనం కోసం కొన్ని చిట్కాలు పాటిస్తే సరిపోతుంది. వేసవికాలం మొదటి నుంచే భానుడు భగభగ మండుతున్నాడు. రోజురోజుకి టెంపరేచర్ పెరిగిపోతోంది. ఇప్పటికే పగటి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతూ వస్తున్నాయి. పిల్లలు, వృద్ధులు ఎండ వేడిమిని తట్టు-కోలేకపోతున్నారు. అయితే సమ్మర్ హీట్ ను బ్లాస్ట్ చేసి ఉపశమనం పొందాలంటే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. లేదంటే తలనొప్పి, ఒళ్లు మంట, డీ హైడ్రేషన్ లాంటి సమస్యలు వస్తాయని హెచ్చరిస్తున్నారు.ఎండ వేడిమి నుంచి రక్షణ పొందాలంటే.. ప్రధానంగా ఇంటి వాతావరణం చల్లగా ఉండేటట్లు చూసుకోవాలి. రోజుకు కనీసం నాలుగు లీటర్ల వాటర్ తాగటం మంచిది. టైట్ దుస్తులు ధరించకుండా.. వదులుగా ఉండే వస్త్రాలు ఎంచుకోవడం బెటర్. ఇక తగినంత ఉప్పు, నీరు, పోషక విలువలు ఉండేలా ఆహారం తీసుకోవాలి. ముఖ్యంగా ఎండాకాలంలో చాలామంది డీహైడ్రేషన్ కు గురవుతుంటారు. దాని నుంచి బయటపడాలంటే.. మంచినీళ్లు ఎక్కువగా తీసుకోవాలి. నిమ్మరసం, మజ్జిగ తాగడం బెటర్. అలాగే పండ్ల జ్యూస్, కొబ్బరి నీళ్లు తాగడం కూడా మంచిదే. ఎండలో బయటకు వెళ్లాల్సి వస్తే.. కచ్చితంగా మొఖానికి, తలకు గుడ్డ కట్టు-కోవడం మరచిపోవద్దు. అలాగే గొడుగు తీసుకెళ్లడం, కళ్లకు చలువనిచ్చే స్పెక్ట్స్ పెట్టు-కోవడం ఉత్తమం.సమ్మర్ లో వడదెబ్బ చాలా డేంజరస్. వేసవికాలంలో శరీర ఉష్ణోగ్రత గణనీయంగా పెరగడం వల్ల వడదెబ్బ తగిలే అవకాశం ఉంది. చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకుంటే వడదెబ్బ తగలకుండా తప్పించుకోవచ్చు. బయటకు వెళ్లేటప్పుడు కచ్చితంగా వెంట వాటర్ బాటిల్ ఉండేలా చూసుకోండి. క్రమం తప్పకుండా వాటర్ తాగుతూ ఉండండి. వేసవికాలంలో ఆల్కహాల్, సిగరెట్, కెఫీన్ వంటి వాటికి దూరంగా ఉంటే బెటర్. ఎందుకంటే వాటివల్ల శరీర ఉష్ణోగ్రతలు పెరిగే ఛాన్సుంది. ఎండలో ఎక్కువగా తిరుగుతుంటే సూర్యరశ్మి తగిలి వడదెబ్బ తాకే ఛాన్సుంది. దాంతో వాంతులు, అలసట, తలనొప్పి, కళ్లు తిరగడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. వెంటనే డాక్టర్లను సంప్రదించడం ఉత్తమం. గుండె సంబంధిత, ఊపిరితిత్తుల వ్యాధులు, మూత్రపిండ సమస్యలతో బాధపడుతున్నవారు ఎక్కువగా ఎండలో తిరగకపోవడమే బెటర్.

**పిల్లలు, వృద్ధుల పట్ల జాగ్రత్త**

ఎండకాలం ఎవరైనా సరే జాగ్రత్తగా ఉండాల్సిందే. ఇక చిన్నపిల్లల విషయంలో మరికొంత కేర్ తీసుకుంటే మంచిది. అప్పుడే పుట్టిన పిల్లలు, పాలు తాగే వయసున్న పిల్లలకు కచ్చితంగా క్రమం తప్పకుండా తల్లి పాలు ఇవ్వడం బెటర్. వాతావారణంలో ఉష్ణోగ్రతలు పెరిగితే పిల్లల బాడీ టెంపరేచర్ కూడా పెరుగుతుంటు-ంది. అయితే దాన్ని కంట్రోల్ చేయడం పిల్లల మెదడులో చాలా బలహీనంగా ఉంటుంది.

అందుకే పిల్లలకు వడదెబ్బ తగిలే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తుంటాయి. ఎండలో ఆడుకోవడం ద్వారా చెమట రూపంలో నీరు బయటకు వెళ్లిపోతుంది. దాంతో శరీరానికి కావాల్సిన లవణాలు కోల్పోయి నీరసానికి గురవుతారు. అందుకే వారికి సాధ్యమైనంత నీళ్లు తాగించడం ఉత్తమం. వాళ్లు ఆటలో పడటంతో నీళ్లపై పెద్దగా ధ్యాస ఉండదు. కానీ, పెద్దవాళ్లే వారిని కనిపెడుతూ మధ్యమధ్యలో నీళ్లు తాగిస్తే మంచిది.

ముఖ్యంగా ఆరేళ్ల లోపు పిల్లల్ని జాగ్రత్తగా చూసుకోండి. వారికి బాడీ -టె-ంపరేచర్ బాగా పెరిగితే ఫిట్స్ వచ్చే ఛాన్స్ ఎక్కువగా ఉంటు-ంది. వృద్ధుల విషయంలో కూడా చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటు-ంది. ఎండ వేడికి వాళ్లు తొందరగా అలసిపోతారు. కొన్ని సందర్భాల్లో వేడి తట్టు-కోలేక ప్రాణాలు కోల్పోతుంటారు. వైద్యులను సంప్రదించి ఆహార నియమాలతో పాటు- ఇతరత్రా సూచనలు తీసుకోవడం బెటర్.

**చర్మ సంరక్షణ ఇలా..!**

సమ్మర్ లో చర్మం తొందరగా ఎండ వేడికి గురవుతుంది. సూర్యుడి నుంచి వెలువడే అతినీలలోహిత కిరణాల వల్ల చర్మంపై ముడతలు ఏర్పడే ప్రమాదం ఉంది. దాంతో చర్మ సౌందర్యం దెబ్బతింటు-ంది. కొన్ని చిట్కాలతో రోజంతా చర్మంపై తేమ ఉండేలా చూసుకోవచ్చు. చర్మం బాగా పొడిబారినప్పుడు సబ్బుతో ఎక్కువ సార్లు కడగవద్దు. కానీ చల్లని నీటితో వీలైనన్ని సార్లు ముఖం కడుక్కుంటే తాజాగా ఉంటు-ంది. అయితే అన్నింటికంటే ముందు నీళ్లు ఎక్కువగా తాగడం వల్ల చర్మం దెబ్బతినదు. పోషక పదార్థాలు ఎక్కువగా లభించే పండ్లు తీసుకోవడం బెటర్. కీరదోస, బీట్‌రూట్, క్యారట్ లాంటి పచ్చి కూరగాయలు కూడా తీసుకోవచ్చు. కొబ్బరి బొండాలు, మజ్జిగ కూడా చర్మ సౌందర్యాన్ని కాపాడటానికి దోహదపడతాయి. వేసవిలో సాధారణంగా ముఖంపై జిడ్డు పేరుకుంటు-ంది. అయితే ఎండలో తిరిగొచ్చి ఇంటికి వచ్చిన వెంటనే ముఖం కడుక్కోవద్దు. కాసేపాగాక, చల్లటి నీటితో రెండు మూడు సార్లు కడుక్కుంటు ఫ్రెష్ గా కనిపిస్తారు. అయితే స్క్రబ్బర్లను మాత్రం ఉపయోగించకండి. దానివల్ల చర్మం మరింత పొడిబారుతుంది. మొత్తానికి ఈ వేసవికాలపు హీట్ ను కూల్ కూల్ గా మార్చుకోవాలన్నది మీ చేతుల్లోనే ఉంది. అయితే మాగ్జిమమ్ ఉదయం పూట, సాయంత్రం వేళ మీ పనులను చక్కాగా ప్లాన్ చేసుకోండి. మధ్యాహ్నం పూట వీలైనంత వరకు ఇంట్లో ఉంటే బెటర్.

# భారీ భద్రత నడుమ హైదరాబాద్‌లో హెూలీ వేడుకలు



సంతోషాల కేళి.. సంబరాల హెూలీ.. ఏటా దేశవ్యాప్తంగా హెూలీ పండుగను ఘనంగా నిర్వహిస్తారు. ప్రతి ఏడాది ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి నాడు హెూలీ పండుగను జరుపుకుంటాం. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు రంగులు పూసుకుని ఎంతో ఆనందంగా పండుగ జరుపుకుంటున్నారు. జీవితాల్లో ఆనందాన్ని నింపడమే ఈ పండుగ ముఖ్య ఉద్దేశం. రంగులతోనే కాకుండా డీజే పాటలు, రెయిన్ డ్యాన్స్‌లతో ఎంజాయ్ చేస్తున్నారు. హెూలీ వేడుకల సందర్భంగా హైదరాబాద్ పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

హెూలీ వేడుకలు అంటేనే హైదరాబాద్. సెలబ్రేషన్ నెక్ట్స్ లెవల్‌లో ఉంటుంది. ఈసారి కూడా ఈసారి కూడా ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కో స్టైల్‌లో సెలెబ్రేట్ చేసుకున్నారు. పాటలకు స్టెప్పులు వేస్తూ సందడి చేశారు. చిన్నా, పెద్దా అన్న తేడా లేకుండా అందరూ ఒక చోట చేరి పండుగ జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఉల్లాసంగా గడిపారు.ఓ వైపు రంగులు విరజిమ్ముతూ సంగీతానికి అనుగుణంగా చిందులేశారు. యువత నృత్యాలు చేస్తూ%ొ%. ఆనందపు జల్లులో పరవశించిపోయారు. బేగంపేట కంట్రీక్లబ్, నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్ ప్లాజా సహా పలు ప్రాంతాల్లో ప్రాంతాల్లో వసంత హేలను ఆస్వాదించారు.నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో యువత సందడి చేశారు. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్న వారితో ఆ ప్రాంతమంతా కోలాహలంగా మారింది. వారి ఉత్సాహానికి సంగీతం ఇంకాస్త జోష్ పెంచింది. హుషారెత్తించే డీజే సాంగ్స్ స్టెప్పులతో హెూరెత్తించారు. బేగంబజార్‌లో యూత్ హెూలీ ఆడి చిందేస్తున్నారు. రంగు జల్లుకుంటూ కేరింతలు కొడుతున్నారు. ప్రతి గల్లీలో కుర్రకారు డీజే సాంగ్స్.. రెయిన్ డ్యాన్స్‌లతో ఉర్రూతలూగిస్తారు. కూకట్‌పల్లిలో మస్త్ గ్రాండ్‌గా హెూలీ పండుగ సెలెబ్రేట్ చేసుకుంటారు. అమ్మాయిలు, అబ్బాయిలు మస్త్ ఎంజాయ్ చేశారు.

నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లోనూ హెూలీ సెలబ్రేషన్స్ నెక్ట్స్ లెవల్‌లో జరిగాయి. డీజే సాంగ్స్‌కు చిందులు వేస్తూ యూత్ సందడి చేశారు. ఆనందోత్సాహాల మధ్య ఉస్మానియా విశ్వవిద్యాలయంలో హెూలీ వేడుకలు జరిగాయి. రంగుల పండుగ హెూలీలో ఓయూ విద్యార్థులు పాల్గొని చిందేశారు. ఆర్ట్స్ కళాశాల వద్ద ఏర్పాటుచేసిన వేడుకల్లో వేలాది మంది విద్యార్థులు పాల్గొని రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు. డీజే పాటలకు డ్యాన్స్‌లతో హెూరెత్తించారు.హెూలీ సందర్భంగా ఈసారి పోలీస్ సందర్భంగా పోలీసులు కూడా చాలా అలర్ట్ గా ఉన్నారు. అందుకు కారణం రంజాన్ మాసంలో వచ్చే రెండో శుక్రవారం కూడా కావటమే. గతంలో 35 సంవత్సరాల క్రితం ఈ తరహా రోజు వచ్చింది. రంజాన్ మాసంలో అత్యంత పవిత్రంగా ముస్లింలు ప్రార్థనలు చేస్తుంటారు. అయితే మసీదులపై రంగులు పడితే దాని పవిత్రత దెబ్బతింటుందని పెద్దలు అంటారు. ఇలాంటి సందర్భంలో హెూలీ పండుగ రావటంతో పోలీసులు చాలా అలర్ట్ గా ఉంటున్నారు. ఏ చిన్న ఘటన జరిగినా సరే దాని ప్రభావం హైదరాబాద్ పైనే కాకుండా ఇతర ప్రాంతాలకు విస్తరించి అవకాశం ఉం

## ప్రజల దృష్టి మళ్లించేందుకే మీటింగ్! తమిళనాడు సీఎం స్టాలిన్‌పై కిషన్ రెడ్డి ఫైర్

తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలోని ప్రభుత్వంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. అవినీతి, శాంతి భద్రతల వైఫల్యం, పన్నుల పెంపు వంటి అంశాల నుండి దృష్టి మళ్లించేందుకు డిలిమిటేషన్ సమావేశం నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఈడీ దాడుల నుండి దృష్టి మళ్లించేందుకు ఈ సమావేశం అని కూడా ఆరోపించారు. రాష్ట్ర బడ్జెట్‌లో రూపాయి చిహ్నానికి బదులు తమిళంలో ఆర్ఎస్ ఉపయోగించడం రాజ్యాంగ విరుద్ధమని కూడా అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు డిలిమిటేషన్‌లో అన్యాయం జరగదని కేంద్రం స్పష్టం చేసిందని గుర్తుచేశారు.

తమిళనాడు సీఎం ఎంకె స్టాలిన్ నేతృత్వంలోని తమిళనాడు ప్రభుత్వం చేసిందేం లేక.. ప్రజల దృష్టిని మళ్లించడానికి డీలిమిటేషన్‌పై మీటింగ్ అంటూ కొత్త సమస్యలను లేవనెత్తుతోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని, ఈ అంశంపై చర్చించేందుకు ఆయన దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రధాన పార్టీల నేతలతో ఓ మీటింగ్ ఏర్పాటు చేయబోతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ మాజీ సీఎం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆహ్వానాలు పంపారు.




ఈ నేపథ్యంలో కిషన్ రెడ్డి స్పందిస్తూ.. స్టాలిన్‌పై విమర్శల వర్షం కురిపించారు. ఆయన మాట్లాడుతూ.. తమిళనాడులో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఈ 4 సంవత్సరాలలో స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే భారీ అవినీతి, శాంతిభద్రతలలో భారీ వైఫల్యాలు, పన్నులు, విద్యుత్ ఛార్జీల పెంపుదలతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని, ఈ అంశాలను పక్కదారి పట్టించడం తప్పా ఇంకేం చేయడం లేదని అన్నారు. రూ.1,000 కోట్ల విలువైన లంచాలకు సంబంధించిన పత్రాలను వెలికితీసిన తర్వాత తమిళనాడులో మద్యం సరఫరా చేసే కంపెనీలపై జరుగుతున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాడుల నుండి దృష్టిని మళ్లించాలని డీఎంకే డీలిమిటేషన్‌పై మీటింగ్ పెడుతోందన్నారు.జాతీయ విద్యా విధానాన్ని మసకబారడానికి డీఎంకే కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఇటీవలె తమిళనాడు రాష్ట్ర బడ్జెట్ 2025-26 సందర్భంగా రూపాయి చిహ్నం స్థానంలో తమిళ భాషలో ఆర్ఎస్ అని పెట్టడం రాజ్యాంగాన్ని ధిక్కరించడమే అన్నారు. డీలిమిటేషన్ విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా బహిరంగంగా ప్రకటించిన విషయాన్ని కిషన్ రెడ్డి గుర్తు చేశారు.

### హార్ట్ ఎటాక్ రాకుండా టీకా.. చైనా శాస్త్రవేత్తల ఘనత!

### గుండెపోటు రాకుండా అడ్డుకునే టీకాను అభివృద్ధి చేసిన శాస్త్రవేత్తలు

### ఎలుకల్లో చేసిన ప్రయోగం విజయవంతం

### గుండెకు రక్తాన్ని సరఫరా చేసే నాళాలను క్లియర్ చేసే వ్యాక్సిన్

ఇటీవలి కాలంలో చిన్నాపెద్దా తేడా లేకుండా అందరినీ హార్ట్ ఎటాక్ కబళిస్తోంది. అప్పటి వరకు ఆడుతూ, పాడుతూ సంతోషంగా గడిపిన వారు ఒక్కసారిగా కుప్పకూలి మరణిస్తున్నారు. చిన్నారులు కూడా గుండెపోటుతో మరణిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఇదే సమస్య ఉంది. ఈ నేపథ్యంలో గుండెపోటును ముందుగానే అడ్డుకునే వ్యాక్సిన్ మార్కెట్లోకి వచ్చే అవకాశం సమీప దూరంలోనే ఉంది. ఈ విషయంలో చైనా పరిశోధకులు చేసిన ప్రయోగం సత్ఫలితాలు ఇచ్చింది. గుండెకు రక్తాన్ని చేరవేసే నాళాల్లో కొవ్వు పేరుకుపోకుండా ఈ వ్యాక్సిన్ నిరోధిస్తుంది. నాన్‌జింగ్ యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన ఈ టీకా ఎలుకలపై ప్రయోగించగా సత్ఫలితాలు ఇచ్చింది. అథెరోస్క్లెరోసిస్ నివారణలో ఈ టీకా అద్భుతంగా పనిచేసింది.రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోవడాన్నే అథెరోస్క్లెరోసిస్ అంటారు. దీనివల్ల గుండెకు రక్తసరఫరాలో ఆటంకం ఏర్పడుతుంది. ఫలితంగా స్ట్రోక్, గుండెపోటు వస్తాయి. ఈ కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఏటా కొన్ని లక్షల మంది మరణిస్తున్నారు. ఈ నేపథ్యంలో అథెరోస్క్లెరోసిస్‌కు అడ్డుకట్ట వేసేందుకు చైనా శాస్త్రవేత్తలు చేసిన ఈ ప్రయోగంలో మెరుగైన ఫలితాలు కనిపించాయి. ఈ వ్యాక్సిన్ ఇచ్చాక తెల్ల రక్త కణాలు క్రియాశీలమై యాంటీబాడీలను ఉత్పత్తి చేస్తాయి. తద్వారా రోగ నిరోధకశక్తి మెరుగుపడి రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోకుండా చేస్తుంది. కాగా, మన దేశంలో 40-69 వయసు వారిలో మరణాలకు 45 శాతం హార్ట్ ఎటాకే కారణమని తేలింది.

## రాజాసింగ్ వ్యాఖ్యలతో రేవంత్ రెడ్డి దొరికిపోయారు.. కేటీఆర్

దొంగచాటుగా దోస్తీ చేసే ఈ నీచ సంస్కృతికి తెరలేపడం అత్యంత దుర్మార్గమని అన్నారు. ఏ గూడుపుఠాణి చేయడానికి ఈ తెరచాటు సమావేశాలు నిర్వహిస్తున్నారో దమ్ముంటే ముఖ్యమంత్రి బయటపెట్టాలని కేటీఆర్ నిలదీశారు.పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా, గురుకులాల్లో విద్యార్థులు పిట్టల్లా రాలిపోతున్నా, ఒక్క సమీక్ష నిర్వహించే సమయం లేని ముఖ్యమంత్రికి, ఈ రహస్య సమావేశాలకు మాత్రం సమయం దొరకడం క్షమించలేని ద్రోహమని అన్నారు. అట్టర్ ఫ్లాప్ ముఖ్యమంత్రిగా ముద్రపడి, ఇక ఏ క్షణంలోనైనా తన సీఎం కుర్చీ చేజారే సూచనలు కనిపించడం వల్లే ముఖ్యమంత్రి బీజేపీతో ఈ చీకటి ఒప్పందాలు చేసుకుంటున్నట్లు స్పష్టమవుతోందని అన్నారు. ఏడాదిన్నరలో రాష్ట్రాన్ని ఆగంచేసి, డర్టీ పాలిటిక్స్ చేస్తున్న ఈ రాబందు రాజకీయాలను తెలంగాణ సమాజం మాత్రం ఎట్టి పరిస్థితుల్లో సహించదని పేర్కొన్నారు. రెండు ఢిల్లీ పార్టీలకు తెలంగాణ సమాజం కర్రు కాల్చి వాతపెడుతుందని ఆయన పేర్కొన్నారు.

ఇలాంటి దిక్కుమాలిన చిల్లర రాజకీయం తెలంగాణ నేలపై ఇంతవరకు ఎప్పుడూ లేదు. ఓవైపు బయటకు బీజేపీ నేతలతో కుస్తీపడుతున్నట్టు ఫోజులు కొట్టి, దొంగచాటుగా దోస్తీ చేసే ఈ నీచ సంస్కృతికి తెరలేపడం అత్యంత దుర్మార్గం అని దుయ్యబట్టారు. ఏం గూడుపుఠాణి చేయడానికి ఈ తెరచాటు సమావేశాలు నిర్వహిస్తున్నారో ముఖ్యమంత్రికి దమ్ముంటే బయటపెట్టాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా, గురుకులాల్లో విద్యార్థులు పిట్టల్లా రాలిపోతున్నా ఒక్క సమీక్ష నిర్వహించే సమయం లేని సీఎంకు, ఈ రహస్య సమావేశాలకు మాత్రం టైమ్ దొరకడం క్షమించలేని ద్రోహం. కాంగ్రెస్‌లో బీజేపీ కోవర్టులున్నారని రంకెలు వేసే రాహుల్ గాంధీకి, బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలతో దొరికిపోయిన రేవంత్ రెడ్డిపై చర్య తీసుకునే ధైర్యం ఉన్నదా..? అట్టర్ ఫ్లాప్ ముఖ్యమంత్రిగా ముద్రపడి, ఇక ఏ క్షణంలోనైనా తన సీఎం కుర్చీ చేజారే సూచనలు కనిపించడం వల్లే చీఫ్ మినిస్టర్ బీజేపీతో ఈ చీకటి ఒప్పందాలు చేసుకుంటున్నట్టు స్పష్టమవుతోంది. ఏడాదిన్నరలోనే రాష్ట్రాన్ని ఆగంచేసి, డర్టీ పాలిటిక్స్ చేస్తున్న ఈ రాబందు రాజకీయాలను తెలంగాణ సమాజం మాత్రం ఎట్టి పరిస్థితుల్లో సహించదు. రెండు ఢిల్లీ పార్టీలకు కర్రుగాల్చి వాతపెడ్తది అని కేటీఆర్ పేర్కొన్నారు.

## ఉగ్రవాద కేంద్రం ఏదో ప్రపంచానికి తెలుసు



బెలూచిస్తాన్ రైలు హైజాక్ నేపథ్యంలో తాము ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్నామని పాకిస్తాన్ చేసిన ఆరోపణలను భారత్ శుక్రవారం ఖండించింది. పాక్ తన 'వైఫల్యాలకు' ఇతరులపై నింద వేసే బదులు ఆత్మావలోకనం చేసుకోవాలని భారత్ స్పష్టం చేసింది. 'ప్రపంచ ఉగ్రవాదానికి మూలం ఎక్కడ ఉందో' సమస్త ప్రపంచానికి తెలుసు అని కూడా భారత్ వ్యాఖ్యానించింది. బెలూచిస్తాన్ రైలుపై దాడిలో భారత్‌ను పేరు పెట్టి ప్రస్తావించకుండా 'ఉగ్రవాదానికి ప్రోత్సాహం ఇస్తోంద'ని పాకిస్తాన్ గురువారం ఆరోపించింది. ఆ దాడిలో 21 మంది ప్రయాణికులు మరణించిన విషయం విదితమే. 'పాకిస్తాన్ చేసిన నిరాధార ఆరోపణలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం' అని విదేశాంగ మంత్రిత్వశాఖ (ఎంఇఎ) అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ విస్పష్టంగా ప్రకటించారు. ఇస్లామాబాద్ ఆరోపణలపై మీడియా ప్రశ్నలకు సమాధానంగా జైశ్వాల్ ఆ వ్యాఖ్యలు చేశారు. 'ప్రపంచంలో ఉగ్రవాదం ఎక్కడ ఆవిర్భవించిందో మొత్తం ప్రపంచానికి తెలుసు' అని కూడా ఆయన చెప్పారు.

'స్వీయ అంతర్గత సమస్యలకు, వైఫల్యాలకు ఇతరులను వేలెత్తి చూపే బదులు పాకిస్తాన్ ఆత్మావలోకనం చేసుకోవాలి' అని జైశ్వాల్ కోరారు. మంగళవారం రైలుపై ప్రాణాంతక దాడిపై పాకిస్తాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి షఫఖత్ అలీ ఖాన్‌ను మీడియా గోష్ఠిలో పలు ప్రశ్నలు అడిగారు. ఆ సందర్భంలో ఖాన్ భారత్‌తో పాటు ఆఫ్ఘనిస్తాన్‌పై కూడా ఆరోపణలు చేశారు. బెలూచ్ వేర్పాటువాద గ్రూపులకు భారత్ మద్దతు ఇస్తున్నదని పాకిస్తాన్ తరచు ఆరోపిస్తున్నప్పటికీ, ఈ దఫా మాత్రం రైలుపై దాడికి ఆఫ్ఘనిస్తాన్ సమన్వయకర్తగా వ్యవహరించిందని ఖాన్ ఆరోపించారు. గతంలో బిఎల్ఎ కార్యకలాపాలకు భారత్‌ను నిందించిన కారణంగా మీ విధానంలో మార్పు ఏమైనా ఉందా అని ఖాన్‌ను మీడియా ప్రశ్నించింది. తమ విధానంలో ఏమాత్రం మార్పు లేదని పాక్ ప్రతినిధి చెప్పారు. 'వాస్తవాలు మారలేదు. పాకిస్తాన్‌పై ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడంలో భారత్ పాత్ర ఉంది' అని ఆయన ఆరోపించారు. అయితే, అందుకు ఎటువంటి ఆధారాన్నీ ఆయన సూచించలేదు. మరొక ప్రశ్నకు ఖాన్ సమాధానం ఇస్తూ, భారత్ తన పొరుగు దేశాల్లో అస్థిరతకు ప్రయత్నిస్తోందని, ప్రపంచ హత్యల ఉద్యమాన్ని నిర్వహిస్తున్నదని ఆరోపించారు.

## ఢిల్లీ కేంద్రంగా బిజెపిపై కాంగ్రెస్ కుట్రలు : బిజెపి ఎంపి లక్ష్మణ్



ఢిల్లీ కేంద్రంగా బిజెపిపై కాంగ్రెస్ కుట్రలకు తెర లేపిందని బిజెపి సీనియర్ నేత, రాజ్యసభ ఎంపి లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నగరంలో శుక్రవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ దక్షిణాదిలో బీజేపీ శరవేగంగా బలపడుతోందని.. అందుకే డీలిమి టేషన్ పేరుతో తమిళ నాడు లో అధికారంలో ఉన్న డీఎంకే దేశ వ్యాప్తంగా దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. నియోజకవర్గాల పునర్వి భజనతో ఎలాంటి నష్టం ఉండదని, ఎందుకు ఇంత రాద్ధాంతం చేస్తున్నారో వారికే తెలియాలని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.అయినా 2026 తరువాతే డీలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయలేక రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ ఆపసోపాలు పడుతోం దని.. సంవత్సరం కాలంలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కామెంట్ చేశారు. రాష్ట్రంలో పరిణామాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని.. తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని అన్నారు. డీలిమిటేషన్ అంశంపై అఖిలపక్ష సమావేశం ఎందు కని, ఆరు గ్యారంటీలపై ముందుగా మీటింగ్ పెట్టాల్సిందేని ఎంపి లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

## ఆర్టీసీ బస్సు స్టాండ్ లలో కనీస వసతులు కల్పించాలి

## సిపిఎం జిల్లా ఆర్ మహిపాల్..




సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా... వికారాబాద్ జిల్లా పరిధిలో ఉన్న 20మండలలో ఉన్నా టీ ఎస్ ర్టీసీ బస్సు స్టాండ్ లో ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ఆర్టీసీ యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నరు. జిల్లా లో ఉన్న మెన్, మెన్ 70కి పైగా బస్ స్టాప్ లలో బూత్ రూమ్ ల సౌకర్యం, మంచినీళ్ళ సౌకర్యాలు ఏర్పాట్లు చెయ్యాలని, ఎండలు ముదురుతున్నవి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.కనీస సౌకర్యాలు కల్పించడంతో పాటు బస్సు లా సంఖ్య పెంచాలని,తాండూర్ కొడంగల్, పరిగి, వికారాబాద్ లలో రిపేర్లలో ఉన్న వాటర్ పిల్టర్స్ ను వెంటనే బాగుచేయించాలని కోరుతున్నాము. భారత కమ్యునిస్టు పార్టీ మార్క్సిస్టు పార్టీ వికారాబాద్ జిల్లా కమిటీగా జిల్లా అధికారులకు, ఎంఎల్ఏ లకు రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు

## హత్నూర మండల వ్యాప్తంగా ఘనంగా హెూలీ సంబరాలు



సత్యమేవ జయతే/హత్నూర:సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్, కాసాల, దేవులపల్లి,హత్నూర, వడ్డేపల్లి, మల్కాపూర్, తదితర గ్రామాలలో చిన్న పెద్ద తేడా లేకుండా ఘనంగా హెూలీ సంబరాలు చేసుకున్నారు. తీరొక్క రంగులతో ఒకరిపై ఒకరు చల్లుకుంటూ చిన్నపిల్లల కేరింతలతో సంతోషంగా గడిపారు. ప్రధాన వీధుల గుండా యువకులు పెద్ద ఎత్తున ఒక దగ్గర కూడుకొని హెూలీ సంబరాలను ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు యువకులు చిన్న పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీశ్ రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలి : పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ధ. సుధాకర్ రెడ్డి.



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.... శుక్రవారం వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం అసెంబ్లీలో తెలంగాణ శాసనసభ సభాపతి వికారాబాద్ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారి పై టిఆర్ఎస్ శాసనసభ్యుడు జగదీష్ రెడ్డి అహంకారపూరిత వ్యాఖ్యలు చేసినందుకు ఒక దళిత స్పీకర్ ను అవమానించినందుకు నిరసన తెలుపుతూ స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీష్ రెడ్డిని శాసనసభ సభ్యత్వన్ని రద్దు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది బి ఆర్ ఎస్ పార్టీ దళితుడు స్పీకర్ అయినందుకు ఓర్వలేకపోతున్నారని కెసిఆర్ నిరంకుశత్వానికి నిన్న అసెంబ్లీలో జరిగిన సంఘటన ఒక నిదర్శనమని తెలంగాణ ప్రజలు ఈ విషయాన్ని గమనిస్తున్నారని సరైన సమయంలో టిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం నేర్పిస్తారని ఇలాంటి సంఘటనలు ఇకపై జరుగుతే చూస్తూ ఊరుకోమని హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో వికారాబాద్ జిల్లా నాయకులు రమేష్ సత్య నారాయణ యాదగిరి జంగయ్య మల్లేష్ శ్రీనివాస్ ముదిరాజ్ నాగేష్ నర్సిములు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండలు ముదురుతున్న నేపథ్యంలో శనివారం నుంచి అంగన్వాడి కేంద్రాలకు ఒంటి పూట మంత్రి సీతక్క



సత్యమేవజయతేబితెలంగాణ అంగన్వాడి కేంద్రాలను ఒంటి పూట నిర్వహించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఆదేశాలు మంత్రి సీతక్క ఆదేశాలతో పాఠశాలల తరహాలోనే అంగన్వాడీలకు రేపటి నుంచి ఒంటి పూట ఉదయం 8 గంటల నుంచి 12:30 వరకు అంగన్వాడి కేంద్రాలు

# ఎండిపోతున్న పంటలు











### తీవ్ర ఆందోళనకు గురవుతున్న రైతులు.

### తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతులు.

సత్యమేవ జయతే పుల్కల్ ప్రతినిధి పుల్కల్ ఉమ్మడి పరధిలోని పలు గ్రామాలలో ఇటీవల పలు గ్రామాల్లో ఉన్న రైతులు కొన్ని వందల ఎకరాల్లో వరి పంటను సాగు చేశారు మొదట్లో నాలుమల్లు వేసే ముందు తమ తమ బోర్లు తీవ్ర ఎండల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న విద్యు చక్కగా తమ విధులను త్ పూర్తిగా లో వోల్టేజ్ ఇవ్వడంతో పాటు రాత్రి వేళల్లో రైతులకు విద్యుత్ను నిలిపి వేస్తున్నారు ఇట్టి విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్ళినఏ ఒక్క అధికారులు స్పందించిన పాపాల పోలేరు ఇట్టి విషయాన్ని పలుమార్లు విన్నవించిన గ్రామ కార్యదర్శి నిర్లక్ష్యంతో గ్రామంలో పారిశుద్ధం లోపించి గ్రామంలోని ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురి కాడమే కాకుండా పలుమాల్ల పాపాన పోలేదని పలు గ్రామ రైతులు కోరుతున్నారు కానీ ఏ ఒక్క గ్రామంలో విద్యుత్ అధికారులు అయినా ప్రతి ఒక్క గ్రామ ల

లైన్మెన్ కా మండల ఏఈ గాని నీ హెల్పర్ కానీ విద్యుత్ మండల ఏఈ కాన ఒక్క రోజతమకు గ్రామాల్లో విద్యుత్ అధికారులు ఆ యొక్క అధికారి గాని ,తనిఖీ చేసి విద్యుత్ అధికారులు తమ విధుల పట్ల పూర్తిగా వివలం చెందుతున్నారు తమ తమ గ్రామాల్లో విద్యుత్ సరఫ ఉన్నవారికి గ్రామస్తులు ప్రత్యేక అభినందనలు తెలిపారు

## గోదాం గూడా నుండి జై దుపల్లి వరకు రోడ్ బాగుచేయ్యాలి...

సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి మహిళలందరికీ 2500 ఇవ్వాలి డ్వాక్రా రుణాలు మపి చేయాలి ఉచిత గ్యాస్ కనెక్షన్ ఇవ్వాలి ప్రభుత్వ, ఫారెస్ట్ భూముల్లో సాగులో40మంది పేదలకు పట్టాలు ఇవ్వాలి శు క్రవారం సిపిఎం, మహిళ సంఘము ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై సర్వే చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకురాలు అనసూయ, మహిళా సంఘము నాయకురాలు లక్ష్మి లు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఏర్పడే 16 నెలలు గడుస్తున్నా నేటికి ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా కింద స్థాయిలో అమలు కావడం లేదు అన్నారు. సమస్య లు తీవ్రంగా ఉన్నవి. గ్రామంలో లో వోల్టేజ్ సమస్య ఉంది. ట్రాన్స్ఫర్ వెంటనే బాగు చేయించాలిలి. ప్రభుత్వ ఫారెస్ట్ భూములలో సాగుదారులకు పట్టలు వ్వాలి రైతు రుణమాఫీ రైతు భరోసా ఇవ్వాలి కొత్త రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలిలి పెండింగ్ లో ఉన్న ఉపాధి డబ్బులు వెంటనే ఇవ్వాలి ఉపాధి పనులు వెంటనే ప్రారంభించాలి పనిదినాలు 200రోజులు పెంచాలి. రోజు కూలి ఆరు వందలు ఇవ్వాలి. డ్వాక్రా రుణాలు మాకు చేయాలి మహిళలకు 2500 ఇవ్వాలి. ఉచిత గ్యాస్ కనెక్షన్ ఇవ్వాలి గ్రామంలో డ్రైనేజీ రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి ప్రభుత్వం వెంటనే సీసీ రోడ్స్ పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం పైన




పేర్కొన్న సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పేదల పక్షనా ఎర్రజెండా మహిళా సంఘం నిలబడి పోరాటాలు చేస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు మహిళలు అనసూయ లక్ష్మి వెంకటమ్మ లావణ్య శోభ మంజుల లక్ష్మి జయమ్మ మమత గుడాల లక్ష్మి మమత మల్లమ్మ మురడి శంకరమ్మ లక్ష్మమ్మ బుజ్జమ్మ సత్తెమ్మ లాలమ్మ సంతోష వెంకటమ్మ పాల్గొన్నారు

## పిఆర్ టియు నారాయణఖేడ్ డివిజన్ ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ పండుగ వేడుకలు



సత్యమేవజయతేబినారాయణఖేడ్వివిధ మండలాల్లోని పి ఆర్ టి యు నారాయణఖేడ్ డివిజన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు అందరూ కలిసి హెూలీ పండుగను రంగులతో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర బాధ్యులు మహేష్ కుమార్, గుండు హనుమయ్య, నరసింహారెడ్డి జిల్లా బాధ్యులు నరసింహులు, నరసప్ప సాయిబాబా, మేకల శ్రీనివాస్ నారాయణఖేడ్ రూరల్ మండల ప్రధాన కార్యదర్శి రాజు నారాయణఖేడ్ అర్బన్ ప్రధాన కార్యదర్శి జగన్ విశ్రాంత ఉపాధ్యాయులు అంజి రెడ్డి నాగలిగిద్ద మండల అధ్యక్షులు శేరికర్ రమేష్ ప్రధాన కార్యదర్శి నాగనాథ్, మనూర్ మండల అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ఈ.పాండురంగ రెడ్డి మరియు వీరితో పాటు 60 మంది ఉపాధ్యాయులు ఈ వేడుకల్లో పాల్గొని ఘనంగా నిర్వహించినారు.

## ఇఫ్తార్ ఇందులో పాల్గొన్న ఖేడ్ మాజీ శాసనసభ్యులు



త్యమేవజయతేబినారాయణఖేడ్కల్హేర్ మండలం కృష్ణాపూర్ గ్రామంలో ముస్లిం సోదరులు రంజాన్ ఉపవాస విరమణ ఇఫ్తార్ విందులో పాల్గొని వారికి శుభాకాంక్షలు చేసి ఉపవాసాలను విరమింపజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు వారి కుమారులు టిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు మహారెడ్డి రోషన్ రెడ్డి, తాజా మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ,మాజీ సర్పంచ్ పండరి,గ్రామ పార్టీ అధ్యక్షులు రాములు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, నాయకులు పీరయ్య, చంద్రప్ప స్వామి, చంద్రశేఖర్ రెడ్డి, హనుమాండ్లు తదితరులు ఉన్నారు.

# సెంట్రల్ యూనివర్సిటీ భూములు అమ్మితే ఖబర్దార్ : ఆర్. కృష్ణయ్య



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : అంతర్జాతీయ స్థాయికి అనుగుణంగా ఉన్న గచ్చిబౌలిలోని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఉన్న 400 ఎకరాల భూమిని వేలంపాట వేస్తే ఖబర్దార్ అని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు, ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆల్ ఇండియా ఓబిసి స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు జి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో వివిధ విద్యార్థుల సంఘాలతో శుక్రవారం కాచిగూడలోని అభినందన హోటల్లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ.. ప్రజల ఆస్తులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో అమ్మరాదని, వేలంపాటలో పాల్గొని భూములు కొనుగోలు చేయరాదని, కొన్నవారు తిరిగి వారి దగ్గర నుండి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. ప్రభుత్వ వేలం భూముల వేలం పాటలలో ఎవరు పాల్గొనరాదని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ వేలంలో పాల్గొని భూములను కొనుగోలు చేస్తే, వారి దగ్గర నుండి విద్యార్థి సంఘాలతో కలిసి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు.ప్రభుత్వం వాగ్దానం చేసిన 2,324.05 ఎకరాలను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి బదిలీ చేయాలని సూచించారు. రాష్ట్రంలో 295 గురుకుల హాస్టల్స్ ఉన్నాయని, వాటిలో ఒక్కటి కూడ సొంత భవనం లేదని, వెంటనే సొంత భవనాలను నిర్మించి ప్రభుత్వ నిజాయితీని చాటుకోవాలని డిమాండ్ చేశారు. భూముల విషయంపై రాష్ట్రపతి, ప్రధాన మంత్రికి త్వరలో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. భావితరాల కోసం ప్రభుత్వం కోరారు. ఈ కార్యక్రమంలో కోలా జనార్ధన్, మురళీకృష్ణ యాదవ్, శివ కుమార్ యాదవ్, డి.అభినీష్, నందగోపాల్, ఉదయ్ నేత, రాజు నేత, మణికంఠ, రవి యాదవ్, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ గారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీశ్ రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలి : మోమిన్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు.కృష్ణ.



**సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.** అసెంబ్లీలో తెలంగాణ శాసనసభ సభాపతి వికారాబాద్ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారి పై టిఆర్ఎస్ శాసనసభ్యుడు జగదీష్ రెడ్డి అహంకారపూరిత వ్యాఖ్యలు చేసినందుకు ఒక దళిత స్పీకర్ను అవమానించినండం మంచి పద్ధతి కాదని అన్నారు స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీష్ రెడ్డిని శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది బి ఆర్ స్ పార్టీ దళితుడు స్పీకర్ అయినందుకు ఓర్వలేకపోతున్నారని కెసిఆర్ నిరంకుశత్వానికి నిన్న అసెంబ్లీలో జరిగిన సంఘటన ఒక నిదర్శనమని తెలంగాణ ప్రజలు ఈ విషయాన్ని గమనిస్తున్నారని సరైన సమయంలో టిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం నేర్పిస్తారని ఇలాంటి సంఘటనలు ఇకపై జరుగుతే చూస్తూ ఊరుకోమని హెచ్చరించడం జరిగింది. దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# కానరాని కనీస వసతులు.. అసౌకర్యాలకు నిలయంగా అంగన్‌వాడీలు



సత్యమేవ జయతే – కరీంనగర్

కరీంనగర్ : చిన్నారులకు చిరుప్రాయంలోనే విద్యపై మక్కువ కల్పిస్తూ, వారి భవిష్యత్తుకు మూలాధారంగా ఉండాల్సిన అంగన్‌వాడీ కేంద్రాలు అసౌకర్యాలకు నిలయాలుగా మారాయి. సొంత భవనాలతో పాటు అద్దె భవనాల్లో కూడా కనీస వసతులు కానరాకపోవటంతో చిన్నారులు వచ్చేందుకు విముఖత వ్యక్తం చేస్తున్నారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లలను పంపేందుకు సంశయిస్తున్నారు. అలాగే గర్భిణీలు, బాలింతలు సైతం ఈ కేంద్రాల్లోకి వచ్చే పౌష్టికాహారం తీసుకునేందుకు ససేమిరా అంటున్నారనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. దీంతో, ఎన్నో ప్రయోజనాలు చేకూర్చాల్సిన అంగన్‌వాడీ కేంద్రాలు కరీంనగర్ జిల్లాలో అనేక చోట్ల బోసిపోతూ దర్శనమిస్తున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ఓవైపు అంగన్‌వాడీ కేంద్రాలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతూ ఆంగ్ల మాధ్యమంలో పూర్వ ప్రాథమిక విద్యను అందించేందుకు సన్నాహాలు చేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం.. మరోవైపు వసతుల కల్పనలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నది. సొంత భవనాల నిర్మాణం చేపడుతున్నామని ప్రభుత్వం పేర్కొంటున్నా, ఉన్న వాటిలో సౌకర్యాలు కల్పించకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతున్నది. జిల్లాలోని అత్యధిక శాతం సెంటర్లలో మరుగుదొడ్లు లేక, తాగునీటి వసతులు కానరాక, విద్యుత్ సరఫరా సైతం లేకపోవడంతో చిన్నారులతోపాటు కేంద్రాల్లో పౌష్టికాహారం తీసుకునేందుకు వచ్చే గర్భిణీలు, బాలింతలు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లాలో 777 సెంటర్లు ఉండగా, వీటిలో 307 మాత్రమే సొంత భవనాల్లో కొనసాగుతున్నాయి.

2001 ప్రభుత్వ పాఠశాలలకు అనుబంధంగా, మరో 259 అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. వీటిలో 125 కేంద్రాలకు ఇప్పటికీ విద్యుత్ సరఫరా లేదు. 87 కేంద్రాల్లో తాగు నీటి సౌకర్యాలు కొరవడగా, మరో 100 సెంటర్లలో మరుగుదొడ్లు లేక ఒంటికి, రెంటికి కూడా వెళ్లేందుకు చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేంద్రాల్లో అందించే పౌష్టికాహారం ఇళ్లలోకి తీసుకెళ్లకుండా అక్కడే తినాల్సి రావడంతో, తాగునీళ్లు కూడా తమ వెంట తీసుకెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అంగన్‌వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక విద్యా బోధనకు నిలయాలుగా, ప్రీ ప్రైమరీ స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్దుతామంటూ ప్రకటనలు చేసింది. సౌకర్యాల కల్పన కోసం అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఆరు నెలల్లోనే మహిళ, శిశు సంక్షేమ శాఖ జిల్లా యంత్రాంగం జిల్లా నుంచి పంపింది. అయితే అది మూలకు పడగా మరోసారి పంపాలని ఆదేశాలు రావటంతో తాజాగా రూ.1.35 కోట్లతో రూపొందించిన నివేదిక అనుసరించి, ప్రతిపాదనలు పంపినట్లు సంక్షేమ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఈ ప్రతిపాదనలకు కూడా మోక్షం లభించేనా? లేక మరోసారి అటకెక్కేనా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మార్చిలోనే ఎండలు మండుతుండగా, వసతులు లేని కేంద్రాల్లోకి వస్తున్న వారి బాధలు వర్ణనాతీతంగా మారుతున్న తుత పరిస్థితుల్లో, కేంద్రాలకు సంఖ్య భారీగా తగ్గిపోయే అవకాశాలు ఉంటాయని అంగన్‌వాడీ టీచర్లు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కనీస సౌకర్యాల కల్పనకు అవసరమైన నిధులు సత్వరమే మంజూరు చేసి, పనులు ప్రారంభిస్తే తప్ప కేంద్రాల్లో తగ్గే సంఖ్యను అడ్డుకోలేమని, అంగన్‌వాడీ టీచర్లు పేర్కొంటుండటం గమనార్హం.

# ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా పాల్గొన్నా జిఎమ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్





సత్యమేవజయతేబినారాయణఖేడ్‌నారాయణఖేడ్ పట్టణంలోని అజీజ్ మసీదులో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. మున్నవర్ ఖురేషి గారి కోరిక మేరకు ఈ విందును ఏర్పాటు చేయగా, జిఎమ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుబ్బపు మచ్చేందర్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మచ్చేందర్ మాట్లాడుతూ, సమాజంలో అన్ని వర్గాల మధ్య ఐక్యత, సౌభ్రాతృత్వం ముఖ్యమైనవి అని తెలిపారు. ఇఫ్తార్ విందుల వంటి కార్యక్రమాలు ప్రజల మధ్య ప్రేమ, సమన్వయాన్ని పెంపొందిస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ర్యాలమడుగు మాజీ ఎంపిటిసి అమ్రే నాయక్, రుద్రారం తాజా మాజీ సర్పంచ్ ప్రభాకర్, కృష్ణాపూర్ తాజా మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి, కంగ్టి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంగారాం, కారేగామ నాగిరెడ్డి, శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణ ముస్లిం సోదరులు ఈ వేడుకలో భాగస్వాములై, రంజాన్ పవిత్రతను గుర్తుచేసుకున్నారు.

# సైబర్‌క్రైమ్ పోలీసు కస్టడీలో నిందితుడు మృతి.. నిజామాబాద్‌లో ఘటన

## - పోలీసుల వేధింపుల వల్లే మరణించాడని మృతుని కుటుంబ సభ్యుల ఆందోళన



సత్యమేవ జయతే – నిజామాబాద్

నిజామాబాద్ : నిజామాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసుల కస్టడీలో ఉన్న ఓ నిందితుడు మరణించడం కలకలం సృష్టించింది. విచారణ నిమిత్తం కస్టడీలోకి తీసుకున్న నిందితుడు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందినట్లుగా పోలీసులు వర్గాలు తెలిపాయి. అయితే పోలీసులు చిత్రహింసలు పెట్టడంతోనే మరణించాడని అతని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. హాస్పిటల్ ముందు ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల జిల్లాకు చెందిన సంపత్ అనే యువకుడు శ్రీరామ ఇంటర్నేషనల్ మ్యాన్ పవర్ కన్సల్టెన్సీలో మేనేజర్‌గా పనిచేస్తున్నారు. అతని ద్వారా గల్ఫ్ దేశాలకు వెళ్లి మోసపోయిన ఇద్దరు బాధితులు ఫిర్యాదు చేశారు. దీంతో నిజామాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సంపత్‌తోపాటు మరో ఏజెంట్‌పై పది రోజుల క్రితం కేసు నమోదు చేశారు. వారిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు త ం లి ం చ ా ం ు . అయితే బాధితుల డబ్బులు రికవరీ కోసం సైబర్ క్రైమ్ పోలీసులు విచారణ నిమిత్తం రెండు రోజుల క్రితం కోర్టు అనుమతితో కస్టడీకి తీసుకున్నారు. విచారణలో భాగంగా గురువారం మధ్యాహ్నం సంపత్‌ను తన స్వస్థలమైన జగిత్యాలకు తీసుకువెళ్లారు. గురువారం రాత్రి 9.45 నిమిషాలకు తిరిగి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. కొద్ది సేపటికే తన చెయ్యి నొప్పిగా ఉందని నిందితుడు చెప్పడంతో చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడికి వెళ్లిన కొద్ది సమయానికి సంపత్ మరణించాడు. దీంతో పోలీసులు విషయాన్ని అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.



శుక్రవారం ఉదయం నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకున్న మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు హాస్పిటల్ ముందు ధర్నా నిర్వహించారు. పోలీసుల టార్చర్ వల్లే సంపత్ చనిపోయాడని అతని కుటుంబ సభ్యులు ఆరోపించారు. సంపత్ మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనేపథ్యంలో హాస్పిటల్ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. ఈ ఘటనపై విచారణ నిర్వహించేందుకు మేజిస్ట్రేట్ నిజామాబాద్ జిల్లా ప్రభుత్వాసుపత్రికి రానున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.



హోల్లి సంబరాల లో పాల్గొన్న వికారాబాద్ టౌన్. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. అర్ధ సుధాకర్ రెడ్డి... సత్యమేవ జయతె వికారాబాద్ టౌన్... వికారాబాద్ పట్టణంలో జరిగిన హోల్లి సంబరాల్లో పాల్గొని వికారాబాద్ జిల్లా ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మనమందరం కలిసి హోలీ వేడుకల్లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు

APOLLO TYRES LTD
go the distance
VARAHI GROUP
DISTRIBUTOR
+91 880 888 6969
varahigroup.apollotyres@gmail.com
apollo TYRES
Adress : Near IB Signal,
Manjeera Nagar,
Sangareddy. Telangana - 502001

## అంబేద్కర్ భవన్ లో హెూలీ పండుగ వేడుకలు






సత్యమేవజయతేబినారాయణఖేడ్హాస్టల్ విద్యార్థులతో మరియు అంబేద్కర్ భవన్ లో గ్రూప్స్ ప్రిపేర్ అవుతున్న మేధావి వర్గం తో కలిషి హెూలీ పండుగ వేడుకల్లో భాగస్వాములు అయిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు మరియు మాలమహనాడు నియోజక వర్గ అధ్యక్షులు శ్రీ విశ్వనాథ్ చెడు పై మంచికి గుర్తుగా జరుపుకునే అనేక పండుగలో ఇదొకటి అని పేర్కొన్నారు. అదే విధంగా విద్యార్థులు,బాగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు పొందాలని ,నిరంతర విద్యార్థిగా ఉన్నప్పుడే లక్ష్యాలు నెరవేరుతాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నవీన్ రెడ్డి చాప్టా ,చెన్నప్ప, నాగల్గిద్ద హన్మంత్ శెట్టి సౌకరి కల్వేర్ తుకారం యాదవ్, సంజు నాయక్,భీంసేన్,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పరిగి లో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేసిన బి ఆర్ ఎస్ నాయకులు.





.సత్య మేవ జయతే. వికారాబాద్ జిల్లా.. బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి ఆదేశాల మేరకు పరిగి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి గారి దిష్టిబొమ్మను దహనం చేసిన పరిగి బి ఆర్ నాయకులు దిష్టిబొమ్మను చేశారు. నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి జాక్ రవి కుమార్ ముకుంద శేఖర్ అక్రమంగా అరెస్టు చేసిన పరిగి పోలీసులు తరలి%శీ%చారు.

## కౌడిపల్లి మండల వ్యాప్తంగా ఘనంగా హెూలీ సంబరాలు





సత్యమేవ జయతే/ కౌడిపల్లి మెదక్ జిల్లా కౌడిపల్లి మండల పరిధిలోని రాయిలాపూర్ తునికి. వెంకటరావుపేట్. కౌడిపల్లి, తదితర గ్రామాలలో చిన్న పెద్ద తేడా లేకుండా ఘనంగా హెూలీ సంబరాలు చేసుకున్నారు. తీరొక్క రంగులతో ఒకరిపై ఒకరు చల్లుకుంటూ చిన్నపిల్లల కేరింతలతో సంతోషంగా గడిపారు. ప్రధాన వీధుల గుండా యువకులు పెద్ద ఎత్తున ఒక దగ్గర కూడుకొని హెూలీ సంబరాలను ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు యువకులు చిన్న పిల్లలు తదితరులు పాల్గొన్నారు.







## త్రిశూలం ప్రాణ ప్రతిష్టాపన జాతర మహెూత్సవంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి

సత్యమేవజయతేబినారాయణఖేడ్హెూలీ పండుగ జాతర మహెూత్సవం 250 టన్నుల యంత్ర తంత్ర త్రిశులం ప్రాణ ప్రతిష్టాపన కొండాపూర్ శివార్ సందూర్ తండా నారాయణఖేడ్ సంగారెడ్డి జిల్లా తెలంగాణ లో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణతో పాటు మహారాష్ట్ర కర్ణాటక జీల్లాల నుండి భక్తులు పాల్గొని శ్రీ శ్రీ శ్రీ జగదీశ్వర్ నంద్ మహారాజ్ గారి ఆశీస్సులు తీసుకున్నారు .ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ యువ గిరిజన నాయకులు కిషన్ నాయక్ రాథోడ్ దిశా కమిటీ సభ్యులు ప్రకాష్ రాథోడ్. జీవులా నాయక్. మాజీ ఎంపిటిసి పండరిరెడ్డి విష్ణు నాయక్. రాథోడ్ రాజు నాయక్. సురేష్ నాయక్. రవీందర్. లక్సమన్ తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ వర్సిటీ భూములపై గురి.. 400 ఎకరాలు విక్రయించనున్న రేవంత్ సర్కార్!

**రేవంత్ సర్కార్ తీరుపై విద్యార్థుల నిరసన**

**- సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వడంలేదని మండిపాటు**

**- అమ్మకం ఆపకుంటే 'చలో సెక్రటేరియట్'కు హెచ్చరిక**

**- పాలన చేతగాకే భూముల విక్రయం: విద్యార్థి నేతలు**




సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ దేశంలోనే ప్రతిష్ఠాత్మక యూనివర్సిటీగా ఖ్యాతిగాంచిం ది. సువిశాల ప్రాంగణంలో విద్యార్థులకు సకల సౌకర్యాలతో సేవలు అందిస్తున్నది. ఈ వర్సిటీ భూములను తెగనమ్మేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవడంపై విద్యార్థులు భగ్గుమంటున్నారు. ఏటా విద్యార్థుల సంఖ్య పెరగడంతో పాటు కొత్త కోర్సులు, పరిశోధనల విస్తరణ, ఇతరత్రా అవసరాల కోసం వర్సిటీని విస్తరించాల్సిన ప్రభుత్వం భూములను అమ్ముకుని సొమ్ము చేసుకునేందుకు సిద్ధమవడం సిగ్గుచేటని విమర్శిస్తున్నారు. ఈ మేరకు గురువారం విద్యార్థులు పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వం విక్రయించేందుకు గుర్తించిన భూముల వద్దకు వెళ్లి 'భూదోపిడీని అరికట్టండి%ొ% యూనివర్సిటీ భూములను తిరిగిచ్చేయండి' అంటూ బ్యానర్లు ప్రదర్శించారు. రేవంత్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

నాడు చంద్రబాబు.. నేడు రేవంత్‌రెడ్డి!

చంద్రబాబు సర్కారు హయాంలో 400 ఎకరాలను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ఐఎంజీ భారత్‌కు కేటాయించారు. నామమాత్రపు రేటుకు ఆ భూములను కట్టబెట్టారు. ఆ తర్వాత వచ్చిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం భూకేటాయింపును రద్దు చేసింది. దీంతో ఐఎంజీ భారత్ సంస్థ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. కొన్ని నెలల కిందట ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వచ్చింది. దీంతో ఈ భూములను అమ్మేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కసరత్తు మొదలుపెట్టింది.

భగ్గుమంటున్న విద్యార్థిలోకం

యూనివర్సిటీకి భూములను కార్పొరేట్ కంపెనీలకు అమ్మితే సహించేదిలేదని విద్యార్థులు హెచ్చరిస్తున్నారు. ఈ భూముల్లో గ్రానైట్ గుట్టలు, వృక్ష సంపద, వివిధ జాతుల జంతువులు, పక్షులు, నెమళ్ల పార్క్, చెరువులు ఉన్నాయని, వీటి వల్లనే యూనివర్సిటీ క్యాంపస్ ప్రత్యేక పర్యావరణాన్ని కలిగి ఉందని విద్యార్థులు తెలిపారు. ప్రకృతి సంపదను కాపాడాల్సిన ప్రభుత్వమే అమ్మకానికి పెట్టడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తంచేశారు. భవిష్యత్తులో హెచ్‌సీయూ దేశంలోనే అత్యుత్తమ క్యాంపస్‌గా ఎదగనుందని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో యూనివర్సిటీ భూములను కేసీఆర్ ప్రభుత్వం కాపాడుతూ వచ్చిందని, కానీ రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే విలువైన భూములపై కన్నేసి అమ్మడానికి సిద్ధమవుతున్నదని నిప్పులుచెరిగారు.

అమ్మకం ఆపకపోతే ఆందోళన తప్పదు

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని వేలం వేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి. కేంద్రం ప్రభుత్వరంగ సంస్థలను, రాష్ట్ర ప్రభుత్వం వర్సిటీ భూములను కార్పొరేట్‌లకు అమ్ముతున్నది. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే పెద్దఎత్తున ఆందోళన చేపడుతాం. పాలన చేతగాకనే భూముల అమ్మకం

హెచ్‌సీయూ భూముల వేలం ఆపకుంటే నిరసనలు ఉధృతం చేస్తాం. వర్సిటీలో విద్యార్థుల సంఖ్య ఏటా పెరుగుతున్నది. ఇందుకు అనుగుణంగా రీసెర్చ్ సెంటర్లు, హాస్టల్ భవనాలను నిర్మించేందుకు మరింత భూమి అవసరమవుతుంది. ఈ సౌకర్యాలు కల్పించాల్సిన ప్రభుత్వమే భూములను అమ్ముకోవడం సిగ్గుచేటు. పాలన చేతగాకనే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వర్సిటీ భూములను కార్పొరేట్ కంపెనీలకు అమ్మాలని నిర్ణయించింది. ఇలాంటి చర్యలను ఆపకుంటే ఆందోళనలు కొనసాగిస్తాం. సీఎం స్పందించకుంటే త్వరలో చలో సెక్రటేరియట్ చేపడతాం. వర్సిటీల భూములకు చట్టబద్ధత కల్పించాలిసీఎం రేవంత్ పర్యావరణాన్ని ధ్వంసం చేసి, హైదరాబాద్‌ను కాంక్రీట్ సిటీగా మార్చేందుకు కుట్రకు పాల్పడుతున్నారు. హెచ్‌సీయూ దక్షణాదిలోనే అత్యంత పెద్ద వర్సిటీగా మారబోతున్నది. ఇప్పటికే వర్సిటీకి చెందిన కొంత భూమిని ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించుకున్నారు. ఇప్పుడు ప్రభుత్వం ఏకంగా అమ్మకానికే పెట్టడం దుర్మార్గమైన చర్య. హెచ్‌సీయూ భూముల అమ్మకం ఆపకుంటే ఆందోళనలు తీవ్రతరం చేసి, ప్రభుత్వానికి బుద్ధిచెప్తాం. పర్యావరణవేత్తలతో కమిటీ ఏర్పాటు చేసి ఇక్కడున్న బయోడైవర్సిటీపై స్టడీ చేయాలి. తెలంగాణలోని అన్ని యూనివర్సిటీల భూములకు చట్టబద్ధత కల్పించాలి.

## పని ఒత్తిడితో నిద్రకు దూరమవుతున్న టెకీలు, వ్యాపారవేత్తలు

**శాతం మంది వ్యాపారవేత్తలు రాత్రి సమయాల్లో పీడకలలు, ఒత్తిడి, పర్యావరణ దుష్ప్రభావాలు వల్ల నిద్రలేమితో బాధపడుతున్నారు.**

**- 83 శాతం మంది పడుకునే ముందు ఫోన్లు వాడుతున్నారు. దాని వల్ల వారి నిద్ర నాణ్యత తగ్గుతున్నదని గుర్తించారు.**

**- ప్రతి ఇద్దరు వ్యాపారవేత్తల్లో ఒక్కరు తీవ్ర స్థాయిలో మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు.**

**- వారు ఆరు గంటలకంటే తక్కువసేపు నిద్రపోవడంతో, ఉత్పాదకత తగ్గిపోతున్నది**

**- నిద్ర లేమి వల్ల తమ వ్యక్తిగత, ఉద్యోగ జీవితాలపై తీవ్ర ప్రభావాలు పడుతున్నాయని 80 శాతం ప్రొఫెషనల్స్ వెల్లడించారు**



సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : దేశంలోని 55 శాతం మంది టెకీలు, వ్యాపారవేత్తలు నిద్రలేమితో బాధపడుతున్నారు. పని ఒత్తిడితో ఆయా రంగాలవారు నిద్రకు దూరమవుతున్నారని 'టై గ్లోబల్ అండ్ హార్ట్‌ఫుల్‌నెస్' సంస్థ నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. ప్రపంచ నిద్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఢిల్లీ, ముంబై, హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, పుణె నగరాలకు చెందిన 260 మంది వ్యాపారవేత్తలు, స్టార్టప్ వ్యవస్థాపకులు, టెక్ ప్రొఫెషనల్స్ సర్వే చేశారు. పని ఒత్తిడి, ఆర్థిక అనిశ్చితి, ఎక్కువ సమయాలు పనిచేయడం వల్ల నిద్రకు దూరమవుతున్నట్టు వారు పేర్కొన్నారు. కేవలం నిద్ర లేకపోవడంతోనే ఉత్పాదకత, ఏకాగ్రత, ఉద్యోగ సంబంధిత పనులు సమర్థవంతంగా చేయలేకపోతున్నట్టు 80 శాతం మంది వివరించారు.

సర్వేలో గుర్తించిన ఆసక్తికర అంశాలు

## ప్రజల తరుపున కోర్టులో కేసు వేయవచ్చునా ?



సత్యమేవ జయతే - సంగారెడ్డి సంగారెడ్డి : సాధారణంగా ఎవరికైతే నష్టం జరిగిందో, ఎవరి ఆస్తికి నష్టం కలిగిందో, ఎవరి హక్కులు భంగమయ్యాయెూ వారే కేసు పెట్టాలి. ఎవరికో ఎక్కడో అన్యాయం జరిగితే ఎవరో కేసు పెట్టడానికి లేదు. కాని ఇపుడు పద్ధతి మారింది. ఎవరికైనా ఎక్కడై నా అన్యాయం జరిగితే వారి తరఫున మీరు కేసు పెట్టవచ్చు. ఆన్యాయం జరిగింది పేదలకు కావడం వల్ల, వారు న్యాయవాదిని పెట్టుకొని కేసు కొట్లాడలేరు కాబట్టి వారి తరఫున ఎవరైనా కేసు దాఖలు చేయవచ్చు. ఎవరైనా వ్యక్తి లేదా సంఘం, సంస్థ ఈ విధంగా కేసు పెట్టవచ్చు. అలాగే ఒక వ్యక్తి తరఫున కేసు పెట్టవచ్చు, లేదా కొందరు ప్రజల తరఫున లేదా సంస్థ తరఫున కేసు పెట్టవచ్చు. 'నీకేమి సంబంధం ? అసలు వాళ్ళు లేరే అని కేసు కొట్టిపారేయడానికి వీల్లేదు. అటువంటి కేసులకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి అంటున్నది సుప్రీంకోర్టు .ఇటీవల ఇటువంటి కేసులు ఎక్కువగా పడు తున్నాయి

.

**విక్రమ్ బత్తులసంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులూ ..**

# గ్రీన్ కార్డు ఉన్నా తరిమేస్తాం..!

## - తేల్చేసిన అమెరికా

## ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్..!!



సత్యమేవ జయతే - అమెరికా అమెరికా : అమెరికాలో ఇప్పటివరకూ అక్రమంగా వలస వచ్చి ఉంటున్న వారిపై ఉరుముతున్న ట్రంప్ సర్కార్ ఇప్పుడు గ్రీన్ కార్డు దారులపైనా కత్తి దూస్తోంది. గ్రీన్ కార్డు ఉన్నంత మాత్రాన అమెరికాలో శాశ్వతంగా ఉండొచ్చన్న గ్యారంటీ లేదని తేల్చేసింది. ఈ మేరకు అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సంచలన ప్రకటన చేశారు. దీంతో ఇప్పటివరకూ గ్రీన్ కార్డు కోసం ప్రయత్నాలు చేస్తున్న వారితో పాటు ఇప్పటికే గ్రీన్ కార్డు కలిగిన వారి గుండెల్లోనూ రైళ్లు పరుగెడుతున్నాయి. గ్రీన్ కార్డు ఉన్నంత మాత్రాన వలసదారులకు అమెరికాలో శాశ్వతంగా ఉండే హక్కు లభిస్తుందన్న గ్యారంటీ లేదని ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తాజాగా తేల్చిచెప్పేశారు. దీంతో ఈ కార్డుల చెల్లుబాటుపై కొత్త అనుమానాలు మొదలయ్యాయి. అమెరికాలో ప్రస్తుతం గ్రీన్ కార్డులు శాశ్వత నివాస గుర్తింపుకు చిహ్నంగా ఉన్నాయి. విదేశీయులకు అమెరికాలో నివసించేందుకు, పని చేసుకునేందుకు ఇవి అవకాశం కల్పిస్తున్నాయి. కానీ ఇప్పుడు జేడీ వాన్స్ ప్రకటనతో ఇకపై అలాంటి గ్యారంటీ ఏమీ లేదని తేలిపోయింది. గ్రీన్ కార్డులపై శాశ్వత నివాసం అని ఉన్నంత మాత్రాన వారు శాశ్వతంగా ఇక్కడే ఉండేందుకు గ్యారంటీ లేదని జేడీ వాన్స్ తన ప్రకటనలో తెలిపారు. ఇది ప్రాథమికంగా వాక్ స్వాతంత్ర్యానికి సంబంధించినది కాదని, ఇది జాతీయ భద్రత గురించి అని వ్యాఖ్యానించారు. కానీ అమెరికన్ ప్రజలుగా మన జాతీయ సమాజంలో ఎవరిని చేరాలని నిర్ణయించుకుంటామనే దాని గురించి కూడా ఇది చాలా ముఖ్యమైనది అని ఫాక్స్ న్యూస్‌లో “ది ఇంగ్రాహం యాంగిల్” హోస్ట్ లారా ఇంగ్రాహంకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. విదేశాంగ కార్యదర్శి, అధ్యక్షుడు ఈ వ్యక్తి అమెరికాలో ఉండకూడదని నిర్ణయించుకుంటే, వారికి ఇక్కడ ఉండటానికి చట్టపరమైన హక్కు ఉండదని జేడీ వాన్స్ తేల్చిచెప్పేశారు. కొలంబియా విశ్వవిద్యాలయంలో గత వసంతకాలంలో ఇజ్రాయెల్-హమాస్ యుద్ధానికి వ్యతిరేకంగా జరిగిన నిరసనలలో పాల్గొన్నందుకు అరెస్టు చేసిన కొలంబియా విశ్వవిద్యాలయ గ్రాడ్యుయేట్ విద్యార్థి మహమూద్ ఖలీల్ అరెస్టుపై స్పందిస్తూ వాన్స్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఖలీల్ గ్రీన్ కార్డ్‌ను ట్రంప్ ప్రభుత్వం రద్దు చేసిందని అతని న్యాయవాది చెప్పారు, కానీ విచారణ జరిగే వరకు అతన్ని బహిష్కరించే తక్షణ ప్రయత్నాన్ని న్యూయార్క్ ఫెడరల్ జడ్జి జెస్సీ ఫర్మాన్ అడ్డుకున్నారు. వాస్తవానికి నేరపూరిత కార్యకలాపాలు, దేశం నుండి ఎక్కువ కాలం గైర్హాజరు కావడం లేదా ఇమ్మిగ్రేషన్ నిబంధనలను పాటించడంలో వైఫల్యం వంటి కొన్ని పరిస్థితులలో గ్రీన్ కార్డ్‌ను రద్దు చేయడానికి అమెరికా చట్టాలు అనుమతిస్తున్నాయి.

# ఘనంగా హోలీ ఉత్సవాలు వేడుకలు



శుక్రవారం రోజు హోలీ పండుగ సందర్భంగా సత్యమేవ జయతే - ములుగు ములుగు : ములుగు జిల్లా కేంద్రంలో హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ అల్లం అప్పయ్య మా బావగారు మరియు ములుగు ఎస్పి వెంకటేశ్వర్లు గారు గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ మరియు జర్నలిస్టులు ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ములుగు జిల్లా కేంద్రంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి డీజే సాంగ్స్ ఆధ్వర్యంలో హోలీ ఉత్సవాలు వేడుకలు ఘనంగా పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగినది అని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ హోలీ వేడుకలు ములుగు జిల్లా ప్రజలందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్న మీ ముంజాల బిక్షపతి గౌడ్ ములుగు జిల్లా మంత్రివర్యులు సీతక్క గారికి ములుగు జిల్లా కలెక్టర్ గారికి ములుగు జిల్లా ఎస్పీ గారికి హోలీ శుభాకాంక్షలు తెలియజేస్తున్న ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ హోలీ సందర్భంగా ముంజల మాట్లాడుతూ హోలీ వేడుకలు జిల్లా కేంద్రంలో ప్రశాంతంగా జరిగినాయి ప్రశాంత వాతావరణంలో ప్రజలందరూ హోలీ పండుగను సాంప్రదాయ నడుమ ఘనంగా జరుపుకున్నారు ప్రకృతి సహజ సిద్ధమైన రంగుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది జిల్లా ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ తెలిపారు అందరినీ ఒకచోటకు చేర్చి ములుగు జిల్లా ప్రజలందరి లో సంతోషం నింపాలని అందరి జీవితాల్లో వెలుగు నింపాలని ముంజాల అన్నారు హోలీ పండుగను భారతదేశంలోనే కాకుండా నేపాల్ బంగ్లాదేశ్ ఇతర దేశాలలో కూడా పెద్ద ఎత్తున వైభవంగా హోలీ పండుగను ఘనంగా జరుపుకుంటారని హోలీ పండుగ సందర్భంగా జిల్లా కేంద్రంలో ఆయన అన్నారు ఈరోజు జరిగిన హోలీ వేడుకల్లో నాయకులు నాయకపోడు జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్ దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోయిల మహేష్ టిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆదివాసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు అన్నవరం రవికాంత్ మంకిడి రవి ఉపాధ్యాయ సంఘం జేఏసీ ములుగు జిల్లా అధ్యక్షులు మధు సుదన్ తెలంగాణ ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు గుల్ల గట్టు సంజీవ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు బాబురావు గారు ఆదివాసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు అన్నవరం రవికాంత్ జర్నలిస్టు సంఘ నాయకులు భూక్య సునీల్ గుండ్ల రాజు గాదం దేవేందర్ కుమార్ పాండ్యా ఉపాధ్యాయ సంఘం ములుగు జిల్లా నాయకులు బాణాల సుధాకర్ ప్రజాసేన రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ కంటి రమేష్ వర్మ సీతక్క పిఏ లక్కీ బొమ్మ కంటి రమేష్ విశ్వబ్రాహ్మణ సంఘం ములుగు జిల్లా ఎల్కతుర్తి రాజన్న ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు అశోక్ మాజీ ఎంపిటిసి తిరుపతిరెడ్డి ఉపాధ్యాయ సంఘం నాయకులు రహీముద్దీన్ తదితరుల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో డీజే పాటలతో ఘనంగా నిర్వహించిన ములుగు జిల్లా ప్రజా సంఘాల నాయకులు.

# ఉపాధి కూలీలకు కనీస వసతులు కరువు..



సత్యమేవ జయతే - కందుకూరు

కందుకూరు : పని జరిగే ప్రదేశంలో ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండుటెండలకు పనులు చేయలేక తల్లడిల్లిపోతున్నారు. ముఖ్యంగా వేసవి కాలంలో సేద తీర్చడానికి టెంట్లు, తాగునీరు, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలి. కానీ వీటన్నింటిని ఏర్పాటు చేయడం లేదని, అసలు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూలీలు చస్తే చావని కానీ, తమకు ఎందుకులే అన్నట్లుగా అధికారులు మొండిగా వ్యవహరిస్తున్నారని వారు మండిపడ్డారు. కనీసం తాగు నీటి సౌకర్యం కల్పించడం లేదన్నారు. తాగునీళ్లను కూడా ఇంటి వద్ద నుంచే తెచ్చుకుంటున్నామని కూలీలు వాపోయారు. వేసవి ప్రారంభంలోనే ఉష్ణోగ్రతలు ఎక్కువ ఉండడంతో ఎక్కడ వడదెబ్బ తగులుతుందోనని భయం కూలీలను వెంటాడుతుంది. గతంలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కూలీల సేద తీర్చడానికి టెంట్లను ఏర్పాటు చేసింది. వీటిని ప్రభుత్వం నిలిపి వేసింది. మెడికల్ కిట్లను పంపిణీ సైతం నిలిపి వేసింది. కిట్లలో దూది, అయోడిన్, బ్యాండేజ్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉండేవి. ప్రస్తుతం వాటన్నిటిని నిలిపివేయడంతో కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే ప్రభుత్వం కనీస సౌకర్యాలు కల్పించాలని కూలీలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని ఎండగడుతున్నారు.

## వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంది.



ఎండాకాలం కూలీలు వడదెబ్బకు గురై ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని తప్పనిసరిగా జాగ్రత్త తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. అందుకే కూలీలు ఉదయం 11 గంటల వరకు పనులు ముగించుకోవాలి. తలకు ఎండ తగలకుండా టవల్ చుట్టుకోవాలి. నిమ్మరసం, మజ్జిగ లాంటివి ఎక్కువ తీసుకోవాలి. తెల్లటి కాటన్ దుస్తులు వేసుకోవాలి. ఎండకు వడదెబ్బకు గురైతే ప్రాణాపాయ పరిస్థితులు ఎదుర్కోక తప్పదు.

డాక్టర్ పద్మావతి, కందుకూరు, ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్

## మెడికల్ కిట్లు అందజేస్తాం.



ఉపాధి హామీ కూలీలకు తాగునీరు సరఫరా చేసే బాధ్యత గ్రామ పంచాయతీలకు అప్పగించింది. పని ప్రదేశంలో నీడ కోసం ఏర్పాటు చేసే టెంట్లను ప్రభుత్వం నిలిపి వేసింది. పని ప్రదేశంలో మెడికల్ కిట్లను అందుబాటులో ఉండే విధంగా చూస్తాం. ప్రథమ చికిత్సకు అవసరమయ్యే సామాగ్రిని అందిస్తాం. ఎండల నుంచి రక్షణ కల్పించడానికి ఓఆర్ఎస్ పాకెట్లను అందజేస్తాం.

రవీందర్ రెడ్డి, ఏపీఎం కందుకూర్

## పండుగ రోజు కూడా రాజకీయం చేస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు..



సత్యమేవ జయతే - రాజన్న సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల : శుక్రవారం రోజు బిఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు గారి మాటలను తీవ్రంగా ఖండిస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారి దిష్టిబొమ్మను దహనం చేయడం మీకు ఎంతవరకు న్యాయం ఎందుకంటే గతంలో మీరు 10 సంవత్సరాలు ప్రభుత్వం నడిపించారు మరి అప్పుడు ప్రతిపక్ష నాయకులను సస్పెండ్ ఎంతమందిని అసెంబ్లీ నుండి బయటకు పంపించారు తెలంగాణ రాష్ట్రానికి తెలుసు అట్లాగే నియంత్రణ పాలన మీరు కొనసాగించారు రైతులకు నీళ్లు ఇవ్వలేరని ఇప్పుడు మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు గారు మరి రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న తొమ్మిదవ ప్యాకేజీ కింద అప్పుడు మీరు అప్పర్ మానేరు మీరు ఎందుకు నింపలేరని రాజన్న సిరిసిల్ల జిల్లా రైతులు ప్రశ్నిస్తున్నారు ఒకసారి మీరు ఆత్మ పరిశీలన చేసుకోవాలని కోరుతున్నాం.. అట్లాగే ఈరోజు మీరు వేస్తున్న ఈ గంతులు ఆ పాటలు ఇటువంటి శాస్టల్ వల్లనే మిమ్మల్ని ప్రజలు ప్రభుత్వం నుండి బయటకు పడేశారు ఇప్పటికైనా కొంచెం బుద్ధి తెచ్చుకొని ప్రజల పక్షాన మీరు ప్రతిపక్షం కాబట్టి ప్రజల సమస్యలను ప్రజాపాలన ప్రభుత్వానికి స్పష్టంగా చెప్పాలని ఇంకొకసారి రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని అలాగే మిగతా మంత్రుల పైన గాని ఎటువంటి పిచ్చి పిచ్చి వాక్యాలు చేసినా ఊరుకునేది లేదు ఖబర్దార్.. జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్.. ఇట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్...

## వరకట్నపు వేధింపులు తాళలేక మహిళ ఆత్మహత్య



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : వరకట్నం వేధింపులు తాళలేక ఓ మహిళ ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. అత్తాపూర్ పాండురంగ నగర్‌లో నివాసముండే వీరిశెట్టికి ఒక కుమారుడు నాగేష్ శెట్టి, కుమార్తెలు సారిక, స్వప్న ఉన్నారు. పెద్ద కుమార్తె సారిక పెళ్లి అయిపోగా చిన్న కుమార్తె స్వప్నను కర్ణాటకకు చెందిన అమ్రేష్‌కు ఇచ్చి 2022లో వివాహం జరిపించారు. వీరికి ఒక కుమార్తె ఉంది. కాగా ఇంతా కాలం బాగానే ఉన్నా అమ్రేష్ స్వప్నను అదనపు కట్నం కోసం వేధించడం మొదలుపెట్టాడు. పలుమార్లు అమ్రేష్‌కు స్వప్న తల్లిదండ్రులు, బంధువులు నచ్చజెప్పిన వినకుండా ఆమెను వేధిస్తున్నాడు. ఈ వేధింపులు తాళలేక స్వప్న ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఇది గమనించిన అమ్రేష్ వెంటనే వారి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. వెంటనే వీరిశెట్టి, నాగేష్ శెట్టిలు అక్కడికి చేరుకోని పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు. స్వప్న అన్న నాగేష్ శెట్టి ఇచ్చిన ఫిర్యాదు వరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## సహభావన టౌన్‌షిప్‌లో ఘనంగా హోలీ సంబురాలు..





సత్యమేవ జయతే - సికింద్రాబాద్ సికింద్రాబాద్ : నాగోల్ బండ్లగూడ పరిధిలోని సహభావన టౌన్‌షిప్ బీ బ్లాక్‌లో హోలీ సంబురాలు ఫుల్ జోష్‌తో జరిగాయి. బీ బ్లాక్‌లోని మహిళలు, పిల్లలు హోలీ విషెస్ చెప్పుకుంటూ.. సంబురాల్లో మునిగి తేలారు. పిల్లలు, పెద్దలు అంతా కలిసి ఆనందోత్సాహాలతో రంగుల పండుగ చేసుకున్నారు. బీ బ్లాక్‌కు చెందిన మహిళలు, పురుషులు, చిన్నారులు ఒకరికొకరు రంగులు చల్లుకుని ఎంజాయ్ చేశారు. డీజే పాటలు పెట్టుకుని నృత్యాలు చేశారు.

## ట్రాఫిక్ చలానా ఎలా వేస్తారంటూ దూషణలు.. వ్యక్తిపై కేసు నమోదు



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : తన బైక్‌కు ఎలా చలానా వేస్తారంటూ ట్రాఫిక్ పోలీసు విభాగం నిర్వహిస్తున్న యాప్‌లో అత్యంత తీవ్రమైన పదజాలంతో దూషించిన వ్యక్తిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. రామంతపూర్‌లోని సత్యానగర్ కాలనీలో నివాసం ఉంటున్న ఎర్ర నర్సింహులు పేరుతో ఉన్న పల్సర్ బైక్‌కు ఇటీవల రాంగ్ పార్కింగ్ పేరుతో ట్రాఫిక్ చలానా పడింది. దీంతో రాంగ్ చలానా వేశారంటూ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించే 'రిపోర్ట్ అస్' యాప్‌లో నర్సింహులు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదులో భాగంగా అత్యంత అసభ్యకరమైన భాషలో బూతులు తిట్టడంతోపాటు, తాను రాంగ్ పార్కింగ్ చేయలేదని మెసేజ్‌లో పేర్కొన్నాడు.
కాగా ఈ ఫిర్యాదును పరిశీలించిన ట్రాఫిక్ హెూంగార్డు మెహతాబ్ అహ్మద్ చలానా సరైనదే అని తేల్చారు. రాంగ్ పార్కింగ్‌లో బైక్ పార్క్ చేయడమే కాకుండా రిపోర్ట్ అస్ యాప్‌ను ఉపయోగించుకుని తప్పుడు ఫిర్యాదు చేయడం, బూతులతో మెసేజ్‌లు పెట్టడం ద్వారా ప్రభుత్వ ఉద్యోగి విధులను అడ్డుకునేందుకు యత్నిస్తున్న నర్సింహులు మీద చర్యలు తీసుకోవాలని బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లోని ట్రాఫిక్ ఈ చలానా విభాగం ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శనివారం బంజారాహిల్స్ పోలీసులు నిందితుడిపై బీఎన్ఎస్ 223(ఏ), 224, 351(2),(3), 352తో పాటు ఐటీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పాలతో శుభ్రం!



సత్యమేవ జయతే – చర్మ రహస్యాలు చర్మాన్ని శుద్ధి చేయడానికి పాలు మంచి సాధనంగా ఉపయోగపడతాయి. క్లెన్సింగ్ మిల్క్ స్థానంలో నేరుగా పాలనే వాడవచ్చు. అందుకోసం కొద్దిగా పాలను తీసుకుని అందులో దూదిని ముంచాలి. దానితో ఎక్కడైతే మేకప్ ఎక్కువగా వేస్తామో లేదా జిడ్డు అధికంగా ఉంటుందో ఆ ప్రాంతమంతా సున్నితంగా అద్దాలి. ఆ తర్వాత తుడిచేయాలి. మేకప్ లేదా క్రీముల వాడకం వల్ల మూసుకుపోయిన చర్మ రంధ్రాలను పాలు శుభ్రం చేస్తాయి. చర్మాన్ని తేమగా ఉంచేందుకూ సాయపడతాయి.(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

## బెండకాయల నీళ్లను ఇలా తయారు చేసి తాగండి.. అధిక బరువు మంచులా కరిగిపోతుంది..!



సత్యమేవ జయతే – హెల్త్ టిప్స్
బెండకాయలను మనం తరచూ తింటూనే ఉంటాం. వీటితో తయారు చేసే వేపుడు ఎంతో రుచిగా ఉంటుంది. టమాటాలతో కలిపి కూడా వీటిని వండి తింటారు. బెండకాయలతో పులుసు కూడా చేస్తుంటారు. బెండకాయలు ఎంతో రుచిగా ఉంటాయి. కనుకనే వీటితో తయారు చేసే కూరలను చాలా మంది ఇష్టంగా తింటుంటారు. అయితే మీకు తెలుసా..? బెండకాయలతో నీళ్లను తయారు చేసి తాగితే బరువు తగ్గవచ్చు. పోషకాహార నిపుణులు ఇదే విషయాన్ని చెబుతున్నారు. బెండకాయలలో ఫైబర్‌తోపాటు అనేక యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి బరువు తగ్గేందుకు ఎంతగానో దోహదపడతాయి. బెండకాయలను తినడం వల్ల జీర్ణ ఎరుగుతుంది

ఫైబర్ ఎక్కువ..

షుగర్ లెవల్స్‌ను తగ్గించడంలోనూ బెండకాయలు అద్భుతంగా పనిచేస్తాయి. డయాబెటిస్‌ను నియంత్రణలో ఉంచుతాయి. బెండకాయలను తింటే శరీర మెటబాలిజం పెరుగుతుంది. 100 గ్రాముల బెండకాయలను తింటే సుమారుగా 33 క్యాలరీల శక్తి మాత్రమే లభిస్తుంది. అందువల్ల బరువు తగ్గాలనుకునే వారు తప్పనిసరిగా బెండకాయలను ఆహారంలో భాగం చేసుకోవాలి. బెండకాయల్లో సాల్యుబుల్ ఫైబర్ ఉంటుంది. ఇది ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావనను కలగజేస్తుంది. ఆకలి త్వరగా అనిపించదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది. బెండకాయల నీళ్లను తాగడం వల్ల అందులో ఉండే జిగురు వంటి పదార్థం మన పొట్టలో కడుపు నిండిన భావనను కలగజేస్తుంది. దీంతో ఆకలిగా అనిపించదు. ఇతర ఆహార పదార్థాలను తినము. దీని వల్ల బరువు తగ్గడం తేలికవుతుంది.

– యాంటీ ఆక్సిడెంట్లు అధికం..

బెండకాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ముఖ్యంగా వీటిల్లో పాలిఫినాల్స్ అధికంగా ఉంటాయి. ఇవి మెటబాలిజంను మెరుగు పరుస్తాయి. మెటబాలిజం మెరుగు పడితే శరీరంలో క్యాలరీలు సులభంగా ఖర్చవుతాయి. దీంతో కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బెండకాయలను తింటే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణక్రియ సరిగ్గా ఉంటుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు బెండకాయలు దోహదం చేస్తాయి. ఇక అధిక బరువును తగ్గించుకునేందుకు గాను బెండకాయల నీళ్లను ఎలా తయారు చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.

– ఇలా తయారు చేయాలి..4 లేదా 5 బెండకాయలను తీసుకోవాలి. 1 గ్లాస్ నీళ్లు, 1 టీస్పూన్ నిమ్మరసం, 1 టీస్పూన్ తేనెను తీసుకోవాలి. బెండకాయలను బాగా కడిగి చివర్లను కట్ చేయాలి. అనంతరం వాటిని పొడవుగా మధ్యలోకి చీరుకోవాలి. అలా చీరిన ముక్కలను గ్లాస్ నీటిలో వేసి రాత్రంతా నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం బెండకాయ ముక్కలను తీసేయాలి. ఈ నీళ్లను తాగితే శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్లు సైతం బయటకు పోతాయి. రోగాల నుంచి శరీరం సురక్షితంగా ఉంటుంది. ఈ విధంగా బెండకాయల నీళ్లు మనకు ఎంతగానో దోహదం చేస్తాయి.

## స్పష్టమైన కారణం లేకుండా జగదీష్ రెడ్డి ని సస్పెండ్ చేయడం హేయమైనా చర్య....

### జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయడం పట్ల,అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపిన జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు గారు



సత్యమేవ జయతే – గద్వాల్ జోగులాంబ లి కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం ను అడ్డుకున్న పోలీసులు...
గద్వాల్ జోగులాంబ : మాజీ మంత్రి,సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి గారిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేసినందుకు,కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామిక వైఖరికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపు మేరకు గద్వాల నియోజకవర్గం పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు గారి ఆధ్వర్యంలో గద్వాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ గారి విగ్రహం ముందు నిరసన చేపట్టారు... కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వము దిష్టిబొమ్మను దహనం చేసే కార్యక్రమంలో పోలీసులు అడ్డుకున్నారు... అంతక ముందు, అంబేద్కర్ విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి,బాసు హనుమంతు నాయుడు పూల మాల,వేసి నివాళులర్పించారు...
లి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..
పోలీసులు నిరసనకు అనుమతి ఇవ్వకుండా మాకు అడ్డుపడ్డారు అని అన్నారు..'పేరుకేమో ప్రజాపాలన అని గొప్పలు చెప్పుకొంటూ.. ప్రజల తరపున మాట్లాడే మా పార్టీ సభ్యుల గొంతు నొక్కడం ఏమిటి' అని ప్రశ్నించారు.తెలంగాణ శాసనసభలో ప్రజాస్వామ విలువలకు పాతరేస్తూ నిరాధార ఆరోపణలతో బీఆర్ఎస్ శాసన సభ్యుడు జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయటం దారుణమని ఆగ్రహం వ్యక్తంచేశారు. అనని మాటలు అన్నట్టు ఆరోపించి అబద్ధాల ఆధారంగానే జగదీశ్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం సస్పెండ్ చేసిందని మండిపడ్డారు. బడ్జెట్ సమావేశాల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఉంటే కాంట్రాక్టులు,కమీషన్లు,ఢిల్లీకి పంపుతున్న మూటల విషయాలు ప్రజలకు తెలుస్తాయనే భయంతోనే తమ పార్టీ ఎమ్మెల్యేల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని దెప్పిపొడిచారు.పథకం ప్రకారమే జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ అని విమర్శించారు. 'ప్రశ్నిస్తే కేసులు,అక్రమ అరెస్టులు,సభలో ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే గొంతు నొక్కటం,సస్పెండ్ చేయటం ఇదేనా ప్రజా పాలన?' అని నిలదీశారు...
ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు మోనేష్,బీచుపల్లి,శ్రీరాములు,గంజిపేట రాజు,తిరుమలేష్,తిమ్మప్ప గౌడ్,ముని మౌర్య,గోవర్ధన్,ఆటో ముక్బాల్,వసుంధర,రమేష్,వీరేష్ గౌడ్,గంగాధర్,చిన్న,వెంకటేష్,జమాన్నబతకన్నా,ఇమ్మనేయులు,ఆంజనేయులు,అనిల్,సురేందర్,కామేష్ మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు....

## అనంత్ అంబానీ పెళ్లిలో మా వజ్రం పోయింది..! తెగ బాధపడిపోతున్న హీరోయిన్..

కిమ్ 1980 అక్టోబర్ 21న అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో జన్మించారు. 44 ఏళ్ల కిమ్ ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రజాదరణ పొందారు. ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రపంచంలో అత్యధికంగా ఫాలోవర్లు ఉన్న సెలబ్రిటీలలో ఒకరు. కిమ్ తన సంపదతో అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ఆమె రూ.1255 కోట్ల విలువైన ప్రైవేట్ జెట్, రూ.500 కోట్ల విలువైన ఇల్లు ఉన్నాయి. నివేదికల ప్రకారం, అతని నికర విలువ రూ. 14 వేల కోట్లకు పైగా ఉంటుందని సమాచారం. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత, ప్రపంచంలోని అత్యంత ధనవంతులలో ఒకరైన ముఖేష్ అంబానీ, నీతా అంబానీల చిన్న కుమారుడు అనంత్ అంబానీ వివాహం గత సంవత్సరం జరిగింది. అనంత్ అంబానీ %-% రాధిక మర్చంట్ దంపతుల వివాహం జూలై 12, 2024న ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో ఎంతో అట్టహాసంగా జరిగింది. తన చిన్న కుమారుడు అనంత్ అంబానీ వివాహం కోసం ముఖేష్ అంబానీ ఫ్యామిలీ డబ్బుని నీళ్లలా ఖర్చు చేశారనే వార్తలు అనేకం వైరల్ అయ్యాయి.. ఈ గ్రాండ్ వివాహానికి భారతదేశం, విదేశాల నుండి కూడా అనేక మంది ప్రముఖ వ్యక్తులు అంబానీ అతిథులుగా హాజరయ్యారు. అనంత్ అంబానీ, రాధిక మర్చంట్ వివాహానికి బాలీవుడ్ నుండి హాలీవుడ్ వరకు ప్రముఖులు పెద్ద సంఖ్యలో విచ్చేశారు. ప్రపంచ ప్రఖ్యాత ఫ్యాషన్ ఇన్ఫ్లుయెన్సర్, నటి కిమ్ కర్దాషియాన్, ఆమె అక్క ఖ్లో కర్దాషియాన్ హాజరయ్యారు. ఈ గ్రాండ్ వెడ్డింగ్ కు సంబంధించి ఆయన ఇప్పుడు ఒక పెద్ద విషయాన్ని బయటపెట్టారు.

ముఖేష్ అంబానీ తన కొడుకు వివాహానికి అమెరికాకు చెందిన ప్రముఖ టీవీ స్టార్ కిమ్ కర్దాషియాన్‌ను కూడా ఆహ్వానించారు. ఈ గ్రాండ్ వివాహానికి కిమ్ కర్దాషియాన్ తన చెల్లెలు ఖ్లో కర్దాషియాన్‌తో కలిసి వచ్చింది. గత సంవత్సరం వారు అనంత్ అంబానీ, రాధిక మర్చంట్ వివాహానికి హాజరయ్యేందుకు భారతదేశానికి వచ్చారు. ఈ



గ్రాండ్ వెడ్డింగ్ కు సంబంధించి ఇప్పుడు వారు షాకింగ్ విషయాన్ని బయటపెట్టారు. అంబానీ పెళ్లి సమయంలో తన వజ్రం పోయిందని కిమ్ చెప్పింది. అంబానీ పెళ్లి సమయంలో తన వజ్రం పోయిందని కిమ్ చెప్పారు.
కిమ్ కర్దాషియాన్ 'ది కర్దాషియన్స్' షో ద్వారా వార్తల్లో నిలిచారు. ఇటీవల కర్దాషియానుషులు ఇన్‌స్టాగ్రామ్‌లో దీనికి సంబంధించిన కొత్త ప్రోమోను షేర్ చేశారు. ఇందులో రాధిక, అనంత్ వివాహానికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు చూపించారు. అనంత్–రాధిక వివాహంలో కిమ్ చాలా ఎంజాయ్ చేసింది. అనంత్, రాధిక వివాహ సమయంలో కిమ్ వేర్వేరు వేడుకలకు వేర్వేరు దుస్తులు ధరించింది. ఆమె భారతీయ దుస్తులలో కూడా కనిపించింది. భారతదేశ పర్యటన సందర్భంగా, అంబానీ వివాహంలో బాలీవుడ్ నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్‌తో కూడా కలిశారు. ఆమెతో తన ఫోటోలను కూడా సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఆమెను 'క్వీన్' అని పిలిచారు. కిమ్, ఖ్లో ముంబైలోని ఇస్కాన్ ఆలయాన్ని కూడా సందర్శించారు. కిమ్ పిల్లలకు ఆహారం వడ్డిస్తున్న ఫోటోలు కూడా బాగా వైరల్‌గా మారాయి.
%కిమ్ 1980 అక్టోబర్ 21న అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో జన్మించారు. 44 ఏళ్ల కిమ్ ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రజాదరణ పొందారు. ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రపంచంలో అత్యధికంగా ఫాలోవర్లు ఉన్న సెలబ్రిటీలలో ఒకరు. కిమ్ తన సంపదతో అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ఆమె రూ.1255 కోట్ల విలువైన ప్రైవేట్ జెట్, రూ.500 కోట్ల విలువైన ఇల్లు ఉన్నాయి. నివేదికల ప్రకారం, అతని నికర విలువ రూ. 14 వేల కోట్లకు పైగా ఉంటుందని సమాచారం

## నాన్ వెజ్‌ను పూర్తిగా నిషేధించిన ప్రపంచంలోనే మొట్టమొదటి నగరం.. మనదేశంలోనే ఉందని తెలుసా?

నాన్ వెజ్‌ను పూర్తిగా నిషేధించిన ప్రపంచంలోనే మొట్టమొదటి నగరం.. మనదేశంలోనే ఉందని తెలుసా?
గుజరాత్‌లోని పాలిటానా నగరం మాంసాహారాన్ని పూర్తిగా నిషేధించిన ప్రపంచంలోనే తొలి నగరంగా నిలిచింది. జైన మత ప్రభావం, పర్యాటకంపై దీని ప్రభావం గురించి ఈ వ్యాసం వివరిస్తుంది. 200 మంది జైన సన్యాసుల నిరసనల తర్వాత ఈ నిర్ణయం తీసుకోబడింది. ఇది జైనాలకు పవిత్రమైన యాత్రా స్థలం కావడం దీనికి కారణం. ఇతర గుజరాత్ నగరాల్లో కూడా ఇలాంటి నిబంధనలు అమలులో ఉన్నాయి.%మన దేశంలో ఎక్కువ మంది నాన్‌వెజ్ తింటారు. చాలా తక్కువ మంది మాత్రమే నాన్ వెజ్‌కు దూరంగా ఉంటూ.. శాఖాహారం మాత్రం తింటారు. కేవలం వెజ్ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నమ్మేవాళ్లు, అలాగే కొన్ని మతపరమైన అంశాలతో కూడా కొంతమంది వెజ్ మాత్రమే తింటూ ఉంటారు. అయితే.. నాన్ వెజ్‌ను ఓ నగరం పూర్తిగా నిషేధించింది. ఈ నగరంలో నాన్ వెజ్ క్రయవిక్రయాలు కూడా జరగవు. ఇలా నాన్ వెజ్‌ను పూర్తిగా నిషేధించిన తొలి నగరంగా చరిత్ర సృష్టించింది. ఈ నగర మరెక్కడో కాదు.. మనదేశంలోనే ఉంది. గుజరాత్‌లోని భావ్‌నగర్ జిల్లాలోని పాలిటానా నగరం, మాంసాహారం అమ్మకం, వినియోగాన్ని నిషేధించిన ప్రపంచంలోనే మొట్టమొదటి నగరంగా ఈ ప్రాంతంలో గణనీయమైన సాంస్కృతిక, మతపరమైన మార్పును సూచిస్తుంది, ఇది జైనమతం, దాని సూత్రాల బలమైన ప్రభావాన్ని ప్రతిబింబిస్తుంది. పాలిటానాలో మాంసం కోసం జంతువులను వధించడం కూడా నిషేధించారు. నగరంలో సుమారు 250 కబేళాలను మూసివేయాలని డిమాండ్ చేస్తూ దాదాపు 200 మంది జైన సన్యాసులు నిరంతర నిరసనలు చేసిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు. పాలిటానా కేవలం ఒక నగరం మాత్రమే కాదు, ఇది జైనులకు అత్యంత పవిత్రమైన యాత్రా స్థలాలలో ఒకటి. దీనికి "జైన్ టెంపుల్ టౌన్" అనే



మారుపేరు వచ్చింది. శత్రుంజయ కొండల చుట్టూ ఉన్న ఈ నగరం 800 కి పైగా దేవాలయాలకు నిలయంగా ఉంది, వాటిలో అత్యంత ప్రసిద్ధమైనది ఆదినాథ్ ఆలయం. ఈ దేవాలయానికి ఏటా వేలాది మంది భక్తులను, పర్యాటకులు వస్తుంటారు. పాలిటానా తర్వాత రాజ్‌కోట్, వడోదర, జునాగఢ్, అహ్మదాబాద్‌తో సహా గుజరాత్‌లోని ఇతర నగరాలు ఇలాంటి నిబంధనలను అమలు చేశాయి. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ ఈ నిబంధనలకు మద్దతు ఇచ్చారు, రద్దీగా ఉండే ప్రాంతాల్లో మాంసం దుకాణాల సమూహంగా ఏర్పడటం వల్ల కలిగే ట్రాఫిక్ రద్దీని తగ్గించడం కూడా ఈ నిబంధనల లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. పాలిటానా, గుజరాత్లోని ఇతర నగరాల్లో మాంసాహార ఆహారాన్ని నిషేధించాలనే నిర్ణయం ఒక చారిత్రాత్మక మైలురాయిగా చెప్పుకోవచ్చు.

సత్యమేవ జయతే



# వెనిజ్వెలా: ఎన్నికల తర్వాత ఈ దేశం ఎందుకు రగులుతోంది, పోలీసులతో ప్రజల ఘర్షణ ఎందుకు?




వెనిజ్వెలాలో ఎన్నికల ఫలితాలపై నిరసన జ్వాలలు రగులుతున్నాయి. ఆదివారం నాటి వివాదాస్పద ఎన్నికల ఫలితాలను నిరసిస్తూ వీధుల్లో ప్రదర్శనలు చేసిన ప్రజలపై వెనిజ్వెలా భద్రతా బలగాలు టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్లను ప్రయోగించాయి. సెంట్రల్ కరాకస్‌లో వేలమంది ప్రజలు వీధుల్లోకి రాగా, కొందరు అధ్యక్ష భవనం ఎదుట ప్రదర్శనలు నిర్వహించే ప్రయత్నం చేశారు. రసనకారులను చెదరగొట్టడానికి, అధ్యక్ష భవనం వద్దకు వెళ్లకుండా నిరోధించడానికి కరాకస్ వీధుల్లో భారీ సైనిక, పోలీసు బలగాలను మోహరించారు. అధ్యక్షుడు నికోలస్ మడూరో విజయం సాధించిన మరుసటి రోజే వెనిజ్వెలా రాజధానిలో నిరసనలు చెలరేగాయి.

పతిపక్షాలు మడూరో ప్రకటనను మోసపూరితమైనదిగా పేర్కొన్నాయి. తమ అభ్యర్థి ఎడ్మండో గొంజాలెజ్ 73.2% ఓట్లతో గెలుపొందాడని అన్నాయి. దేశంలోని ఆర్థిక సంక్షోభంపై ప్రజల అసంతృప్తి నేపథ్యంలో, అధ్యక్షుడు మడూరోను పదవి నుంచి తొలగించే ప్రయత్నంలో భాగంగా ప్రతిపక్ష పార్టీలు గొంజాలెజ్ నేతృత్వంలో ఏకమయ్యాయి. ఎన్నికలకు ముందు జరిగిన ఒపీనియన్ పోల్స్ సైతం గొంజాలెజ్ విజయం సాధిస్తారని సూచించాయి. నిరసనల్లో భాగంగా కొన్ని ప్రాంతాల్లో అధ్యక్షుడు మడూరో పోస్టర్లను చింపి టైర్లు, కార్లు, చెత్తను తగులబెట్టారు. సాయుధ పోలీసులు, మిలిటరీ, పారామిలిటరీ బలగాలు నిరసనకారులతో ఘర్షణ పడ్డాయి. సిటీ సెంటర్ చుట్టూ అనేక రహదారులను దిగ్బంధించాయి. బుధవారం నుంచి పనామా, డొమినికన్ రిపబ్లిక్‌ల నుంచి తమ దేశానికి వచ్చీ పోయే విమాన సర్వీసులను తాత్కాలికంగా నిలిపేస్తున్నట్లు వెనిజ్వెలా ప్రభుత్వం ప్రకటించింది. ఈ నిరసనల్లో పాల్గొనేందుకు వచ్చిన 41 ఏళ్ల పోలా సర్జాలెజోస్, "మడూరో గెలుపు మోసం. మేము 70% ఓట్లతో గెలిచాం, కానీ వాళ్లు విజయాన్ని మా నుంచి లాగేసుకున్నారు. మా యువతకు, దేశానికి మంచి భవిష్యత్తు కావాలి." అన్నారు. వెనిజ్వెలా జెండాను కప్పుకుని నిరసనల్లో పాల్గొన్న క్రిస్టోబల్ మార్టినెజ్ అనే ఆందోళనకారుడు ఈ ఎన్నికలు 'మోసం' అని నినదించారు. "ప్రభుత్వం మీద చాలా అసంతృప్తి ఉంది. మెజారిటీ ప్రజలు మార్పు కోరుతున్నారు. మడూరో చాలా కాలం నుంచి పదవిలో ఉన్నా ఎలాటి మార్పులూ లేవు, చావెజ్ మరణించినప్పటి నుంచి పరిస్థితి అధ్వాన్నంగా మారింది." అని అన్నారు. ఫలితాలను వివాదాస్పదం చేయడం ద్వారా ప్రతిపక్షాలు తిరుగుబాటును ప్రోత్సహిస్తున్నాయని మడూరో ఆరోపించారు.

"సత్యాన్ని విని ఓర్పుతో, ప్రశాంతతో భవిష్యత్తుకు సన్నద్ధం కావాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఈ పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలో, హింసను ప్రేరేపించే వారిని ఎలా ఓడించాలో మాకు తెలుసు." అని టీవీ ప్రసంగంలో అన్నారు. "వాళ్లు వెనిజ్వెలాలో ఫాసిస్ట్, విప్లవ వ్యతిరేక భావాలతో తిరుగుబాటును లేవదీయడానికి ప్రయత్నిస్తున్నారు." అని మడూరో ఆరోపించారు.

నిరసనల పేరుతో రోడ్లను దిగ్బంధించి, నిబంధనలను ఉల్లంఘిస్తే, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నిరసనకారులను ఉద్దేశించి వెనిజ్వెలా అటార్నీ జనరల్ హెచ్చరించారు.

ఎన్నికల సామగ్రిని ధ్వంసం చేయడం, హింసాత్మక చర్యలకు పాల్పడ్డారనే ఆరోపణలపై 32 మందిని అదుపులోకి తీసుకున్నట్లు అటార్నీ జనరల్ తెలిపారు. అనేక పాశ్చాత్య, లాటిన్ అమెరికన్ దేశాలు, అలాగే ఐక్యరాజ్య సమితితో సహా అంతర్జాతీయ సంస్థలు, వ్యక్తిగత పోలింగ్ స్టేషన్ల నుంచి ఓటింగ్ రికార్డులను విడుదల చేయాలని వెనిజ్వెలా అధికారులను కోరాయి. మడూరో విజయాన్ని గుర్తించడానికి నిరాకరించిన అర్జెంటీనా తమ దౌత్యవేత్తలను వెనిజ్వెలా నుంచి వెనక్కు రప్పించింది.

చిలీ, కోస్టారికా, పనామా, పెరూ, డొమినికన్ రిపబ్లిక్, ఉరుగ్వేలూ ఇదే బాట పట్టాయి. తమకు లభించిన సమాచారం మేరకు ప్రకటించిన ఫలితాలు ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించడం లేదని, ఫలితాలపై తమకు అనుమానాలు ఉన్నాయని అమెరికా సీనియర్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు, అన్నారు. వెనిజ్వెలా ఎన్నికల అధికారులు వాళ్లు ప్రకటించిన ఫలితాలు నిజమైనవే అనడానికి ఆధారాలు చూపించాలని వారు కోరారు. ఈ ఫలితాల నేపథ్యంలో వెనిజ్వెలా పై ఆంక్షల విషయంలో అమెరికా ఇప్పుడు ఎలాంటి చర్యలు తీసుకుంటుంది అన్నదానిపై ఇంకా స్పష్టత లేదు. వెనిజ్వెలా ఫలితాలపై బుధవారం తమ శాశ్వత కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఆర్గనైజేషన్ ఆఫ్ అమెరికన్ స్టేట్స్ సోమవారం ప్రకటించింది.

# కొండచరియలు అంటే ఏమిటి? అవి విరిగిపడే ముందు సంకేతాలేంటి? ప్రాణాలు కాపాడుకోవడం ఎలా



ఫొటో క్యాప్షన్,కొండచరియలు విరిగిపడడంతో చనిపోయిన తమవారి కోసం రోదిస్తున్నవారు. ఇథియోపియాలో 2024 జులైలో కొండచరియలు విరిగిపడి 260 మందికిపైగా మరణించారు. విపత్తు కారణంగా పదుల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఒక వంతెన కూలిపోయిందని, పరిస్థితి ప్రమాదకరంగా ఉందని కాంగ్రెస్ ఎంపీ కె.సురేష్ చెప్పారు. కొండచరియలు విరిగిపడడంతో రాళ్లు, మట్టిపెళ్లల కింద కొందరు చిక్కుకుపోయారు. కాగా ప్రపంచవ్యాప్తంగా కొండచరియలు విరిగిపడి ఏటా అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. కొద్దిరోజుల కిందటే ఆఫ్రికా దేశం ఇథియోపియాలో కొండచరియలు విరిగిపడి 260 మందికిపైగా మరణించారు. ఈ ఏడాది ఇథియోపియా, టాంజానియా, పపువా న్యూగినీ, ఇండోనేసియా, నేపాల్‌లలో కొండచరియలు విరిగిపడిన కారణంగా వందల మంది ప్రాణాలు కోల్పోయారు. వాతావరణ మార్పుల కారణంగా ఇలాంటి విపత్తులు తరచూ జరుగుతున్నాయని నిపుణులు చెప్తున్నారు. అసలు కొండచరియలు అంటే ఏమిటి? అవి ఎన్ని రకాలు? ఎందుకు విరిగిపడతాయి? ఆ సమయంలో మిమ్మల్ని మీరు రక్షించుకోవడంతో పాటు ఇతరులను ఎలా రక్షించాలి?'రాత్రి పదిన్నరకు.. ప్రాణాలు కాపాడుకోవడానికి పరుగులు తీశాం' – కొండచరియలు విరిగిపడి 12 కొండచరియలు విరిగిపడడం అంటే ఏమిటి?కొండలు వంటి ప్రకృతి సిద్ధమైన భౌగోళిక స్వరూపాల నుంచి రాళ్లు, మట్టి కిందకు జారిపడడాన్ని కొండచరియలు విరిగిపడటం అంటారు. సాధారణంగా ఏటవాలుగా ఉన్న ప్రాంతాలలో ఇలా జరుగుతుంది. ఇది హఠాత్తుగా జరగొచ్చు లేదా దీర్ఘ కాలంలో క్రమంగా జరుగుతుండొచ్చు.ాలుగా ఉండే ప్రదేశాలలోని పదార్థాన్ని(ఇక్కడ రాళ్లు, మట్టి వంటివి) పట్టి ఉంచే చుట్టూఉన్న పదార్థ బలం కంటే అది కిందకు జారడానికి కారణమైన బలం(గురుత్వాకర్షణ శక్తి కారణంగా) ఎక్కువగా ఉన్నప్పుడు వేగంగా కిందకు చేరుతాయని(కొండచరియలు విరిగిపడతాయని) ొండచరియలు ఎందుకు విరిగిపడతాయి?

కొండచరియలు విరిగిపడటానికి అనేక కారణాలు ఉంటాయి. 'వర్షపాతం, మంచు కరగడం, నీటిమట్టాలలో మార్పులు, ప్రవాహాల కారణంగా కోత, భూగర్భ జలాలలో మార్పులు, భూకంపాలు, అగ్నిపర్వతాలు, మానవ కార్యకలాపాల కారణంగా కొండచరియలు విరిగిపడతాయి' అని యూఎస్ జియోలాజికల్ సర్వే (యూఎస్‌జీఎస్) పేర్కొంది. నీటి అడుగున కూడా కొండచరియలు విరిగిపడతాయి. వీటిని సబ్‌మెరైన్ ల్యాండ్‌స్లైడ్స్ అంటారు. భూంకపాలు, తుపాను ధాటికి అలల ఉద్ధృతి పెరగడం వల్ల సముద్రగర్భంలో ఇలా జరుగుతుంది. కొన్నిసార్లు ఇది సునామీకి దారితీసి తీరప్రాంతాలకు నష్టం కలిగిస్తుంది. ఏ ప్రాంతాలలో కొండచరియలు ఎక్కువగా విరిగిపడే అవకాశాలున్నాయో ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. రాళు ,, మట్టి పెళ్లలు హఠాత్తుగా విరిగిపడటం నుంచి భారీ కొండచరియలు విరిగిపడటం వరకు ల్యాండ్‌స్లైడ్స్‌గా పరిగణించవచ్చు. కొండచరియలు అనే పదం ఐదు రకాలుగా అవి కిందకు పడడాన్ని సూచిస్తాయి. పతనం(ఫాల్స్): తక్కువ కొండ వాలు(దాదాపుగా నిటారుగా ఉండే) నుంచి రాళ్లు, మట్టి హఠాత్తుగా కిందకు పడడం.

కూలడం(టోపెల్స్): పదార్థం(రాళ్లు, మట్టి) ఉన్నచోటి నుంచి పట్టువదలి కిందకు కూలడం.

దొర్లడం(స్లైడ్స్) : రాళ్లు, మట్టి కిందకు దొర్లుకుంటూ వెళ్లడంజారడం(స్ప్రెడ్స్): మట్టి, బురద వంటివి కింద ఆధారంగా ఉన్నప్రాంతం వదులుగా మారినప్పుడు కిందకు జారుకుంటూ వెళ్లడం. ప్రకంపనల వల్ల ఇలా జరగొచ్చు. కొట్టుకుపోవడం(ఫ్లోస్): ద్రవం తరహా కదలిక. బురద వంటి వదులుగా ఉన్న పదార్థాలు కిందకు కొట్టుకుపోవడం. కాలుష్యాన్ని పీల్చుకునే అడవులే కర్బన ఉద్గారాల కేంద్రంగా మారిపోతున్నాయా? కారణమెవరు

కొండచరియలు విరిగిపడటం వల్ల 1998 నుంచి 2017 మధ్య సుమారు 18 వేల మంది మరణించారని, 48 లక్షల మందిపై ఆ ప్రభావం పడిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కలు చెప్తున్నాయి. ప్రమాదం జరిగే అవకాశం ఉందనిపిస్తే వెంటనే ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని.. వీలున్నంత త్వరగా అధికారులు సహా ఇరుగుపొరుగు వారికి సమాచారం ఇవ్వాలని అమెరికన్ రెడ్ క్రాస్ సూచిస్తోంది. చెట్లు పడిపోతున్న శబ్దం, రాళ్లు దొర్లుతున్న శబ్దాలు వినిపిస్తే అప్రమత్తం కావాలని సూచించింది.

నీటి ప్రవాహాల సమీపంలో నివసించే వారైతే.. "నీటి మట్టం హఠాత్తుగా పెరగడం, లేదంటే తగ్గడం, అంతవరకు తేటగా ఉన్న నీరు బురదలా మారడం వంటి మార్పులు కనిపిస్తే అప్రమత్తం కావాలి. ఇవి కొండచరియలు విరిగిపడుతున్నాయని చెప్పడానికి సంకేతాలు కావచ్చు. వెంటనే అక్కడి నుంచి ఖాళీ చేయడం ఉత్తమం" అని అమెరికన్ రెడ్ క్రాస్ పేర్కొంది. కొండచరియలు విరిగిపడే సందర్భాలలో ప్రజలు తమ ప్రాణాలు ఎలా కాపాడుకోవాలనే విషయంపై అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్ అధ్యయనం చేసింది. ప్రజలు నివసించే భవనాలకు నష్టం కలిగించిన 38 కొండచరియల ఘటనలను పరిశోధకులు విశ్లేషించారు. ఇందులో ఎక్కువ అమెరికాకు చెందినది అయినప్పటికీ.. ప్రపంచవ్యాప్తంగా జరిగిన కొండచరియల ప్రమాదల వివరాలు కూడా ఉన్నాయి. కొండచరియలు విరిగిపడే ఘటనల నుంచి ప్రజల ప్రాణాలు కాపాడటానికి సమర్థమైన, తక్కువ ఖర్చుతో కూడుకున్న చర్యలు ఉన్నాయని జోసెఫ్ వార్ట్‌మాన్ చెప్పారు. ఆయన సివిల్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్. ఉన్నచోటి నుంచి ఎగువ ప్రాంతాలకు వెళ్లడం వల్ల ప్రజలు ప్రాణాలు కాపాడుకునే అవకాశం 12 రెట్లు ఎక్కువగా ఉంటుందని ఆయన చెప్పారు. తలుపులు, కిటికీలు తెరిచి ఉంచడం మంచిదని సూచించారు. శిథిలాల్లో చిక్కుకుంటే కదలడం, శబ్దాలు చేయడం వంటివి చేయాలని చెప్పారు'కొండచరియలు విరిగిపడి రాళ్లు దొర్లేటప్పుడు అవి మనిషి పరుగెత్తగలిగే వేగం కంటే ఎక్కువ వేగంతో వెళ్తాయి. కొన్నిసార్లు కొండచరియలు రోజులు, వారాల తరబడి విరిగి పడుతూనే ఉంటాయి' అని యూఎస్‌జీఎస్ తెలిపింది. కొండచరియలు విరిగిపడే సమయంలో నీటి ప్రవాహాలు, శిథిలాలు కారణంగా పెద్ద సంఖ్యలో మరణాలు సంభవిస్తున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ఈ ఘటనలలో చనిపోవడానికి ప్రధాన కారణం చిక్కుకుపోవడం లేదంటే ఊపిరాడకపోవడమని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెప్పింది. కొండచరియలు విరిగిపడిన తరువాత పరిణామాలు కూడా ప్రమాదకరమే. "కొండచరియలు విరిగిపడటం వల్ల వైద్య వ్యవస్థ, నీరు, కరెంట్, సమాచార వ్యవస్థ లాంటి అత్యవసర సేవలపై తీవ్ర ప్రభావం పడుతుంది" అని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. తెగిపోయిన కరెంట్ తీగలు విద్యుదాఘాతానికి కారణమవుతాయి. నీరు, గ్యాస్, మురుగునీటి పైపులైన్లు దెబ్బతింటాయి. అపరిశుభ్ర వాతావరణం ఏర్పడి వ్యాధులకు కారణమవుతాయి. "కొండచరియలు విరిగిపడిన ఘటనలలో కుటుంబాలు, ఆస్తులు, పశుసంపద, పంటలు కోల్పోవడం వల్ల ప్రజలకు మానసిక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి" అని తెలిపింది. ఉష్ణోగ్రతల పెరుగుదల, వాతావరణ మార్పులు కొండచరియలు విరిగిపడే అవకాశాలను మరింత పెంచుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. 'వాతావరణ మార్పులు తీవ్ర వర్షపాతానికి దారితీస్తుండగా, అవి కొండచరియలు విరిగిపడటానికి కారణమవుతాయి" అని యూఎస్‌జీఆర్ తెలిపింది. ఈ పరిస్థితి ప్రత్యేకించి మంచుతో కూడిన పర్వతప్రాంతాలలో ఎక్కువగా ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. మంచుకరిగి రాతివాలు అస్థిరంగా మారిపోయి కొండచరియలు విరిగిపడటానికి కారణమవుతోందని డబ్ల్యుహెచ్ఓ పేర్కొంది. వాతావరణ మార్పుల కారణంగా పెరుగుతాయని యూఎస్‌జీఆర్ తెలిపింది. "ఇటీవల కాలిపోయిన ప్రాంతాలు, అక్కడి మట్టి, వృక్షసంపదను దెబ్బతీయడం వల్ల కొండచరియలు విరిగిపడే ప్రమాదాన్ని పెంచాయి" అని తెలిపింది.

# చనిపోతున్నప్పుడు మనిషి మెదడులో ఏం జరుగుతుంది? ఆ చివరి క్షణాల గురించి న్యూరో సైంటిస్టులు ఏం చెబుతున్నారు?



చనిపోవడం మనిషి జీవితంలో ముఖ్యమైన ఆఖరి భాగం. కానీ, చనిపోయే క్షణంలో మెదడులో ఏం జరుగుతుందో మనకు దాదాపు తెలియదని అర్థమయ్యాక న్యూరో సైంటిస్ట్ జిమో బోర్జిగిన్ ఆశ్చర్యపోయారు. ఈ వాస్తవం ఆమెకు చాలా యాదృచ్ఛికంగా సుమారు ఒక దశాబ్దం కిందట తెలిసింది. "అప్పుడు ఎలుకలపై ప్రయోగాలు చేస్తున్నాం. శస్త్రచికిత్స తర్వాత మేం వాటి మెదడులోని న్యూరోకెమికల్ స్రావాలను పరిశీలిస్తున్నాం." అని ఆమె బీబీసీకి వివరించారు.

హఠాత్తుగా, వాటిలో రెండు ఎలుకలు చనిపోయాయి. దాంతో ఆమె వాటి మెదడులో జరిగే మరణ ప్రక్రియను గమనించడం సాధ్యమైంది. "ఒక ఎలుకలో సెరోటోనిన్ చాలా ఎక్కువగా స్రవించిందని తెలిసింది. ఆ ఎలుకలో ఏవైనా మానసిక భ్రాంతులు కలిగాయా?" అని తాను ఆశ్చర్యపోయినట్లు ఆమె తెలిపారు. సెరోటోనిన్‌కు భ్రాంతితో సంబంధం ఉంటుందని ఆమె వివరించారు. "దానికి ఏదో కారణం ఉంటుంది కాబట్టి, నేను దాని గురించి తెలుసుకోవడం మొదలుపెట్టా. చనిపోయే ప్రక్రియ గురించి మనకు చాలా తక్కువ తెలుసని గ్రహించాక నేను ఆశ్చర్యపోయా." అని తెలిపారు. నాటి నుంచి మిషిగన్ విశ్వవిద్యాలయంలో మాలిక్యులర్, ఇంటిగ్రేటివ్ ఫిజియాలజీ, న్యూరాలజీలో అసోసియేట్ ప్రొఫెసర్ అయిన డాక్టర్ జిమో బోర్జిగిన్, మనం చనిపోతున్నప్పుడు మెదడులో ఏమి జరుగుతుందో అధ్యయనం చేయడానికి అంకితమయ్యారు.

అయితే తాను కనుగొన్నది, ఊహించిన దానికి విరుద్ధంగా ఉందని ఆమె ఫొటో క్యాప్షన్,మిషిగన్ విశ్వవిద్యాలయంలో మాలిక్యులర్, ఇంటిగ్రేటివ్ ఫిజియాలజీ, మరణం నిర్వచనం"గుండె ఆగిపోయిన తర్వాత ఎవరికైనా చాలాసేపు నాడి అందకపోతే, వైద్యపరంగా వాళ్లు చనిపోయినట్లు నిర్వచిస్తారు. ఈ సందర్భంలో, మన దృష్టంతా గుండెపై కేంద్రీకృతమై ఉంటుంది. దీనిని కార్డియాక్ అరెస్ట్ అంటారు. కానీ, బ్రెయిన్ అరెస్ట్ అనరు.""స్పందన లేనందువల్ల మెదడు పని చేయడం లేదు అనేది శాస్త్రీయ అవగాహన. ఈ వ్యక్తులు మాట్లాడలేరు, నిలబడలేరు, కూర్చోలేరు"మెదడు పనిచేయడానికి ఆక్సిజన్ చాలా అవసరం.

గుండె రక్తాన్ని పంప్ చేయకపోతే ఆక్సిజన్ మెదడును చేరదు.""ఆ తర్వాత మెదడు పని చేయడంలేదని అన్నీ సూచిస్తాయి. అంటే మెదడు కార్యకలాపాలు చాలా తగ్గిపోతాయి అని చెప్పవచ్చు" అని జిమో బోర్జిగిన్ వివరించారు. యితే, ఆమె బృందం చేసిన పరిశోధనలు కొన్ని భిన్నమైన విషయాలను వెల్లడించాయిెదడుకు చేటు చేసే 11 అలవాట్లు, వాటి నుంచి బయటపడే మార్గాలు6 మార్చి 2024మెదడుకు కరెంట్ షాక్ ఇస్తే మెమరీ పెరుగుతుందా?

2013లో ఎలుకలపై చేసిన ఒక అధ్యయనంలో, జంతువుల గుండె కొట్టుకోవడం ఆగిపోయిన తర్వాత వాటి న్యూరోట్రాన్స్‌మిటర్‌లలో అనేక తీవ్రమైన చర్యలను గమనించారు. "సెరోటోనిన్ 60 రెట్లు పెరిగింది, మనకు 'ఫీల్ గుడ్' అనుభూతిని కలిగించే డోపమైన్ అనే రసాయనం 40 నుంచి 60 రెట్లు పెరిగింది. "మనం అప్రమత్తంగా ఉండేలా చేసే నోర్‌పైన్‌ఫ్రైన్, సుమారు 100 రెట్లు పెరిగింది."జంతువు సజీవంగా ఉన్నప్పుడు ఇంత పెద్దస్థాయిలో అవి పెరగడం అసాధ్యం అని ఆమె చెప్పారు. చనిపోతున్న ఎలుకల మెదడుపై 2015లో వీళ్ల బృందం మరో పరిశోధన చేసింది. "రెండు సందర్భాలలో, 100% జంతువులలో మెదడులో పెద్ద ఎత్తున యాక్టివిటీ కనిపించింది." అని ఆమె చెప్పారు. వాటి మెదడు హైపర్‌డ్రైవ్‌లో ఉంది. అవి హైపర్-యాక్టివ్ స్థితిలో ఉన్నాయని అన్నారు. 2023లో, వాళ్లు తమ ఒక పరిశోధనలో ఒక భాగాన్ని ప్రచురించారు. దీనిలో వాళ్లు కోమాలో ఉన్న, లైఫ్ సపోర్ట్ తీసుకుంటున్న నలుగురు రోగులను పరిశీలించారు. దీనిలో భాగంగా మెదడు పనితీరును స్కాన్ చేయడానికి ఎలక్ట్రోఎన్సెఫలోగ్రఫీ ఎలక్ట్రోడ్‌లను అమర్చారు.

ఆ నలుగురూ మరణం అంచుల్లో ఉన్నారు. ఆ సమయంలో వైద్యులు, వాళ్ల కుటుంబ సభ్యులు, వాళ్లు బతికే అవకాశం లేదనందువల్ల, వాళ్లపై నమ్మకం వదిలేసుకోవడం మేలని భావించారు. బంధువుల అనుమతితో వైద్యులు, వాళ్లు బతకడానికి ఆధారంగా ఉన్న వెంటిలేటర్లను ఆపేశారు. అప్పుడు ఇద్దరు రోగులలో మెదడు అత్యంత చురుకుగా ఉందని పరిశోధకులు కనుగొన్నారు. మెదడులో అత్యంత వేగవంతమైన గామా తరంగాలు సైతం పరిశోధకులకు కనిపించాయి. సంక్లిష్ట సమాచార ప్రాసెసింగ్‌కు, జ్ఞాపకశక్తికి గామా తరంగాలే ఆధారం.ోగులలో ఒకరి మెదడుకు రెండు వైపులా, టెంపోరల్ లోబ్స్‌లో చాలా కార్యకలాపాలు కనిపించాయి.హానుభూతి కోసం, సరైన టెంపోరోపారిటల్ జంక్షన్ ముఖ్యమైనదని డాక్టర్ బోర్జిగిన్ అభిప్రాయపడ్డారు.ార్డియాక్ అరెస్ట్ నుంచి బయటపడిన చాలా మంది రోగులు, దాదాపు మరణం అంచుకు వెళ్లి వచ్చిన అనుభవాలు తమను మంచి వ్యక్తిగా మార్చాయని, తాము ఇతరుల పట్ల సహానుభూతితో ఉండడం పెరిగిందని తెలిపారు.

మరణం అంచుల దాకా వెళ్ళిన కొందరు వ్యక్తులు, తమ జీవితం కళ్ళ ముందు జీవితం ఒక్కసారి మెరుపులా మెరిసి పోతుందని, లేదా జీవితంలోని కీలక క్షణాలు గుర్తుకు వచ్చాయని తెలిపారు. చాలా మంది తాము తీవ్రమైన కాంతిని చూశామని, మరికొందరు తమ శరీరం తమది కాదన్న అనుభూతి కలిగిందని, పైనుంచి ఏవో దృశ్యాలను గమనిస్తున్నట్లు అనిపించిందని తెలిపారు. డాక్టర్ బోర్జిగిన్ తన అధ్యయనంలో గమనించిన హైపర్-యాక్టివ్ బ్రెయిన్, కొంతమంది వ్యక్తులు మరణపు అంచులో ఎందుకు ఇలాంటి తీవ్రమైన అనుభవాలను ఎదుర్కొన్నారో వివరిస్తుందా?"అవును, అది వివరిస్తుందనే నేను అనుకుంటున్నాను" అని ఆమె అన్నారు. "కార్డియాక్ అరెస్ట్ నుంచి బయటపడినవారిలో కనీసం 20% -25% మంది తెల్లటి కాంతి, లేదంటే అలాంటిది మరొకటి కనిపించిందని చెప్పారు.

ఇది ఆ సమయంలో వాళ్ల విజువల్ కార్టెక్స్ పని చేసిందని సూచిస్తుంది." అని తెలిపారు. వెంటిలేటర్లు ఆపివేసాక మెదడు కార్యకలాపాలు పెరిగిన ఇద్దరు రోగుల విషయంలో, వారి విజువల్ కార్టెసెస్ ఈ దృశ్యమాన అనుభవంతో పరస్పర సంబంధం కలిగిన క్రియాశీలతను ప్రదర్శించాయని చెప్పారు. కొత్త అవగాహనడాక్టర్ బోర్జిగిన్, మానవులపై తాను చేసిన అధ్యయనం పరిమాణరీత్యా చాలా చిన్నదని, మనం చనిపోతున్నప్పుడు మెదడులో ఏమి జరుగుతుందనే దానిపై మరింత పరిశోధన అవసరమని అంగీకరించారు.

అయితే, ఈ అంశంపై 10 సంవత్సరాలకు పైగా పరిశోధన చేసిన తర్వాత, ఆమెకు ఒక విషయం స్పష్టమైంది. 'కార్డియాక్ అరెస్ట్ సమయంలో మెదడు నిస్తేజంగా ఉండటానికి బదులుగా, చాలా చురుకుగా ఉంటుందని నేను భావిస్తున్నాను. కానీ మెదడుకు ఆక్సిజన్ అందడం లేదని తెలుసుకున్నప్పుడు అది ఏమవుతుందనే దానిని అర్థం చేసుకోవడానికి మేం ప్రయత్నిస్తున్నాం. దీనికి సంబంధించి ఏ సమాచారమూ లేదు.

నిజంగా, మనకు ఏమీ తెలియదు." అని జిమో బోర్జిగిన్ అన్నారు. నిద్రాణస్థితిని ప్రస్తావిస్తూ, ఎలుకలు, మానవులతో సహా జంతువులు ఆక్సిజన్ కొరతను ఎదుర్కోవటానికి శరీరంలోనే అంతర్గత వ్యవస్థ ఉందని తాను ఊహిస్తున్నట్లు ఆమె చెప్పారు. "ఇప్పటి వరకు, కార్డియాక్ అరెస్ట్ అయినప్పుడు మెదడు ఏమీ చేయకుండా ఉంటుందని భావించారు. గుండె ఆగిపోయినప్పుడు మెదడు చనిపోతుంది.

మెదడు ఈ పరిస్థితిని ఎదుర్కోలేక చనిపోతుంది అనేది ప్రస్తుత ఆలోచన." అన్నారామెోనీ, అది ఖచ్చితంగా జరిగిందో లేదో మనకు తెలియదని ఆమె అన్నారు. మెదడు అంత సులభంగా లొంగిపోదని ఆమె భావిస్తున్నారు.

ఇతర సంక్షోభ సమయాలలో మాదిరే అది పోరాడుతుందన్నారు. "నిజానికి మెదడుకు ఈ సమస్యలను లేదా ఆక్సిజన్ కొరతను తట్టుకునే అంతర్గత వ్యవస్థ ఉంది. నిద్రాణస్థితి అనేది దీనికి మంచి ఉదాహరణ అని నేను నమ్ముతున్నాను. కానీ దానిని ఇంకా పరిశోధించాలి." అని చెప్పారు. తాను, తన సహచరుల అధ్యయనంలో కనుగొన్నది చాలా తక్కువని, ఇంకా చాలా పరిశోధించాల్సి ఉందని డాక్టర్ బోర్జిగిన్ అన్నారు.

"మెదడుకు హైపోక్సియాతో (ఆక్సిజన్ అందకపోవడం) ఎలా వ్యవహరించాలో తెలిసిన అంతర్గత వ్యవస్థ ఉందని నేను నమ్ముతున్నాను, అది మనకు అర్థం కాకపోవచ్చు." "కార్డియాక్ అరెస్ట్‌కు గురైన వ్యక్తులకు ఈ అద్భుతమైన, ఆత్మాశ్రయ అనుభవం కలుగుతుందని మనకు తెలుస్తోంది. మెదడు కార్యకలాపాలు పెరగడం చూసి ఆ అనుభవం నిజమేనని మా డేటా చెబుతోంది. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే: చనిపోతున్న మెదడులో ఎందుకు కార్యకలాపాలు విపరీతంగా పెరుగుతున్నాయి? అని ""దీన్ని అర్థం చేసుకోవడానికి, అధ్యయనం చేయడానికి, పరిశోధించడానికి మనం అందరం కలిసి పని చేయాలి. ఎందుకంటే మనం మరణం గురించి సరిగా అర్థం చేసుకోకపోవడం వల్ల కోట్లాది మరణాలకు సరైన రోగనిర్ధరణ చేయలేకపోతున్నాం." అని చెప్పారు.

## ఎడిటోరియల్

### శాంతి చర్చలు, ప్రశ్నార్థకాలు..

అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను ఫిబ్రవరి 28న కలిసి వాగ్వాదానికి దిగి, వైట్‌హౌస్ నుంచి అర్ధంతరంగా వెళ్లిపోయిన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, సరిగా పది రోజుల తర్వాత ట్రంప్ ఉన్నతాధికారులతో సౌదీ అరేబియాలో సమావేశమై రష్యాతో కాల్పుల విరమణకు అంగీకరించారు. ఆయనకు అంతకన్న గత్యంతరం లేకపోయింది కూడా. ఆ పరిస్థితి ముందే తెలిసిన ట్రంప్‌తో పాటు, జెలెన్‌స్కీకి గట్టి మద్దతుదారులైన యూరోపియన్ దేశాలు, ఇతరత్రా మొత్తం ప్రపంచం కూడా అదే అభిప్రాయంతో ఉంటూ వచ్చింది.

చివరకు సౌదీలోని జెడ్డా నగరంలో 11వ తేదీన చర్చలు జరగగా, అమెరికా, ఉక్రెయిన్ కలిసి అదే రోజున సంయుక్త ప్రకటన విడుదల చేసాయి. అందులో ఉన్నదేమిటి, దాని అర్థం ఏమిటి, ఆ ప్రకారం ముందుకుపోగల అవకాశాలేమిటన్నది ముందుగా చూసి, తక్కిన చర్చ తర్వాత చేయవచ్చు. ప్రకటన పాఠాన్ని పూర్తిగా గమనించినపుడు, అందులో ఈ ముఖ్యాంశాలు కనిపిస్తాయి. ఒకటి, శాశ్వత శాంతి దిశగా సాగే ప్రక్రియను ప్రారంభించేందుకు ఇది తగిన సమయం. రెండు, మధ్యంతరంగా 30 రోజుల పాటు కాల్పుల విరమణ వెంటనే జరగాలన్న అమెరికా ప్రతిపాదనను ఆమోదించేందుకు ఉక్రెయిన్ సంసిద్ధతను వ్యక్తపరచింది. విరమణను అన్ని పక్షాల అంగీకరంతో పొడిగించ వచ్చు. అయితే ఇదంతా రష్యా ఆమోదం, ఉక్రెయిన్‌తో పాటుగా ఏకకాలంలో ఆచరణపై ఆధారపడి ఉంటుంది. మూడు, శాంతి సాధనకు రష్యా కూడా ఇందుకు అనుగుణంగా స్పందించటమన్నది కీలకం అనే మాటను రష్యా దృష్టికి అమెరికా తీసుకువెళుతుంది. నాలుగు, ఉక్రెయిన్‌కు నిలిపివేసిన రక్షణ సహాయాన్ని, ఇంటెలిజెన్స్ సమాచారాన్ని అమెరికా వెంటనే పునరుద్ధరిస్తుంది. అయిదు, ఉక్రెయిన్ దీర్ఘకాలిక భద్రత కోసం శాశ్వత శాంతి సాధనకు అమెరికా, ఉక్రెయిన్‌లు చర్చలు ఆరంభిస్తాయి. శాంతి సాధన ప్రక్రియలో యూరోపియన్ దేశాలకు భాగస్వామ్యం ఉంటుంది. ఆరు, ఉక్రెయిన్‌లోని కీలకమైన ఖనిజాల వెలికితీత, వినియోగంపై సమగ్రమైన ఒప్పందం వీలైనంత త్వరలో జరగాలని ఇరుదేశాలు అంగీకరించాయి. ఆ క్రమంలో ఉక్రెయిన్ ఆర్థికాభివృద్ధి జరగటమేగాక, దీర్ఘకాలిక భద్రతకు హామీ ఏర్పడుతుంది.

జాగ్రత్తగా పరిశీలించినపుడు దీనంతటిలో కొత్త ఏమీ కన్పించదు. సారాంశం మొత్తం ట్రంప్ గతంలో ప్రతి పాదించిందే. ఏ ఒప్పందమైనా, దాని అమలు అయినా రష్యా అధ్యక్షుడు పుతిన్ అంగీకారంపైనే ఆధారపడి ఉంటుంది. రష్యా ఆక్రమణలో గల తమ భూభాగాలను తిరిగి ఇప్పించే హామీని ట్రంప్ లోగడ ఇవ్వలేదు, ఇప్పటికీ ఇవ్వటం లేదు. పైగా, వాటిని రష్యాకు వదలుకోక తప్పదన్న సూచన జెలెన్‌స్కీకి మొదటి నుంచి చేస్తున్నారు. వదలుకునేందుకు సిద్ధమన్నది జెలెన్‌స్కీ వైఖరి కూడా. తన యూరోపియన్ మద్దతుదారుల మాటా అదే. కనుక అందుకు అమెరికా, రష్యా, ఉక్రెయిన్ చర్చలతో ఆమోద ముద్ర పడుతుందనుకోవాలి. అయితే, ఏ భూభాగాలు అన్న ప్రశ్న సమస్యాత్మకం కావచ్చు. రష్యా ఆక్రమించిన క్రిమియాతో పాటు, తూర్పున రష్యన్ జాతీయులు మెజారిటీలో గల దోన్‌బాస్ ప్రాంతంలో అధిక భాగం వారికి స్వాధీనం అయినందున వాటిపై బేరసారాల ప్రసక్తి ఉండదు. కాని, మొత్తం దోన్‌బాస్‌ను తమ కివ్వవలసిందేనని అక్కడి రష్యన్ జాతీయులపై తీవ్రమైన అణచివేతలు జరుగుతున్నాయన్నది రష్యా పట్టుదల. ఈ ప్రశ్నపై రాజీ సాధ్యమా? అయితే, ఏవిధంగా? లేక అందుకోసం రష్యా తన యుద్ధాన్ని కొనసాగిస్తుందా? అన్నవి ప్రశ్నలు.మరొక భౌగోళికమైన ప్రశ్న, ఉత్తర సరిహద్దులోని రష్యా ప్రాంతమైన కుర్స్క్‌లో కొంత మేర ఉక్రెయిన్ ఆక్రమించుకోవటం. రష్యాతో చర్చలలో దానిని బేరసారాలకు ఉపయోగించటం ఉక్రెయిన్ పథకం. కాని అందుకు ససేమిరా అన్న రష్యా, అందులో సుమారు 70 శాతాన్ని ఇప్పటికే తిరిగి వశపరుచుకున్నది. అక్కడ ఇంకా మిగిలిన ఉక్రెయిన్ సేనలు రోజు రోజుకు బలహీనపడి ఉపసంహరించుకుంటున్నాయి. ఆ పరిస్థితిలో కుర్స్క్ విషయం అసలు చర్చలలోకి వచ్చేందుకైనా రష్యా అంగీకరించదు. అక్కడ రష్యా దాడులు గత పది రోజులలో ఉధృతం కాగా, ఏ దేశమైనా అట్లాగే చేస్తుందన్నది ట్రంప్ చేసిన వ్యాఖ్య. దానిని బట్టి జెలెన్‌స్కీకి కుర్స్క్ ఒక తరుపు ముక్క కాగలదేమో ఎవరైనా ఊహించవచ్చు.యుద్ధంలో తాము స్పష్టంగా, ఇక తిరుగులేకుండా ఓడిపోతున్నట్లు కొన్ని మాసాల క్రితమే అర్థమైన జెలెన్‌స్కీ, ఉక్రెయిన్‌కు భవిష్యత్తు రక్షణలపైనే దృష్టిపెట్టి మాట్లాడటం మొదలుపెట్టారు. బైడెన్ అధ్యక్షునిగా ఉన్నంత కాలం అమెరికాతోపాటు యూరప్ ఎన్నెన్ని ఆయుధాలు, నిధులు అందజేసి రష్యా పై ఎన్ని ఆంక్షలు విధించినా ఉపయోగం లేకపోవటం ఇందుకు కారణం. ట్రంప్ రాకతో ఇక అన్ని ఆశలు ఆవిరయ్యాయి. తానింకా గెలవకముందు నుంచే యుద్ధానికి, జెలెన్‌స్కీకి వ్యతిరేకంగా మాట్లాడటం మొదలు పెట్టిన ట్రంప్, ఎన్నికైన తర్వాత మరింత తీవ్రంగా మాట్లాడారు. జెలెన్‌స్కీయే గాక, స్వయంగా తమ నాయకత్వాన గల నాటో దేశాల రాయబారులనూ తిరస్కరించారు. అదంతా ఫిబ్రవరి 28న జెలెన్‌స్కీతో ముఖాముఖి సమావేశంలో ప్రతిఫలించింది.

# ఎంఎస్‌యుడిని నివారించే జన్యుథెరపీ



మాపుల్ సిరప్ యూరిన్ డిసీజ్ (ఎంఎస్‌యుడి) అనేది బలహీనపరిచే, వారసత్వంగా వచ్చే అరుదైన జన్యుపరమైన రుగ్మత. ఇది శరీరంలోని అమినో ఆమ్లాలను సరిగ్గా విచ్ఛిన్నం చేయలేని పరిస్థితికి దారితీస్తుంది. అందువల్ల అమినో ఆమ్లాలు మూత్రంలో పేరుకుపోయి విషపూరితంగా మారుతాయి. ఈ పరిస్థితిని వెంటనే గుర్తించి వైద్య చికిత్స అందించగలిగితే ఫరవాలేదు. లేకుంటే కాలేయ మార్పిడి వరకు దారి తీయడమే కాదు, ప్రాణాంతకం కూడా కావచ్చు. ఈ జన్యుపరమైన రుగ్మత నివారణకు జన్యుపరమైన చికిత్సను శాస్త్రవేత్తలు కనుగొనగలిగారు. ఈ విధమైన రుగ్మతతో జన్మించిన ఆవుదూడలో ప్రయోగాత్మకంగా జన్యుపరమైన చికిత్స చేసి ప్రాణాంతక లక్షణాలు పునరావృతం కాకుండా కాపాడగలిగారు. పాలు, మాంసం, గుడ్లు వంటి ప్రొటీన్లు అత్యధికంగా ఉండే ఆహారాల్లో ఇవిల్యూసిన్, ఐసోలూసిన్, వాలైన్ వంటి అమినో ఆమ్లాలను విచ్ఛిన్నం చేయడానికి బిసికెడిహెచ్ కాంప్లెక్స్ ఎంజైములు అవసరం. ఈ ఎంజైములు శరీరంలో తయారయ్యేలా బిసికెడిహెచ్‌ఎ, బిసికెడిహెచ్‌బి లేదా డిబిటి అనే మూడు జన్యువులు సంకేతాలు అందిస్తుంటాయి. అలాంటి ఈ మూడు జన్యువుల్లో ఉత్పరివర్తనాలు సంభవిస్తే ఎంజైముల కార్యకలాపాలకు ఆటంకం ఏర్పడుతుంది. ఫలితంగా అమినో ఆమ్లాలను సరిగ్గా విచ్ఛిన్నం చేయలేని పరిస్థితి ఏర్పడుతుంది. దీనివల్ల అమినో ఆమ్లాలు మూత్రంలో పేరుకుపోయి విషపూరితంగా మారుతుంటాయి. ఈ విధమైన రుగ్మత వారసత్వంగా సంక్రమించే అవకాశం ఉంటుంది. ఈ రుగ్మతనే మాపుల్ సిరప్ యూరిన్ డిసీజ్ (ఎంఎస్‌యుడి) అని అంటారు. ఇప్పుడు శాస్త్రవేత్తలు కనుగొన్న జన్యుపరమైన చికిత్స రెండు రకాల క్లాసిక్ మాపుల్ సిరప్ యూరిన్ డిసీజ్ రోగులకు ముమ్ముందు ఆదుకునే అవసరం కలుగుతుందని శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఈ వ్యాధికి పరిమితమైన చికిత్స అవకాశాలు ఉంటున్నాయి. బ్రాంచ్డ్ చైన్ ఆల్ఫాకీటో యాసిడ్ డీహైడ్రోజినేస్ కాంప్లెక్స్ ప్రొటీన్ సబ్‌యూనిట్‌లను క్రోడీకరించే మూడు జన్యువుల్లోని ఉత్పరివర్తనాల నుంచి క్లాసిక్ మాపుల్ సిరప్ యూరిన్ డిసీజ్ పుడుతుంది. ఈ వ్యాధి లక్షణాలున్న వారికి తక్కువ ప్రొటీన్లు కలిగిన ఆహారం ఇస్తుంటారు. చివరికి నాడీ సంబంధిత రుగ్మతలు, మెదడు దెబ్బతినే ప్రాణాంతకమైన పరిస్థితులు ఏర్పడతాయి. రెండు రకాల క్లాసిక్ ఎంఎస్‌యుడి వ్యాధికి కొత్త జన్యు చికిత్స ప్రత్యామ్నాయం అవుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. యూనివర్శిటీ ఆఫ్ మాసాచుసెట్స్ చాన్ మెడికల్ స్కూల్‌కు చెందిన డాక్టర్ జియామింగ్ వాంగ్ బృందం ఈ కొత్త జన్యుపరమైన చికిత్సపై ప్రయోగాలు చేశారు. అడినో అసోసియేటెడ్ వైరస్ వెక్టర్స్‌ను ఉపయోగించి బిసికెడిహెచ్‌ఎ, బిసికెడిహెచ్‌బి అనే క్రియాత్మకమైన జన్యుకాపీలు రూపొందించగలిగారు. జన్యు చికిత్స ప్రకారం ఎలుకలోని ప్రాణాంతక కణాలను తొలగించి మేలు చేకూర్చే కణాలను చేర్చగలిగారు. బిసికెడిహెచ్‌ఎ, లేదా బిసికెడిహెచ్‌బి అనే నిర్దిష్ట జన్యువు లోపంతో జన్మించిన ఎలుకలో ప్రత్యామ్నాయ జన్యువును చేర్చి ఎలుకకు ప్రాణగండం తప్పించగలిగారు. ఒక వ్యవసాయ క్షేత్రంలో క్లాసిక్ ఎమ్ఎస్‌యుడితో కొన్ని కొత్త ఆవుదూడలు చనిపోతుండడాన్ని గమనించగలిగారు. తమ జన్యుచికిత్స విధానం కింద సింగిల్ డోస్‌తో బొవిన్ జీనోమ్ ప్రకారం జన్యుక్రమబద్ధీకరణ చేయగలిగారు. ఈ ప్రక్రియతో రెండేళ్ల తరువాత ఆ ఆవుదూడ బాగా వృద్ధి చెందింది. ప్రొటీన్లు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోగలిగింది. ఎంఎస్‌యుడి అనేది వారసత్వంగా సంక్రమిస్తుంది. తల్లిదండ్రుల్లో పరివర్తన చెందిన జన్యువులు ఉంటే ఎంఎస్‌యుడి లక్షణాలున్న బిడ్డలు పుడతారు. ఇలాంటి లక్షణాలున్న శిశువులు పుట్టిన కొన్ని రోజుల్లోనే ఈ వ్యాధి లక్షణాలు బయటపడుతాయి. ప్రపంచ వ్యాప్తంగా 185000 జననాల్లో ఒకరికి ఎమ్ఎస్‌యుడి వస్తుందని అంచనా. సాధారణ జనాభాతో పోలిస్తే మెన్నోనైట్ జనాభాలో ఎంఎస్‌యుడి ఎక్కువగా కనిపిస్తుంది. పాత ఆర్డర్ మెన్నోనైట్ జనాభాలో 380 మందిలో ఒకరికి కనిపించింది అష్కనాజీ యూదు జనాభాలో 26,000 మందిలో ఒకరికి ఎంఎస్‌యుడి వస్తుందని భావిస్తున్నారు. అమెరికాలో దాదాపు 2000 మంది ఎంఎస్‌యుడితో బాధపడుతున్నారు. ఎంఎస్‌యుడి ఉన్న చాలా మంది నవజాత శిశువుల్లో మొదట్లో స్క్రీనింగ్, రక్తం, మూత్రం, పరీక్షలు, ఇఎస్ఐ వంటి పరీక్షల ద్వారా వ్యాధిని గుర్తిస్తారు.

# సమసమాజానికి దిక్సూచి కార్ల్



కార్ల్ మార్క్ 1883 మార్చి 14న మరణించారు. మార్చి 17న లండన్‌లోని హైగేట్లో మార్క్ సమాధి దగ్గర ఆయన జీవనసహచరుడు ఏంగెల్స్ ప్రసంగిస్తూ డార్విన్ ఏ విధంగా జీవప్రకృతి అభివృద్ధి నియమాన్ని కనుగొన్నారో సరిగ్గా అదే విధంగా మార్క్ మానవ చరిత్ర అభివృద్ధి నియమాన్ని కనుగొన్నారు%ఔ% మార్క్ పేరు యుగయుగాల వరకు సజీవంగా వుంటుంది. ఆయన కృషి చిరస్థాయిగా వుంటుంది అని చెప్పిన మాటలు అక్షర సత్యాలు. మార్క్ 141వ వర్ధంతికి ఒక వ్యాసం రాయాలని కార్ల్ మార్క్ పేరును బింగ్ సెర్చ్‌లో చూస్తే 1 కోటి 55 లక్షల ఫలితాలు వచ్చాయి. ఇతర ప్రముఖులకు అందనంత ఎత్తులో మార్క్ ఉన్నాడు. 141 సంవత్సరాల తర్వాత కూడా ప్రపంచం అంతా చర్చిస్తున్న అత్యంత ప్రభావశీల వ్యక్తిగా కొనసాగుతున్నాడు. ఈ వెతుకులాటలో మరో పుస్తకం కనిపించింది. మార్క్ ఇండియాకు వచ్చారు (%ఘీతీఇ షశీఎవం˜శీ ×అఒఖు%) అన్న పేరు ఆకర్షించింది. ఈ పుస్తకాన్ని 1975లో మనోహర్ బుక్ సర్వీసెస్ వారు ప్రచురించారు. ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు పిసి జోషి, కె దామోదరన్‌లు సంయుక్తంగా సుదీర్ఘమైన ముందుమాట రాశారు. ఈ ముందుమాట లోరెండు ఆసక్తికరమైన విషయాలు ఉన్నాయి. మొదటిది మార్క్ జీవించి ఉన్న కాలంలోనే ఆయనతో కలకత్తాకు చెందిన తొలి సోషలిస్టు భావజాలికులు నెలకొల్పుతున్న సంబంధాల ప్రస్తావన ఆశ్చర్యపరిచింది. మార్క్ సారథ్యంలో 1866లో ప్రారంభమైన ఇంటర్నేషనల్ వర్కింగ్ మెన్స్ అసోసియేషన్‌లో భారతదేశపు విభాగాన్ని ఏర్పాటు చేయడానికి అనుమతించమని కోరుతూ ఈ కలకత్తా మిత్రులలో ఒకరు లేఖ పంపించారు. 1871 ఆగస్టు 15న జరిగిన ఇంటర్నేషనల్ జనరల్ కౌన్సిల్‌లో ఆ లేఖను చర్చించినట్లు మినిట్స్‌లో పేర్కొన్నారు. ఈ విభాగం ఏర్పాటుకు అనుమతిస్తూ, స్వయం పోషకంగా వుండాలని, స్థానికులను సభ్యులుగా చేసుకోవాలని సలహా ఇచ్చినట్లు మినిట్స్‌లో వున్న దానిని ముందుమాటలో ఉటంకించారు. అంతేకాదు 1871 ఆగస్టు 19న 'ది ఈస్టర్న్ పోస్టు నెంబరు 151' లో ఇంటర్నేషనల్ జనరల్ కౌన్సిల్ సమావేశంపై ప్రచురించిన వార్తలో కలకత్తా నుంచి అందిన ఉత్తరంలోని కొన్ని భాగాలను ఉటంకిస్తూ వచ్చిన వార్తను యథాతథంగా మన ముందుంచారు. అధికారయుతంగా ఇంత సమాచారం దొరికినప్పటికీ కలకత్తా బృందం పేర్లు మాత్రం రికార్డులలో కనిపించలేదని ముందుమాటలో రాశారు. రెండో అంశం : సోవియట్ విప్లవం తర్వాత మార్క్, ఎంగెల్స్, లెనిన్ రచనలు చాలా వచ్చాయి. కాని, రష్యన్ విప్లవానికి ముందే 1912లో ఉత్తర భారతదేశానికి చెందిన హరదయాళ్, కేరళకు చెందిన రామకృష్ణ పిళ్ళైలు మార్క్ జీవిత చరిత్రలు రాశారు. ఆ రెండు పుస్తకాలను ఇందులో ప్రచురించారు. మార్క్ జీవించివున్న కాలంలో, రష్యన్ విప్లవం జరగడానికి ముందుగానే ఇలా మార్క్ భారతదేశానికి వచ్చిన అపురూపమైన విషయాలను ఈ పుస్తకం వెల్లడిస్తుంది. రష్యన్ విప్లవ ప్రభావం మన దేశంలో జరుగుతున్న జాతీయోద్యమం మీద గొప్ప ప్రభావాన్ని చూపించింది. మార్క్ భావజాలం, రష్యన్ విప్లవ ప్రభావంతో జాతీయోద్యమంలో భాగంగా 1920లో కార్మిక వర్గాన్ని సంఘటిత పరిచే అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏర్పడింది. 1923లోనే తొలి మే దేను మద్రాసులో సింగార వేలు నిర్వహించి, ఎర్రజెండాను మొదటిసారి ఎగురవేశారు. వివిధ ప్రాంతాల్లో వున్న కమ్యూనిస్టులు 1925లో కమ్యూనిస్టు పార్టీగా సంఘటితం అయ్యారు. కార్మిక సంఘాలతోపాటు వివిధ ప్రజా సంఘాలను నిర్మించి జాతీయోద్యమంలో ప్రజల భాగస్వామ్యాన్ని విస్తరింపజేశారు. గాంధీజీ స్వాతంత్ర్యోద్యమానికి సారథిగా గుర్తింపు పొందినా ఈ ప్రజా సంఘాల ఉద్యమాల ఒత్తిడితోనే గాంధీజీ సహాయ నిరాకరణ నుంచి పూర్ణ స్వరాజ్యానికి, ఉప్పు సత్యాగ్రహం పేరుతో శాసనోల్లంఘనకీ అంతిమంగా సాధించడం లేదా మరణించడం నినాదంతో క్విట్ ఇండియా ఉద్యమానికి పూనుకున్నారు. ఈ ప్రజా ఉద్యమాల వెనుక మార్క్ భావజాలం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. భారతీయ గ్రామీణ వ్యవస్థ ప్రత్యేకతలను, కులవ్యవస్థ పాత్రను విశ్లేషించే వ్యాసాలు రాశారు. అవి నేటికీ అపురూపమైన రచనలుగానే ఉన్నాయి. స్వాతంత్ర్యానంతరం తొలి ఎన్నికల్లో కమ్యూనిస్టులు ప్రధాన ప్రతిపక్షంగా ఎదిగిన క్రమంలో మార్క్ భావజాలం దేశప్రజలలో పొందిన విశేష ఆదరణకి తార్కాణంగా నిలుస్తుంది. తెలుగు రాష్ట్రాలలో మార్క్ భావజాలం రాజకీయరంగాన్నే కాదు సాహిత్య, సాంస్కృతిక, సామాజిక రంగాల్లో విప్లవాత్మక పరిణామాలను తెచ్చింది. 1990 దశకంలో మార్క్‌కు గ్రహణం పట్టినట్లు అనిపించింది. సోవియట్ యూనియన్, సోషలిస్టు దేశాలు కనుమరుగు కావడంతో పెట్టుబడిదారీ ఆర్థికవేత్తలు మార్క్ భావజాలానికి కాలం చెల్లిందని ప్రకటించారు. పెట్టుబడిదారీ వ్యవస్థ చిరస్థాయిగా వుంటుందని ప్రచారం చేశారు. ఈ ప్రచారం మూణ్ణాల ముచ్చ టే అయింది. 2008 నుండి పెట్టుబడిదారీ దేశాలు ఒక దాని తర్వాత మరొకటి చివరికి అన్నీ సంక్షోభంలో కూరుకుపోయా యి. ఉద్దీపనల చిట్కాలు వాటిని గట్టెక్కించలేకపోతున్నాయి. దాంతో పెట్టుబడిదారీ ఆర్థికవేత్తలు బుర్రలు గోక్కుంటున్నారు. పెట్టుబడి చలనసూత్రాల కోసం మార్క్ రచనలే శరణ్యం అంటున్నారు. ఇప్పుడు ప్రపంచ వ్యాపితంగా మార్క్ రచనల అధ్యయనం విస్తారంగా పెరిగింది. పెట్టుబడిదారీ వ్యవస్థలో సంపద కేంద్రీకరణ అనివార్యం అని అదే స్థాయిలో పేదరికం, దారిద్ర్యం మరొక చోట పేరుకుపోతుందని మార్క్ చేసిన విశ్లేషణ నేటి అంతరాల ప్రపంచం తిరుగులేని వాస్తవంగా నిరూపిస్తున్నది. ఈ నేపథ్యంలో 10 సంవత్సరాలు పైబడిన మోడీ పాలనను పరిశీలన చేసుకోవాలి. మోడీ పాలనలో ప్రపంచంలోనే అత్యధికంగా అంతరాలు పెరిగిన దేశంగా మారింది. 2013 నాటికి 50 మంది బిలియనీర్లు అంటే 100 కోట్లకు పైబడిన డాలర్ల సంపదగలవారు లేదా 8000 కోట్లకు రూపాయలకు పైబడిన సంపదగలవారు వుంటే 2024 నాటికి 169 మంది బిలియనీర్లు పుట్టుకొచ్చారు. ప్రపంచ బిలియనీర్లలో అమెరికా, చైనా తర్వాత మూడో స్థానానికి దూసుకుపోయింది. ఈ 169 మంది బిలియనీర్ల దగ్గరే రూ. 78 లక్షల కోట్ల సంపద పోగుపడింది. ఆక్స్‌ఫామ్ నివేదికల ప్రకారం దేశంలో 1 శాతం దగ్గర 46 శాతం దేశసంపద పోగుపడగా 10 శాతంగా ఉన్న బిలియనీర్లు, కార్పొరేట్లు, కుబేరుల దగ్గర మొత్తం దేశ సంపదలో 77 శాతం గుట్టపడింది. ఒక దశాబ్దకాలంలోనే విపరీతంగా దేశంలో సంపద కేంద్రీకరణ జరిగింది. స్థూలంగా 10 ఏళ్ల మోడీ పాలన ప్రధానంగా కార్పొరేట్ల కోసం సాగినపాలన. దాని పర్యవసానంగానే దేశసంపద వారి పంచకు చేరింది. ఈ 10 ఏళ్ల లో 35 శాతం గావున్న కార్పొరేట్ పన్నును అంచెలంచెలుగా 22 శాతానికి తగ్గించారు. వారికే దాదాపు 20 లక్షల కోట్ల అప్పులను రద్దు చేశారు. గతంలో 10 శాతం వున్న వారసత్వ పన్నును పూర్తిగా తొలగించారు. ఇది మోడీ పాలన సంగ్రహ చిత్రం. దేశ సంపదను కార్పొరేట్లు స్వంతం చేసుకుంటూపోతున్నారు. మరో పక్క రైతులు, సామాన్యులు, పేదలు కార్పొరేట్ల అనుకూల పాలనలో నలిగిపోతున్నారు. 10 శాతంగా వున్న కార్పొరేట్ల దోపిడీకి- 75% నలిగి పోతున్న దేశ ప్రజలకీ మధ్య నెలకొన్న వైరుధ్యమే ప్రస్తుత ప్రధాన వైరుధ్యంగా గుర్తించాలి. మార్క్ ఏనాడో చెప్పిన సంపద కేంద్రీకరణ దాని పర్యవసానాలు ఇప్పుడు మోడీ పాలనలో ప్రత్యక్షంగా చూస్తున్నాం. కార్పొరేట్ల దోపిడీని కట్టడి చెయ్యడానికి, శ్రమజీవుల సంక్షేమ విస్తరణకి పోగుపడ్డ సంపద పునఃపంపిణీ తక్షణ అవసరం అయింది. ఈ దిశగా అన్ని వామపక్ష, ప్రజాతంత్ర శక్తులు ప్రజలను సమీకరించే ఉద్యమాలకు సన్నద్ధం కావాలి. మోడీ పాలనాపరంగా బలహీనుడే, ప్రజల మీద భారాలు మోదే సాధారణ రాజకీయ నాయకుడే, కార్పొరేట్ దోపిడీకి ద్వారాలు తెరిచేవాడే.ఆయన ప్రజాకర్షణ ఆయన అనుసరిస్తున్న రాజకీయ విధానాలలో లేదు. విభజన రాజకీయంలో విద్వేష భావజాలంలో వుంది. దానిని తన ఆకర్షణగా మార్చుకునే పరిభాషలో వుంది.

# వరి పొలాల్లో ఉపయోగపడే పనిముట్లు..!












1. వరి పొలాల్లో దమ్ము చేయడం: ముందుగా రెక్కనాగలితో పొలాన్ని లోతుకు దున్ని ఎండకు ఎండబెట్టడం వలన మట్టి అడుగు భాగంలో ఉన్న చీడపీడల అవశేషాలు బయటపడి ఎండకు నశిస్తాయి. అదే కాక తుంగ వంటి కలుపు మొక్కల గడ్డలతో పాటు సమూలంగా బయటపడి నాశనమవుతాయి. ఇలా దుక్కి దున్నిన పొలంలో వరినాటు వేయడానికి ముందు నీటిని సుమారు 10 సెం.మీ. వరకు నిలిపి బాగా దమ్ము చేయాలి. దమ్ము ముఖ్య ఉద్దేశ్యము : నీటి సమ్మేళనంతో మట్టిని చిలికి తద్వారా నీటి అడుగు భాగంలో ఒండ్రుమట్టి పొరను ఏర్పరిచి, పై నిల్వ ఉంచిన నీరు లోపలి పొరల్లో ఇంకి పోకుండా చేయడం ఇందుకు ప్రత్యేకమైన నాగళ్లను మాత్రమే వాడాలి. దమ్ము చేయడానికి వాడవలసిన పరికరాలు :

**ఎ) ఎ.పి.ఏ.యు పడ్లరు :**
ఎడ్లతో సేద్యంచేసే రైతులకోసం ప్రత్యేకించి నిర్మించిన పరికరం. వరి నారుని ప్రధాన పొలంలోకి మార్చినప్పటినుండి (నాట్లు వేసినప్పటినుండి) 5-10 సెం. మీటర్ల నీటిని నిల్వ ఉంచి వరి పైరును సాగుచేయడం పరిపాటి. కాకపోతే ఈ నీటి నిల్వను తగ్గకుండా కాపాడేందుకు మరియు నాట్ల సమయంలో మొక్క వేళ్ళు ఇమడడానికి మెత్తటి భూమిని పొందుపరిచేందుకు "వరిదమ్ము" చాలా అవసరం అనగా ఇలా దమ్ము చేయు గలిగిన దానికై ప్రత్యేకంగా రూపొందించిన ఎ.పి.ఎ.యు. వడ్లరును వాడి అనుకున్న విధంగా వరిదమ్మును చేయగలదు. ఈ విధంగా ఎ.పి.ఎ.యు పడ్లరుతో దమ్ము చేయడం వలన నేల అడుగు భాగంలో ఒక గట్టి మట్టి పొర ఏర్పడి నీటిని లోపలి పొరలలోకి పోకుండా చేసి తద్వారా ప్రధాన పొలంలో పెట్టే సాగునీటి మొత్తాన్ని సుమారు 30-40 శాతం ఆదా చేయవచ్చు. ఎ.పి.ఎ.యు పడ్లరు ఖరీదు రూ.2,800/-,

**బి. విష్ణు పడ్లరు :**
దీనిని ట్రాక్టరుకు తగిలించుకొని వరి పొలంలో దమ్ము చేయడానికి ప్రత్యేకంగా "ఆంధ్రప్రదేశ్ నీటి యాజమాన్య పథకము", తిరుపతి వారు రూపొందించారు. ఈ యంత్రాన్ని నీటిని నిల్వ ఉంచిన పొలంలో దమ్మును సమర్థవంతంగా చేయవచ్చును. ఈ యంత్రంలో 36 లేదా 40 కర్రలు కలిగి ముందుకు లాగడం వలన మధ్యలో అమర్చబడిన షాఫ్ట్ తిరిగి, దానితో పాటు అమర్చిన పలకలు లేదా తెడ్డును త్రిప్పుతుంది. ఇలా త్రిప్పేప్పుడు మట్టి ముద్దలను పైకి క్రిందకు కలియత్రిప్పి చిలకడం వలన దమ్ము నాణ్యత పెంపొందిస్తుంది, ఇలా దమ్ము చేసిన పొలాన్ని పలక సహాయంతో చదును చేసి 12-24 గంటలు కదపకుండా ఉంచి ఆపై పొలంలో నాట్లను వేసుకోవాలి. ఇలా చేయడంవలన వరి నాట్లకు కావలసిన మెత్తటి పొర ఏర్పడుతుంది. అంతేకాక వరి సాగులో సాగునీటి ఆదా 40 శాతం వరకు మరియు దమ్ముచేసే సమయము 50 శాతం వరకు తగ్గించవచ్చునని పరిశోధనాపూర్వకంగా నిరూపించబడిరది. దీని ఖరీదు రూ.18,000/- నుంచి 22,000/- వరకు ఉంటుంది.

**సి. రోటోవేటర్:**
రోటోవేటరు మెట్ట సేద్యంలోనే కాక వారిదమ్ము చేయడానికి సమర్థవంతంగా వాడవచ్చును. ఇది ముందు వివరించిన విధంగా ట్రాక్టరు/పవర్ టిల్లర్ యొక్క పి.టి.ఓ. షాఫ్ట్ ద్వారా నడుపబడే యంత్రము దీనికి అమర్చబడిన ఒంపు కర్రల పి.టి.ఒ ద్వారా అందిన శక్తితో వేగంగా తిరిగి తిప్పి మట్టిగడ్డలను నూర్చి నీటిలో చిలకరిస్తుంది. ఇలా చేయడం వలన వరినాట్లుకు కావలసిన దమ్ము నాణ్యత పెరిగి నీటిని వేలలోపలికి ఇంకి పోకుండా పూర్తిగా అరికడుతుంది. అంతేకాక ఈ రోటోవేటర్ను వాడే పక్షంలో దుక్కిని నాగలితో దున్నే అవసరం కూడా ఉండదు. కాకపోతే నీటిని నిల్వ ఉంచిన పొలంలో రోటోవేటర్ సహాయంతో ట్రాక్టర్/పవర్ టిల్లర్ మొదటి గేరులో అంటే అతి తక్కువ వేగంలో దమ్ము మొదలు పెట్టాలి. ఆ తరువాత వేగం పెంచి దమ్ము నాణ్యతను పెంచవచ్చు. ఇలా చేయడం మూలంగా మామూలు వద్దతితో పోలిస్తే 60 శాతము సమయాన్ని, 40 శాతము సాగునీటిని తగ్గించి, నాణ్యమైన దమ్మును పొందవచ్చును. దీని ఖరీదు రూ? 1,00,000 వరకు ఉంటుంది.

**డి. పళ్ళెపు దంతి:**
ఈ పళ్ళెపు దంతిని మెట్ట సేద్యంలోనే కాక, వరిపొలాల్లో దమ్ము చేయడానికి కూడా సమర్థవంతంగా వాడవచ్చును. కాకపోతే, ఈ పళ్ళెపు దంతులలో సింగిల్ యాక్షన్ డిస్క్ హారో (ఒకే వరుసలో అమర్చబడిన పళ్ళాల దంతి) ని మాత్రమే దమ్మును చేయడానికి వాడవలెను. ఇలా అడుసు పొలంలో దమ్ము చేసిన తరువాత చదును చేసే పలకను వాడి నేల ఉపరితలాన్ని చదును చేయడం వరి పంట నీటి యాజమాన్యంలో చాలా ముఖ్యమైన పని. ఈ పరికరం ద్వారా సాగు నీటిని 20% వరకు ఆదా చేయవచ్చునని నిరూపించబడినది. పళ్ళెపు దంతి ఖరీదు రూ.30,000/-,

**2. పచ్చిరొట్టె ఎరువును కలిపే ట్రాంప్లర్ :**
రైతాంగం వరి పొలంలో నేల స్వభావాన్ని బట్టి పోషకాలు మరియు మట్టి భౌతిక పరిమాణాలను మెరుగు పరిచేందుకు జనుము లేదా జీలుగలను (లేదా) రైతుకు అందుబాటులో ఉన్న ఇతర పచ్చిరొట్టె ఎరువును కలుపడం పరిపాటి. ఈ పచ్చిరొట్టి ఎరువుకై పండిరచే నేలలో కలిపేందుకు దున్ని పొలంలో నీటిని నిల్వ ఉంచి ఈ ట్రాంప్లర్ను వాడాలి. దీనిలో ఎడ్ల సహాయంతో నడిపేవి మరియు ట్రాక్టరు సహాయంతో నడిపేవి విడి విడిగా రూపొందించబడిరది. ఈ ట్రాంప్లర్కు అమర్చిన పొడవాటి కత్తులు (బ్లేడ్స్), పరికరాన్ని లాగినపుడు నేలపై పరచబడిన పచ్చి ఆకును కత్తిరించి మట్టిలోపలకు త్రొక్కుతూ మట్టిని కొంతవరకు తిరగ తిప్పుతుంది. ఇలా ట్రాంప్టర్ను వాడి పచ్చిరొట్టె ఎరువును తొందరగా మట్టిలోకి కలపడమేకాక సమర్థవంతంగా కుళ్ళిందుకు గం దీని ఆకార నిర్మాణాలను చూసి పొరపాటుతో పరి దమ్ముకు చేసే యంత్రంగా వాడడం ఏ మాత్రం ఉపయోగకరం కాదు..

**3. ఎ. వరి డ్రమ్ సీడరు :**
దీని ద్వారా " ఒకే సారి ఎనిమిది వరుసలలో సాళ్ళమధ్య 20 లేదా 25 సెం.మీటర్ల దూరంలో విత్తేందుకు వీలవుతుంది. మనము నాటాలనుకున్న వరి విత్తినాన్ని 24 గంటలు నానబెట్టి 12 గం? మండె కట్టి, గింజల నుండి మొలక ఆరంభదశలో పరికరానికి అమర్చిన నాలుగు డబ్బాలలో నింపాలి. ఇలా డబ్బాలను 3/4 వరకు నింపి, పరికరాన్ని ముందుగా దమ్ముచేసి చదును చేసిన పొలంలో చక్రాల సహాయంతో పరికరానికి అమర్చిన, చేతిపిడి సహాయంతో లాగడం వలన చక్రాలు తిరిగి డబ్బాలు తిరిగి, డబ్బాలకున్న రంధ్రాల ద్వారా పొలంలో వరుసగా పడుతుంది. ఈ వరుసలు పాడవకుండా పొలంలో వారం వరకు పలుచటి నీరు మాత్రమే పెట్టాలి. డ్రమ్ సీడరును లాగడానికి ఒకరు, ఒకరు విత్తనం అందించడానికి అవసరము కావడం వలన వరి నాటే ఖర్చు బాగా తగ్గి సుమారు రూ.1500/- నుండి రూ.2000/- వరకు ఆదా చేయవచ్చునని పరిశోధనల ద్వారా నిరూపించబడిరది. ఈ డ్రమ్ సీడరును ఉపయోగించి రోజుకు 2-3 ఎకరాల వరి నాటవచ్చును.

**బి. వరి నాటే యంత్రాలు :**
ఈ పద్ధతిలో ప్లాస్టిక్ ట్రేలు సుమారు 600 గ్రా?ల మట్టిని నింపి ఆపై విత్తనాన్ని పరచి ఆపై మట్టి మరియు ఎక్కువ పశువుల ఎరువు లేదా వర్మికంపోస్టు వేయడం ఆపై నీరు చిలకరించడం వరకు ఒకే కన్వేయర్ యంత్రం ద్వారా నిర్వర్తించవచ్చును. ఇలాంటి 80 ట్రేలు ఒక ఎకరా పొలానికి కావల్సివుంటుంది. ఈ ట్రేలను పొలంలో ఒక మూలన పలుచటి నీటిని కట్టి దాంట్లో వుంచి 15 నుంచి 25 రోజులు పెంచి నారును యంత్రం ద్వారా సమర్థవంతంగా నాటవచ్చును. నారు నాటేందుకు ముందు పొలాన్ని బాగా దమ్ము చేసి, చదును చేసుకోవడం చాలా ముఖ్యం అంతేకాక పొలాన్ని ఆరబెట్టాలి. నాటే ముందు పలుచగా నీరు పెట్టడం వల్ల వరి నారు నాటే యంత్రం సులువుగా నడిపేందుకు ఈ యంత్రం ద్వారా నాటినపుడు 8 సాళ్ళలో ఒకే మారు నాటడం జరుగుతుంది. ఈ యంత్రం ద్వారా రోజుకు 2-6 ఎకరములు వరినాట్లను వేయవచ్చును. వ్యవసాయ కూలీలు ఖర్చు సుమారు 45 శాతం తగ్గుతుంది. దీని ఖరీదు రూ. 2,75,000/- నుండి రూ. 18,00,000/- వరకు ఉంటుంది.

# తాటి పండు ఆవశ్యకత మరియు విలువ ఆధారిత ఆహార పదార్థాలు..!



గ్రామీణ భారతంలో తాటి చెట్టు అత్యంత ప్రాధాన్యత గలది. తాటి చెట్టు భాగాలలో పనికి రానిది ఏదీ లేదు. మన దేశంలో తీరప్రాంత రాష్ట్రాల్కెన గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, గోవా, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా మరియు బెంగాల్లో తాటి చెట్లు అధికంగా ఉన్నాయి. ఇవి భారతదేశంలో సుమారు 15 కోట్లు ఉన్నట్లు అంచనా. అందులో అధికంగా తమిళనాడులో ఆ తరువాత ఆంధ్ర ప్రదేశ్లో ఉన్నాయి. ఆంధ్ర ప్రదేశ్లో సుమారు 3 కోట్లు తాటి చెట్లు ఉన్నాయని అంచనా. చక్కెర నిచ్చు చెట్లలో తాటి, ఖర్జురా, కొబ్బరి మరియు జీరిక ముఖ్యమైనవి. వీటిలో తాటిలో ఎక్కువ చక్కెర ఉంటుంది. ఈ చెట్లు సహజ సిద్ధముగా పెరిగి విరివిగా లభించును. అందువల్ల చాలా ప్రాముఖ్యత కలదు.తాటిలోని అన్ని భాగాలు ఉపయోగకరమైనవి. దాదాపు 800 పైగా ఉపయోగాలు ఉన్నాయని అంచనా. ఇందులో ముఖ్యమైనవి ఎనీరా, ముంజెలు, పండ్లు, తేగలు మరియు బుర్రముంజె తినేవాటిలో ముఖ్యమైనవి. వీటితోపాటు వివిధ భాగాలనుండి అనేక రకాల్కెన పీచు లభించును. వీటిలో ఆడచెట్ల నుండి మాత్రమే లభించు పండ్లు ఆగష్టు నుండి అక్టోబరు వరకు చాలా విరివిగా లభించును.తాటి పండ్లు బాగా పక్వానికి వచ్చిన తరువాత వటికవే రాలుతాయి. సరాసరి ఒకచెట్టు నుండి 250 పండ్లు లభించును. తాటి పండులో 1 నుండి 3 టెంకలు ఉంటాయి. 74 % పండ్లలో మూడు టెంకలు ఉంటాయి. రెండు టెంకలు గల పండ్లు 18% ఉంటాయి. మిగిలిన 8% ఒక టెంకను కలిగి ఉంటా యి. తాటి పండులో గుజ్జు 11 శాతం, పీచు 13.5 శాతం మరియు టెంకలు 67.5 శాతంతో పాటు పైతొక్క 8 శాతముంటుంది. ఒక్కొక్క పండులో సుమారు 300 గ్రా. గుజ్జు లభించును. తద్వారా ఒక చెట్టు నుండి 75 కిలో గుజ్జు లభించును. ఆంధ్రప్రదేశ్లో గల 1.5 కోట్ల ఆడ చెట్ల నుండి ఒక కోటి మెట్రిక్ టన్నుల గుజ్జు లభ్యత కలదు. ప్రస్తుతం ఒక శాతం గుజ్జు కూడా వినియోగంలో లేదు, చాలా తక్కువ పరిమాణంలో ఇళ్ళలో తాటి ఇడ్లి, రొట్టె చేసుకొంటారు. ఈ గుజ్జును ఉపయోగించి పరిశ్రమ పెట్టుటకు చాలా అవకాశలు కలవు.

**తాటి గుజ్జు లోని పోషక విలువలు :** తాటి గుజ్జు దాదాపు 78 % తేమ మరియు 15 % చక్కెరలు కలిగి ఉంటుంది. మాంసకృత్తులు 3 %, పీచు పదార్థము 1.7 % తో పాటు ఖనిజ లవణాలు 4.4 % మరియు 100 గ్రా.లలో 3.2 మి.గ్రా. బీటా కెరోటిన్ను కలిగి ఉండును. వీటితో పాటు "సి" విటమిన్ మరియు అనేక పోషక విలువలు సమృద్ధిగా ఉండును. మామిడి పండ్ల కంటే అధికంగా పోషక విలువలు కలిగి ఉంటుంది.సాధారణంగా తాటి గుజ్జు లభించే సమయంలో సేకరించి చాపల మీద సన్నని పొరలగ వేసి ఎండలో ఆరబెట్టి తాండ్ర తయారు చేస్తారు మరియు ఈ తాటి పండ్ల గుజ్జును నేరుగా గాని, విరి పిండి గోధుమ పిండిలో కలిపి వివిధ రకాల ఆహార పదార్థాలు తయారు చేయవచ్చు.

తాటి పండును వేడి నీటిలో పది నిమిషాలు ఉంచడం ద్వారా సులభంగా గుజ్జును వేరు చేయవచ్చు మరియు సహజంగా తాటిలో గల కొంచెం చేదును తొలగించవచ్చును, చేదును ఆవిరిలో ఉడికించండం ద్వారా కుడా చేదును పుర్తిగా తొలగించవచ్చును.

**తాటి గుజ్జు నుండి ఆహార పదార్థాలు :**

**శీతల పానీయం :**
తాటి గుజ్జుకు తగినంత పరిమాణంలో చక్కెర కలిపి 0.5% నిమ్మ ఉప్పును 0.1% సోడియం బెంజోయేట్ మరియు కావలసిన రంగును కలిపి తాజా పానీయమును చేసుకోవచ్చు. దీన్ని తగిన విధంగా నిల్వ ఉంచినచో రెండు నెలల వరకు నిల్వ ఉంచవచ్చు. తాటి గుజ్జును ఇతర పండ్ల గుజ్జుతో కలిపి వివిధ రకాల్కెన పానీయాలు తయారు చేయవచ్చు. ఇందులో పైనాపిల్, ద్రాక్ష, బత్తాయి వాడవచ్చు. తాటి గుజ్జులో మూడో వంతు ఇతర పండ్ల గుజ్జును తీసుకోవాలి.

**స్క్వాష్ :** తాటి గుజ్జుకు చిక్కబడిన చక్కెర ద్రావణాన్ని కలపడం ద్వారా స్క్వాష్ తయారు చేయవచ్చు. సుమారు 200 గ్రా. గుజ్జుకు 300 గ్రా. చక్కెర మరియు చిటికెడు నిమ్మ ఉప్పు మరియు సోడియం బెంజోయేట్ ఒక లీటరు నీరు అవసరం. దీన్ని పరిశుభ్రమైన సీసాల్లో కొంచెం ఖాళీ ఉంచి నింపడం ద్వారా నిల్వ ఉంచవచ్చును.

**జాము :** ఒక కె. జి. తాటి గుజ్జును అరగంట సేపు వేడిచేసి అర కిలో చక్కెర కలపి 2 గ్రా. నిమ్మ ఉప్పును కలిపి చిక్కబడే వరకు మరగించడం ద్వారా జాము తయారు చేయవచ్చును. ఇందులో మొత్తం చెక్కర శాతము 68 బ్రిక్స్ ఉండును.

**తాటి తాండ్ర లేదా ఫ్రూట్ బార్ :** తాటి గుజ్జుకు తగినంత పరిమాణంలో చక్కెర కాని తాటి చక్కెర కాని కలిపి 0.5% నిమ్మ ఉప్పును 0.1% సోడియం బెంజోయేట్ కలిపి ఎండలో గాని వేడి గాలి యంత్రాలలో గాని, ఎండబెట్టడం ద్వారా తయారు చేయవచ్చు.

**చిక్కబడిన గుజ్జు :**
తాటి గుజ్జును 0.1% సోడియం బెంజోయేట్ కలిపి అరగంట సేపు వేడిచేసి పరిశుభ్రమైన సీసాలలో నింపడం ద్వారా నిల్వ ఉంచవచ్చును.తాటి గుజ్జును ఫోమింగ్ ఎజెంట్తో కలిపి ఎండబెట్టడం ద్వారా పిండి రూపంలోకి మార్చవచ్చును. దీన్ని ఉపయోగించి చాక్లెట్స్, బిస్కెట్స్ మరియు ఇతర అనేక రకాల్కెన ఆహార పదార్థాలు తయారు చేయవచ్చును.

# లక్షల్లో లాభాలు పొందాలనుకుంటున్నారా?
# అయితే ఇప్పుడే డెయిరీ ఫార్మ్ మొదలు పెట్టండి..!



వ్యవసాయ అనుబంధ రంగమైన పాడిపెంపకం.. రైతులకు భారీ ఆదాయం తెచ్చిపెడుతోంది. అయితే నిర్వహణపై అంతగా అవగాహన లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ముఖ్యంగా పశువులకు అందించే దాణా విషయంలో వైఫల్యం పొందుతున్నారు. దీంతో పాటు మేలు జాతి పశువులు కాకుండా.. తక్కువ పాల దిగుబడినిచ్చే పశువులను ఎంపిక చేస్తున్నారు. కాబట్టి, డెయిరీ నిర్వహణలో ఈ జాగ్రత్తలు తీసుకుంటే మేలైన ఆదాయం పొందవచ్చు.మేతలో జాగ్రత్తలు: పశువుకు అందించే మేతపైనే పాల దిగుబడి ఆధారపడి ఉంటుంది. కాబట్టి, పప్పు ధాన్యాలతో పాటు పచ్చి, ఎండు గడ్డిని అందించే ప్రయత్నం చేయండి. ప్రతీ 2-2.5 లీటర్ల పాలకు రెండు కిలోల చొప్పున మేత అందించండి. అధిక ఖర్చయినా.. వీలైనంత వరకు మినరల్ మిక్చర్ పెట్టండి. జంతువులు ఇచ్చే పాల సామర్థ్యం ఆధారంగా మేత పెట్టాలి. ముఖ్యంగా గేదెలు, ఆవులకు ఇచ్చే మేతలో 60-65% పీచు పదార్థాలు, 30-40 దాణా ఉండేలా చూడాలి. పాలు పితకడానికి కనీసం రెండు గంటల ముందు నీరు, మేత ఇవ్వడం మేలు.

**పాలు పితకడంలో జాగ్రత్తలు**
పాలు పితికేటప్పుడు షెడ్ ను శుభ్రంగా ఉంచుకోవాలి.

పితకడానికి ముందు గేదె/ఆవు పొదుగు, చనులను గోరువెచ్చని నీటితో శుభ్రం చేయాలి. గేదెకు చాఫ్ కట్టర్ తో కత్తిరించిన గడ్డిని మాత్రమే అందించాలి. పాలు పితికే వ్యక్తి చేతులకు ఎక్కువగా గోళ్లు ఉండకుండా. చూడాలి. శానిటైజర్ తో చేతులను శుభ్రం చేసుకోవాలి.

పాలు పితికే సమయంలో పొగ తాగడం, మద్యం సేవించి పిండొద్దు. తల వెంట్రుకలు చిన్నవిగా ఉండాలి.

పాలు పితికే పాత్రలు శుభ్రంగా ఉంచాలి. అపరిశుభ్రమైన పాత్రలు ఉపయోగిస్తే పాలు త్వరగా చెడిపోతాయి.

పాలు పిండే మొదటి ధారల్లో సూక్ష్మ క్రిములుంటాయి. కాబట్టి, వేరే పాత్ర లేదా నేలపై పిండాలి.

పాలు పిండిన తర్వాత చనులను అయోడిన్ ద్రావణంలో ముంచాలి. పాలు ఎక్కువ రోజులు నిల్వ ఉండాలంటే పాల ఉష్ణోగ్రత తగ్గించాలి.

యంత్రంతో పాలు పితకడం: డెయిరీ ఫామ్ నిర్వహిస్తున్న రైతులు, వ్యాపారస్తులు పాలు పితకడం కోసం యంత్రాలను ఉపయోగించడం ఉత్తమం. ఎందుకంటే అధిక పాల ఉత్పత్తి ఉన్న పశువుల్లో చేతి ద్వారా ఎక్కువ సేపు పాలు పితకాలంటే కష్టమవుతుంది. సాధారణంగా ఒక పశువులో పాలు పితకడం కేవలం 5-6 నిమిషాల్లోనే పూర్తి చేయాలి. ఇలా పితక్కపోతే కొన్ని పాలు పొదుగులోనే ఉండి, పొదుగు వాపు వ్యాధులకు దారితీస్తుంది. ఫలితంగా పాల ఉత్పత్తి తగ్గి రైతు నష్టపోతాడు. కానీ యంత్రం ఉపయోగించి పాలు పితికితే.. పాలను శుభ్రంగా తీయడంతో పాటు, వ్యాధులను దూరం చేయవచ్చు. దీంతోపాటు చనుల్లో పాలు పూర్తైన తర్వాత చనులకు తగిలించిన కప్పులు వాటికవే ఊడిపోతాయి. కాబట్టి, ఎలాంటి ఇబ్బందీ ఉండదు. అయితే ఈ యంత్రాలన్నీ పశువులను ఎక్కువ పాలు ఇచ్చేలా ప్రేరేపిస్తాయి. కాబట్టి, అధిక పాల ఉత్పత్తి అవుతుంది.

దూడలతో ఆదాయం: డెయిరీ ఫామ్ తో లాభాలు ఎలా వస్తాయంటే దూడల ద్వారా అని ఇట్టే చెప్పేస్తారు. అవునండీ, పాలతో మాత్రమే లాభాలు వస్తాయనుకుంటే మీరు పొరబడినట్లే. ముఖ్యంగా నిర్వహణ కోసం మీరు తెచ్చుకునే గేదె ఆవు 10-15 రోజుల్లో ఈనే విధంగా ఉండాలి. అలాంటప్పుడే మీరు దూడ, పాలు.. రెండింటితో లాభాలు గడించవచ్చు. దూడను పెంచి, చూడి కట్టిన తర్వాత విక్రయిస్తే మీరు రెట్టింపు ధర పొందవచ్చు. అయితే మీరు విక్రయించే దూడ కూడా మంచి బ్రీడ్ అయి ఉండాలి. ఎక్కువ పాలు, అధిక వెన్న శాతం కలిగి ఉండాలి. సాధారణ దూడలు అయితే మాత్రం ఆశించిన ధర లభించకపోవచ్చు. ముఖ్యంగా మీ డెయిరీ ఫాంలోనే స్వయంగా కృత్రిమ గర్భధారణ చేయిస్తున్నట్లైతే మీరు నాణ్యమైన బ్రీడ్ ఎంపిక చేసుకోండి. ఈ విధంగా మీరు డెయిరీ ఫామ్ లాభాలు పొందవచ్చు.

# బంగారం ధరలు

| | | |
|---|---|---|
| హైదరాబాద్ | 87,800.0 | 87,700.0 |
| ముంబయి | 87,490.00 | 87,390.00 |
| న్యూఢిల్లీ | 87,670.00 | 87570.00 |



# వ్యాపారం

## ఈ ఐదుగురు పొరపాటున కూడా క్రెడిట్ కార్డ్ తీసుకోకూడదు..



చాలా మంది క్రెడిట్ కార్డులు వాడుతుంటారు. సకాలంలో క్రెడిట్ కార్డు బిల్లు చెల్లించకుంటే తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవచ్చు. అయితే పొరపాటున ఈ ఐదుగురు వ్యక్తులు క్రెడిట్ కార్డు తీసుకోవద్దని నిపుణులు చెబుతున్నారు. మరి వారు ఎవరెవరో తెలుసుకుందాం..

మీరు ఆలోచించకుండా కొనుగోళ్లు చేస్తే లేదా కొన్ని వస్తువులను పదే పదే కొనుగోలు చేస్తే, క్రెడిట్ కార్డులు మిమ్మల్ని అప్పుల ఊబిలో కూరుకుపోయేలా చేస్తాయి. పరిమితి తరచుగా అయిపోతున్నప్పుడు కొత్త కార్డులు పొందడం అలవాటుగా మారవచ్చు. అటువంటి పరిస్థితిలో వడ్డీ పెరుగుతుంది. ఇది రుణాన్ని తిరిగి చెల్లించడం కష్టతరం చేస్తుంది.మీరు ఆలోచించకుండా కొనుగోళ్లు చేస్తే లేదా కొన్ని వస్తువులను పదే పదే కొనుగోలు చేస్తే, క్రెడిట్ కార్డులు మిమ్మల్ని అప్పుల ఊబిలో కూరుకుపోయేలా చేస్తాయి. పరిమితి తరచుగా అయిపోతున్నప్పుడు కొత్త కార్డులు పొందడం అలవాటుగా మారవచ్చు. అటువంటి పరిస్థితిలో వడ్డీ పెరుగుతుంది. ఇది రుణాన్ని తిరిగి చెల్లించడం కష్టతరం చేస్తుంది.మీరు మీ %జువీ×%, లోన్ లేదా మొబైల్ బిల్లును సకాలంలో చెల్లించకపోతే మీరు మీ క్రెడిట్ కార్డ్ బిల్లును కూడా కోల్పోవచ్చు. మీరు ప్రతి నెలా ఆలస్య రుసుములు, అధిక వడ్డీ రేట్లు చెల్లించాల్సి రావచ్చు. ఇది మాత్రమే కాదు %జ×దీ×రా% స్కోరు కూడా క్షీణించవచ్చు. దీని కారణంగా భవిష్యత్తులో రుణం పొందడం కష్టమవుతుంది.

మీరు మీ°న్ లేదా మొబైల్ బిల్లును సకాలంలో చెల్లించకపోతే మీరు మీ క్రెడిట్ కార్డ్ బిల్లును కూడా కోల్పోవచ్చు. మీరు ప్రతి నెలా ఆలస్య రుసుములు, అధిక వడ్డీ రేట్లు చెల్లించాల్సి రావచ్చు. ఇది మాత్రమే కాదు %జ×దీ×రా% స్కోరు కూడా క్షీణించవచ్చు. దీని కారణంగా భవిష్యత్తులో రుణం పొందడం కష్టమవుతుంది.

మీకు ఇప్పటికే గృహ రుణం, వ్యక్తిగత రుణం లేదా ఇతర బాధ్యతలు ఉంటే మీ క్రెడిట్ కార్డ్ ఖర్చులు మరింత పెరగవచ్చు. మీ ప్రస్తుత రుణం ఈఎంఐ చెల్లించడంలో మీరు ఇబ్బంది పడవచ్చు. మరిన్ని రుణాలు తీసుకోవడం వల్ల మీ ఆర్థిక పరిస్థితి మరింత దిగజారవచ్చు. మీకు ఇప్పటికే గృహ రుణం, వ్యక్తిగత రుణం లేదా ఇతర బాధ్యతలు ఉంటే మీ క్రెడిట్ కార్డ్ ఖర్చులు మరింత పెరగవచ్చు. మీ ప్రస్తుత రుణం ఈఎంఐ చెల్లించడంలో మీరు ఇబ్బంది పడవచ్చు. మరిన్ని రుణాలు తీసుకోవడం వల్ల మీ ఆర్థిక పరిస్థితి మరింత దిగజారవచ్చు.

కనీస చెల్లింపు చేయడం ద్వారా మీరు క్రెడిట్ కార్డును ఉపయోగించుకోవచ్చని మీరు అనుకుంటే, ఇది మీ అతిపెద్ద తప్పు కావచ్చు. ఎందుకంటే బకాయి ఉన్న మొత్తంపై వడ్డీ పెరుగుతూనే ఉంటుంది. దీని వలన అప్పు అనేక రెట్లు పెరుగుతుంది.

## కలిసొచ్చిన అదృష్టం రూ.10 వేల సిప్‌తో చేతికి రూ.2 కోట్లు!




ది లార్జ్, మిడ్-క్యాప్ ఈక్విటీ ఫండ్ల వర్గంలోకి వస్తుంది. ఈ స్కిమ్‌ను మార్చి 11, 2005న ప్రారంభించారు. ఇది బాటమ్-అప్ స్టాక్ పెట్టుబడి వ్యూహాన్ని ఉపయోగిస్తుంది. ఈ ఫండ్ భవిష్యత్తులో సంపన్నులు అయ్యే అవకాశం ఉన్న మిడ్‌క్యాప్ కంపెనీల షేర్లలో పెట్టుబడి పెడుతుంది..

%మీరు లక్షాధికారి కావాలనుకుంటున్నారా? అలా అయితే, ఈ వార్త మీ కోసమే. చాలా మంది నేరుగా స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టడానికి బదులుగా మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెడుతున్నారు . మ్యూచువల్ ఫండ్లలో %సూఞూ%ల ద్వారా లక్షాధికారిగా మారడం సాధ్యమే. కానీ దానికి క్రమశిక్షణ, ఓర్పు, సరైన వ్యూహం అవసరం. అలాంటి ఒక నిధి కెనరా రోబెకో ఎమర్జింగ్ ఈక్విటీస్ ఫండ్. ఈ పథకం వల్ల కేవలం రూ.10 వేల %సూఞూ% పెట్టుబడిదారులు మాత్రమే లక్షాధికారులు అయ్యారు.కెనరా రోబెకో ఎమర్జింగ్ ఈక్విటీ ఫండ్ 20 సంవత్సరాలలో నెలకు కేవలం రూ.10,000 %సూఞూ%ని రూ.1.9 కోట్లుగా మార్చింది. ఆ పెట్టుబడిదారుడు ఈ పథకంలో నెలకు రూ.10,000 చొప్పున 10 సంవత్సరాలు పెట్టుబడి పెట్టి ఉంటే నేడు డబ్బు విలువ రూ.28.47 లక్షలు అయ్యేది.

%స్కీమ్ అంటే ఇది కదా మావ.. రూ.12 లక్షల పెట్టుబడితో రూ.3.60 కోట్లు

ఇది లార్జ్, మిడ్-క్యాప్ ఈక్విటీ ఫండ్ల వర్గంలోకి వస్తుంది. ఈ స్కిమ్‌ను మార్చి 11, 2005న ప్రారంభించారు. ఇది బాటమ్-అప్ స్టాక్ పెట్టుబడి వ్యూహాన్ని ఉపయోగిస్తుంది. ఈ ఫండ్ భవిష్యత్తులో సంపన్నులు అయ్యే అవకాశం ఉన్న మిడ్‌క్యాప్ కంపెనీల షేర్లలో పెట్టుబడి పెడుతుంది.

ఈ మ్యూచువల్ ఫండ్ పథకంలో ఐసిఐసిఐ బ్యాంక్, ఇండియన్ హోటల్స్, భారత్ ఎలక్ట్రానిక్స్ వంటి ప్రధాన కంపెనీల షేర్లు ఉన్నాయి. ఇదే సమయంలో నెలకు రూ.10 వేల చొప్పున సిప్ చేసిన వారికి ఇన్నేళ్లలో చేతికి రూ. 2 కోట్ల వరకు రావడం విశేషం. చాలా వరకు సిప్ పెట్టుబడుల కోసమే జనం ఆసక్తి చూపిస్తుంటారు. ఇక 2025, జనవరి 31 వరకు ఈ లార్జ్ అండ్ మిడ్ క్యాప్ ఫండ్ ఈక్విటీల్లో 98.30 శాతం పెట్టుబడులు పెట్టగా.. 1.70 శాతం ఇతర ఆస్తుల్లో పెట్టుబడులు పెడుతుంది. మార్కెట్ క్యాపిటలైజేషన్ అలొకేషన్ విషయానికి వస్తే.. ఈ ఫండ్ లార్జ్ క్యాప్ స్టాక్స్‌లో 46.84 శాతం, మిడ్ క్యాప్ స్టాక్స్‌లో 35.32 శాతం, ఇతర అసెట్స్‌లో 1.70 శాతం, స్మాల్ క్యాప్ స్టాక్స్‌లో 16.15 శాతంగా వాటా ఉంది.కేవైసీ పూర్తి చేయండి: %ఖ్జ% ప్రక్రియను ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో పూర్తి చేయండి. కమ్యూనికేషన్ లోపాలను నివారించడానికి మీ సంప్రదింపు వివరాలు సరిగ్గా ఉన్నాయని నిర్ధారించుకోండి.మీ రిస్క్ ప్రొఫైల్ ప్రకారం.. మ్యూచువల్ ఫండ్‌ను ఎంచుకోండి. ఈక్విటీ ఫండ్, డెట్ ఫండ్ లేదా మల్టీ-అసెట్ ఫండ్. మ్యూచువల్ ఫండ్లను అధిక రిస్క్ నుండి తక్కువ రిస్క్ వరకు వర్గీకరిస్తారు. మీ సౌలభ్యాన్ని బట్టి సరైన నిధిని ఎంచుకోండి.

మీరు మ్యూచువల్ ఫండ్‌ను ఎంచుకున్న తర్వాత మీరు సిప్ ఫ్రీక్వెన్సీని నిర్ణయించుకోవాలి. రోజువారీ, వార, నెలవారీ లేదా వార్షికంగా ఎంచుకోవాలి.

# క్రీడలు

## పాకీలకు ఘోర అవమానం.. ఆ లీగ్ లో అమ్ముడుపోని 50 మంది ఆటగాళ్లు!



ఐపీఎల్ లో రాజస్థాన్ రాయల్స్ కోచ్ గా ఉన్న రాహుల్ ద్రావిడ్ తీవ్ర గాయంతో బాధపడుతున్నప్పటికీ, జట్టుకు శిక్షణ ఇవ్వడానికి ఊత కర్రల సాయంతో వచ్చారు. ఆయన అంకితభావం, నిబద్ధత క్రికెట్ అభిమానులను ఆకర్షించింది. ఈ ఘట్టం ద్రావిడ్ క్రికెట్ పట్ల ఉన్న ప్రేమను మరోసారి చాటి చెబుతోంది. సోషల్ మీడియాలో ఈ వీడియో వైరల్ గా మారింది.

రాహుల్ ద్రావిడ్.. ఇండియన్ క్రికెట్ హిస్టరీలో చిరస్మరణీయమైన పేరు. ఓ ఆటగాడిగా, ఓ కెప్టెన్‌గా, ఆ తర్వాత టీమిండియాకు హెడ్ కోచ్‌గా.. ఆయన సేవలు భారత క్రికెట్‌ను నెక్ట్స్ లెవెల్‌కు తీసుకెళ్లాయి. భారత్‌కు 2024లో టీమిండియా వరల్డ్ కప్ అందించిన తర్వాత ద్రావిడ్ తన హెడ్ కోచ్ పదవి నుంచి తప్పుకున్నారు. ఆ తర్వాత ఐపీఎల్‌లో రాజస్తాన్ రాయల్స్ జట్టుకు కోచ్‌గా వెళ్లారు. అయితే తాజాగా ఆయన చేసిన ఓ సాహసోపేతమైన పని మరోసారి క్రికెట్ అభిమానుల మనసును దోచుకునేలా చేసింది. దాంతో క్రికెట్‌పై ఆయన ప్రేమ, నిబద్ధత, అంకితభావాన్ని మరోసారి నిరూపించుకున్నారు.

ఆయన కాలికి పెద్ద గాయమైన కూడా ఏ మాత్రం లెక్కచేయకుండా.. మైదానంలోకి దిగి రాజస్థాన్ రాయల్స్ ఆటగాళ్లకు శిక్షణ ఇచ్చారు. ఇటీవలె క్రికెట్ ఆడుతుంటే ద్రావిడ్ కాలికి పెద్ద గాయమైంది. ఎడమ కాలికి దెబ్బ తాకింది. దీంతో ఆ కాలికి పెద్ద కట్టు కట్టారు. అయితే ఐపీఎల్ 2025 సీజన్ దగ్గర పడుతోన్న తరుణంలో ఆయనే దగ్గరుండి జట్టుతో ప్రాక్టీస్ చేయించేందుకు రంగంలోకి దిగారు. తన గాయం వల్ల జట్టుకు ఎలాంటి నష్టం జరగకూడదనే ఉద్దేశ్యంతో ట్రైనింగ్ క్యాంపులో చేరారు.

సరిగా నడవలేని స్థితిలో ఉన్నప్పటికీ.. ఊతకర్రల సాయంతో రాహుల్ జైపూర్‌లోని ట్రైనింగ్ క్యాంప్‌నకు వచ్చారు. తాను ఇబ్బంది పడుతున్నప్పటికీ ఆటగాళ్లకు శిక్షణ కూడా ఇచ్చారు. దీనికి సంబంధించిన వీడియోను రాజస్థాన్ రాయల్స్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఇలాంటి కోచ్‌ను ఇంకెక్కడా చూడలేం.

## అత్యంత ఖరీదైన ప్లేయింగ్ ఇది చాలా కాస్ట్లీ గురూ!



%ఞూ% 2025 వేలంలో భారీగా బిడ్‌లు నమోదయ్యాయి. అత్యంత ఖరీదైన జట్టులో శ్రేయాస్ అయ్యర్, రిషబ్ పంత్, బట్లర్, జోఫ్రా ఆర్చర్ వంటి స్టార్ ఆటగాళ్లు ఉన్నారు. మొత్తం 193.50 కోట్లతో అత్యంత ఖరీదైన ప్లేయింగ్ %శ×% రూపొందించబడింది. ఈ జట్టు వచ్చే సీజన్‌లో %ఞూ%ను ఓ ఊపు ఊపడం ఖాయమని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. జోస్ బట్లర్ (రూ. 15.75 కోట్లు) %-% విదేశీ ఆటగాడు, ఇంగ్లాండ్ పరిమిత ఓవర్ల నిపుణుడు. అతని శక్తివంతమైన హిట్టింగ్, వేగవంతమైన ఇన్నింగ్స్ ఓపెనింగ్‌కు కీలకం. బట్లర్ మంచి ఫామ్‌లో ఉంటే, మ్యాచ్‌ను ఒక్కరే గెలిపించగలడు. 2025 వేలంలో క్రికెట్‌లోని అత్యుత్తమ ప్రతిభ ఉన్న ఆటగాళ్ల కోసం జట్లు పోటీపడటంతో అపూర్వమైన బిడ్‌లు వచ్చాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బెస్ట్ ఆటగాళ్లను కొనుగోలు చేసేందుకు ఫ్రాంచైజీలు భారీగా ఖర్చు చేశాయి. ఈ నేపథ్యంలో, %ఞూ% 2025 అత్యంత ఖరీదైన ప్లేయింగ్ %శ×% జట్టు రూపుదిద్దుకుంది. ఈ జట్టులో 7 భారతీయ సూపర్‌స్టార్‌లు, 4 అంతర్జాతీయ గేమ్-ఛేంజర్‌లు ఉన్నారు.

ఈ బలమైన టీమ్ మొత్తం విలువ రూ. 193.50 కోట్లు. ఇందులో ప్రతి ఆటగాడు తనదైన శైలిలో మ్యాచ్‌ను మార్చగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాడు.

ఓపెనర్లు: పవర్-ప్యాక్డ్ స్టార్టింగ్ జోడీ

జోస్ బట్లర్ (రూ. 15.75 కోట్లు) %-% విదేశీ ఆటగాడు, ఇంగ్లాండ్ పరిమిత ఓవర్ల నిపుణుడు. అతని శక్తివంతమైన హిట్టింగ్, వేగవంతమైన ఇన్నింగ్స్ ఓపెనింగ్‌కు కీలకం. బట్లర్ మంచి ఫామ్‌లో ఉంటే, మ్యాచ్‌ను ఒక్కరే గెలిపించగలడు.కెఎల్ రాహుల్ (రూ. 14 కోట్లు) %-% భారత ఆటగాడు, ఓపెనర్. ప్రశాంతంగా టెంపోను నిర్వహిస్తూ, స్థిరతను అందించగల ఆటగాడు. అతను బట్లర్‌కు పూర్తి స్థాయి సహకారం అందిస్తూ, భారీ భాగస్వామ్యాన్ని నిర్మించగలడు.

మిడిల్-ఆర్డర్: స్టెబిలిటీ-పవర్ హిట్టింగ్

శ్రేయాస్ అయ్యర్ (రూ. 26.75 కోట్లు) %-% నంబర్ 3 బ్యాటర్. అతను ఇన్నింగ్స్‌కు స్థిరత్వాన్ని అందిస్తూ, కీలక సమయాల్లో బాధ్యతను తీసుకుంటాడు. టాప్ ఆర్డర్‌లో నమ్మదగిన ఆటగాడు.

ఇషాన్ కిషన్ (రూ. 11.25 కోట్లు) %-% ఎగిరిపడే బ్యాట్స్‌మెన్, నంబర్ 4లో బ్యాటింగ్ చేస్తూ, స్పిన్నర్లను ఎదుర్కోవడంలో ప్రత్యేకమైన నైపుణ్యాన్ని కలిగి ఉన్నాడు. మిడిల్ ఓవర్లలో వేగాన్ని పెంచే సామర్థ్యం ఈ జట్టుకు ప్లస్ పాయింట్.

రిషబ్ పంత్ (రూ. 26 కోట్లు, కెప్టెన్, వికెట్ కీపర్) %-% మిడిల్-ఆర్డర్‌లో కీలకమైన ఆటగాడు. అతని ఆట తీరులో ధైర్యం, దూకుడు కనిపిస్తాయి. కెప్టెన్‌గా కూడా అద్భుతమైన వ్యూహాలు అమలు చేయగలడు.

ఆల్-రౌండర్లు: బలమైన సమతుల్యత

మార్కస్ స్టోయినిస్ (రూ. 11 కోట్లు) %-% విదేశీ ఆటగాడు, హార్డ్-హిట్టింగ్ బ్యాట్స్‌మెన్. చివరి ఓవర్లలో మ్యాచ్‌ను ఫినిష్ చేయగల సామర్థ్యం ఉంది. మీడియం-పేసర్‌గా కూడా సహాయపడతాడు.

వెంకటేష్ అయ్యర్ (రూ. 23.75 కోట్లు) %-% బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ నైపుణ్యాన్ని కలిగి ఉన్న ఆటగాడు. అతని ఆల్-రౌండ్ సామర్థ్యం టీమ్‌కు మెరుగైన సమతుల్యతను అందిస్తుంది.

# సక్సెస్ లోడింగ్!





తయారీ రంగంలో ఇప్పటికీ పురుషులదే పెత్తనం. అందులోనూ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో మగవారిదే ఆధిపత్యం. ఈ రెండు పరిమితులనూ అధిగమించి.. అమెరికా మాన్యుఫ్యాక్చరింగ్ ఇంజినీరింగ్ విభాగంలో ప్రతిష్ఠాత్మకమైన పురస్కారాన్ని అందుకున్నారు రష్మి వడ్లకొండ.

మాన్యుఫ్యాక్చరింగ్ టెక్నాలజీలో మహిళలు ఉన్నత శిఖరాలను అధిరోహించే రోజు ఎంతో దూరం లేదంటారు రష్మి వడ్లకొండ. ఈ యువతి వృత్తిరీత్యా మెకానికల్ ఇంజినీర్. ఉత్పాదక రంగంలో తమదైన ప్రతిభ కనబరుస్తూ.. నూతన ఆవిష్కరణలకు ప్రాణం పోస్తున్న మహిళలకు అమెరికాలోని ద మాన్యుఫ్యాక్చరింగ్ ఇన్‌స్టిట్యూట్ ఏటా 'ఉమెన్ మేక్' అవార్డులను అందజేస్తుంది. తాజాగా ఐర్లాండ్ వేదికగా జరిగిన సదస్సులో ఈ ఏడాదికిగాను ఆ పురస్కారం సాధించి ఎమర్జింగ్ లీడర్‌గా నిలిచారు రష్మి.

ఐర్లాండ్ రాజధాని డబ్లిన్ కేంద్రంగా పనిచేస్తున్న ట్రేన్ టెక్నాలజీస్‌లో రష్మి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. త్రీడీ ప్రింటింగ్‌లో ఆ సంస్థకు తను సాంకేతిక సలహాదారు. దాంతోపాటే, క్యాంపస్ నుంచి అప్పుడే బయటికొచ్చిన యువ ఇంజినీర్లకూ దిశానిర్దేశం చేస్తున్నారు. ఉమెన్ ఇన్ మాన్యుఫ్యాక్చరింగ్ (డబ్ల్యూఐఎమ్) అసోసియేషన్ సౌత్ కరోలినా చాప్టర్‌కు వైస్ చైర్‌గానూ వ్యవహరిస్తున్నారు. ఇంటర్నల్ స్టీరింగ్ కమిటీ సభ్యురాలిగా.. ఈ రంగంలోకి వచ్చే మహిళలను ప్రోత్సహిస్తున్నారు. పట్టుదలతో పనిచేస్తే పురుషులతో పోటీపడటం అసాధ్యం కాదని భరోసా ఇస్తారామె. రష్మి నాయకత్వ ప్రతిభను ట్రేన్ టెక్నాలజీస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మైరీడ్ మాగ్వనెర్ కొనియాడారు కూడా.

**పక్కా హైదరాబాదీ**

రష్మి నేపథ్యమంతా హైదరాబాద్ చుట్టూనే తిరుగుతుంది. ఇక్కడే పుట్టిపెరిగారామె. ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్‌లో మెకానికల్ ఇంజినీరింగ్ చేశారు. కొంతకాలం క్యాంపస్‌లోనే రీసెర్చ్ అసిస్టెంట్‌గా చేశారు. తర్వాత సైయెంట్ టెక్నాలజీస్‌లో ఏడాదిపాటు ఉద్యోగం చేశారు. అనంతరం అమెరికా వెళ్లి నార్త్ కరోలినా స్టేట్ యూనివర్సిటీలో ఎంఎస్ చదివారు. 'ఓ కొత్త వస్తువుకు రూపం ఇవ్వడం అనేది.. ఓ జీవికి ప్రాణం పోసినంత గొప్ప పని. బాల్యం నుంచీ నన్ను కొత్తకొత్త ఆవిష్కరణలు ఆకట్టుకునేవి. భిన్నంగా ఆలోచించేలా ప్రేరేపించేవి. వైద్యం, సాహిత్యం, రాజకీయం.. ఇలా అన్ని రంగాల్లో మహిళలు రోల్ మోడల్‌గా ఉన్నారే? ఇక్కడ మాత్రం ఎందుకులేరనే ప్రశ్న వెంటాడేది. అదే నాతో మెకానికల్ ఇంజినీరింగ్ వైపు అడుగులు వేయించింది' అంటారు రష్మి.

కూతురి తపనను కన్నవారూ అర్థం చేసుకున్నారు. తమవంతుగా ప్రోత్సహించారు. సివిల్, మెకానికల్, ట్రిపుల్–ఈ వంటి కోర్సులలో యువతులకు పెద్దగా ప్రాధాన్యం ఉండదు. తను చదువుకునే రోజుల్లోనూ అంతే. క్లాస్‌రూమ్‌లో అమ్మాయిల సంఖ్య పదిహేను లోపే. మాస్టర్స్ చదువుతున్న రోజుల్లోనూ అదే పరిస్థితి. పదిమంది విద్యార్థులు ఉంటే.. తానొక్కతే అమ్మాయి. అసలే క్లిష్టమైన సబ్జెక్ట్, దానికితోడు ఒంటరిననే భావన. అన్నీ వదిలేసి ఇంటికి రావాలనే ఆలోచన వచ్చేదట. అదీ తాత్కాలికమే. అంతలోనే గుండెనిండా ఆత్మవిశ్వాసం నింపుకొనేవారామె. మెటల్ ఎడెటివ్ మాన్యుఫ్యాక్చరింగ్‌లో లోతైన అధ్యయనం చేశారు.

మాస్టర్స్ తర్వాత ట్రేన్ టెక్నాలజీస్‌లో ఉద్యోగం రష్మి జీవితంలో ఓ మలుపు. ఓ మామూలు ఇంజినీర్‌గా కెరీర్ ప్రారంభించి.. కంపెనీకి అవసరమైన సాంకేతికతను అందించే స్థాయికి చేరుకున్నారు. వివక్షకు తావులేకుండా మహిళలకు అవకాశాలు కల్పిస్తే కంపెనీలైనా, కుటుంబాలైనా వృద్ధి చెందుతాయి. అప్పుడే, మహిళల సత్తా వెలుగులోకి వస్తుంది. అమెరికాలో, భారత్‌లో.. ఈ విషయంలో జరగాల్సింది చాలా ఉంది' అంటారు రష్మి ఆశావాదం ప్రతిధ్వనించేలా. అవును. తను చెప్పినట్టు.. ముందుంది మంచికాలం.

**తనవైన అభిరుచులు**

'రష్మికి యోగా అంటే ప్రాణం. 'ఆరోగ్యకరమైన శరీరం, ఆరోగ్యకరమైన మనసు యోగాతోనే సాధ్యం' అంటారామె. తను ఫ్యాషన్ ప్రేమికురాలు. ట్రెండ్స్‌ను ఇష్టపడతారు. కొత్త ధోరణులను సాధికారికంగా విశ్లేషించగలరు కూడా. అప్పుడప్పుడూ ర్యాంప్ మీద మెరుపులు మెరిపిస్తారు. 'రేపటి తరం కోసం.. అందులోనూ మహిళల కోసం తయారీ రంగానికి సువిశాలమైన మార్గాన్ని సిద్ధం చేద్దాం' అంటూ పిలుపునిస్తారు రష్మి.

# పాదాల్లో పగుళ్లు వేధిస్తున్నాయా.. అయితే ఈ చిట్కాలు మీ కోసమే



అందంగా కనిపించడం కోసం చాలా మంది ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. మెరిసే చర్మం కోసం క్రీములు, లోషన్‌లు రుద్దుతుంటారు. హెయిర్ కటింగ్‌లో, వస్త్రధారణలో చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. కానీ పాదాల సంరక్షణను మాత్రం గాలికి వదిలేస్తుంటారు. కానీ, సుతిమెత్తగా ఉండాల్సిన పాదాలలో పగుళ్లు వస్తే తీవ్రంగా బాధిస్తాయి. అయితే, కొన్ని చిన్నచిన్న చిట్కాలు పాటించడం ద్వారా సమస్య నుంచి సులువుగా బయటపడవచ్చు. మరి ఆ చిట్కాలు ఏంటో చూద్దామా..?

**పాద సంరక్షణకు చిట్కాలు..**

1. నోటి శుభ్రత కోసం ఉపయోగించే మౌత్‌వాష్ పౌడర్ చర్మానికి తేమను అందిస్తుంది. ఒక వెడల్పాటి బకెట్‌లో కొంచెం మౌత్‌వాష్ పౌడర్, నీళ్లు కలిపి అందులో పాదాలను 15 నిమిషాలపాటు ఉంచాలి. తర్వాత వేరే నీళ్లతో పాదాలను శుభ్రం చేసుకుంటే మంచి ఫలితం కనిపిస్తుంది.

2. యాంటీ మైక్రోబయల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలున్న తేనె పగిలిన పాదాలకు చక్కని మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది. పాదాలకు పగుళ్లు ఉన్నచోట కొద్దిగా తేనె రాసుకొని అరగంట తర్వాత శుభ్రం చేసుకోవాలి. ఇలా రోజూ చేస్తే పాదాలకు నిగారింపు వస్తుంది.

3. కొబ్బరి నూనె కూడా పొడి చర్మానికి తేమను అందించి తాజాగా మారుస్తుంది. రాత్రిపూట నిద్రపోయే ముందు పాదాలకు కొబ్బరి నూనె రాసుకుంటే పగుళ్ల బాధ తగ్గుతుంది.

4. సాధారణంగా ఫంగల్ ఇన్‌ఫెక్షన్‌ల వల్ల కూడా పాదాల్లో పగుళ్లు వస్తాయి. అలాంటప్పుడు వెనిగర్ కలిపిన నీటిలో పాదాలను కొద్దిసేపు ఉంచితే పగుళ్లు తగ్గి ఉపశమనం లభిస్తుంది.

5. అదేవిధంగా పగిలిన పాదాలకు ఓట్‌మీల్, పాల మిశ్రమం కూడా మంచి ఔషధంగా పనిచేస్తుంది. ప్రతివారం ఈ మిశ్రమాన్ని పాదాలకు రాసుకుంటే పగుళ్లు మాయమవుతాయి.

# పబీబెన్.కామ్



షార్క్ ట్యాంక్.. సోనీ లివ్‌లో టెలికాస్ట్ అవుతున్న ఓ ఆంత్రప్రెన్యూర్‌షిప్ ప్రోగ్రామ్. ఐఐటీలు, ఐఐఎమ్‌ల పట్టభద్రులు ఆ వేదిక మీద బిజినెస్ ఐడియాలను పంచుకుంటారు. తమ ప్రణాళికలు వివరిస్తారు. అంకెల మంత్రమేసి ఇన్వెస్టర్లను ఆకర్షిస్తారు. పబీబెన్‌లాంటి మహిళలు అక్కడి దాకా రావడం అరుదు. పబీబెన్.. నిరక్షరాస్యురాలు. గుజరాత్, కచ్ ప్రాంతంలోని ఓ మారుమూల పల్లెలో పుట్టింది. పేదరికం మధ్య పెరిగింది. పశువులు మేపేందుకు వెళ్లేది. వెళ్తూ వెళ్తూ కాలక్షేపానికి ఎంబ్రాయిడరీ సామగ్రి తీసుకెళ్లేది. బట్టల మీదే కాదు, అలంకరణ వస్తువుల మీదా ముచ్చటగా ఎంబ్రాయిడరీ చేయగలదు తను. నీలేశ్ థాపర్ అనే వ్యాపారవేత్తకు పబీబెన్ పనితనం గురించి తెలిసింది. తనే చొరవ తీసుకుని ఆమెతో ఓ కంపెనీ పెట్టించాడు. ఇప్పుడు ఆ సంస్థలో యాభైమంది ఎంబ్రాయిడరీ నిపుణులు ఉన్నారు. షార్క్ ట్యాంక్ వేదికపై.. పబీబెన్ ఆలోచనలు నచ్చి యాభై లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టారు ఓ ఇన్వెస్టర్. ప్రస్తుతం పబీబెన్.కామ్ వార్షిక టర్నోవర్ రూ. రెండు కోట్లు. 'సిగ్గు పడకండి. మొహమాటం వద్దు. భయపడొద్దు. మీ కలల్ని నిజం చేసుకోండి' అని తోటి మహిళలకు సలహా ఇస్తారు పబీబెన్.

# ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ ఎందుకొస్తుంది? ఇది అంత ప్రమాదమా?

**గర్భధారణ అనే ప్రక్రియ.. అండంతో శుక్రకణం కలిశాక, అది పిండంగా ఏర్పడ్డ సమయం నుంచి మొదలవుతుంది. అండంతో శుక్రకణం కలవడాన్ని 'ఫలదీకరణ' అంటారు. ఫలదీకరణ జరిగాక ఏర్పడ్డ పిండం గర్భసంచిలో పెరగాలి. కానీ, కొన్ని సందర్భాల్లో గర్భసంచిలో కాకుండా.. దాని పరిసరాల్లో పిండం పెరగడాన్ని 'ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ' అంటారు. అండాశయం (ఓవరీస్) నుంచి అండాన్ని గర్భసంచిలోకి వచ్చేలా తోడ్పడే ట్యూబ్స్‌ను 'ఫెలోపియన్ ట్యూబ్స్' అంటారు. కొన్ని సందర్భాల్లో పిండం గర్భసంచిలో బదులు ఈ ఫెలోపియన్ ట్యూబుల్లో పెరగడంతోపాటు ఒక్కోసారి అండాశయాల్లో (ఓవరీస్), కాస్తంత కిందికి వస్తే గర్భాశయ ముఖద్వారంలో.. ఒక్కోసారి కడుపులో కూడా పెరగవచ్చు. ఈ సమస్యనే 'ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ'గా వ్యవహరిస్తారు.**



ఇలాంటి సందర్భాల్లో సాధారణ గర్భధారణలోలా పిండం ఏర్పడటం, ఆ తర్వాత అది శిశువుగా రూపొందే ప్రక్రియ జరగదు. ఫలితంగా ఆ పిండంలో మనుగడ కొరవడుతుంది. అంతేకాదు.. ఒక్కోసారి అరుదుగా తల్లిలో రక్తస్రావానికి కారణమై, ఆమెకు కూడా ముప్పు తెచ్చిపెడుతుంది.

**లక్షణాలు :**

ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీలో మొదట్లో ఎలాంటి లక్షణాలూ కనిపించవు. అయితే కొంతమందిలో గర్భధారణలో కనిపించినట్టే పీరియడ్స్ ఆగిపోవడం, వికారం, వాంతులు కనిపిస్తాయి. అంతేకాదు.. మామూలుగా తమకు తాముగా చేసుకునే ప్రెగ్నెన్సీ పరీక్షల్లోనూ ఫలితాలు 'పాజిటివ్' అని వస్తాయి. అయితే, మామూలుగా పిండం ఎదుగుదల గర్భసంచిలో మాత్రమే ఉంటుంది. కానీ, ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీలో పిండం ఎక్కడో గర్భసంచి బయట ఏర్పడుతుంది. కాబట్టి, పిండం ఎదుగుదల నార్మల్‌గా ఉండదు.

ఎప్పుడు అనుమానించాలి? డాక్టర్‌ను ఎప్పుడు సంప్రదించాలి అంటే?

- ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీగా అనుమానించడానికి తోడ్పడే కొన్ని లక్షణాలు ఇలా వ్యక్తమవుతాయి.
- తొలిదశల్లో యోని నుంచి రక్తస్రావం కావడం, పొత్తికడుపులో నొప్పి రావడం ద్వారా ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీగా అనుమానించాలి.
- తల తేలికైపోయిన ఫీలింగ్‌తోపాటు స్పృహ తప్పవచ్చు.
- భుజం నొప్పి కూడా కనిపించవచ్చు.
- ఈ లక్షణాలు కనిపిస్తే తక్షణం డాక్టర్‌ను కలవాలి.

**ఎవరెవరిలో ముప్పు ఉంటుందంటే?**

- మొదట ఒకసారి ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ వచ్చి ఉన్నవాళ్లలో మరోసారి కూడా వచ్చే అవకాశముంది.
- జీవిత భాగస్వామి నుంచి గనేరియా, క్లమీడియా వంటి కొన్ని లైంగిక సంబంధిత ఇన్ఫెక్షన్లు సోకిన మహిళల్లో ఈ ముప్పు కనిపించవచ్చు.
- సంతాన సాఫల్యత కోసం చికిత్సలు తీసుకుంటున్నవారిలో.
- ఫెలోపియన్ ట్యూబుల్లో లోపాలుండి, వాటిని సరిదిద్దేందుకు శస్త్రచికిత్స తీసుకున్నవారిలో.
- పొగతాగే అలవాటు ఉన్న మహిళల్లో ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీకి అవకాశాలు ఎక్కువ.

**ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ కాంప్లికేషన్లు**

ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ చాలావరకు ఫెలోపియన్ ట్యూబుల్లో పెరుగుతుంది. ఆ పెరుగుదలకు తగినట్లుగా సాగలేక ట్యూబులు గాయపడవచ్చు. ఫలితంగా గాయపడ్డ ట్యూబుల్లోంచి తీవ్రమైన రక్తస్రావం అవుతుంది. ఇలా ఆగకుండా అయ్యే రక్తస్రావంతో ఒక్కోసారి తల్లి ప్రాణానికే ముప్పు రావచ్చు.

**నివారణ**

- పొగతాగే అలవాటుకు పూర్తిగా దూరంగా ఉండటం. ఇది ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ నివారణకే కాదు.. అనేక ఇతర అనారోగ్యాలనూ నివారిస్తుంది.
- లైంగిక సంబంధాల వల్ల సంక్రమించే వ్యాధులను నిర్ధారించడం
- ముందస్తుగా చేసే నిర్ధారణ మరియు చికిత్స ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీలో చాలా ముఖ్యం.